## చిక్కులు లేని ప్లాట్లను స్వంతం చేసుకోవాలి



2లో...

తెలుగు జాతీయ దినపత్రిక
ప్రభాత వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
బుధవారం 16, నవంబర్ 2022 | 16 పేజీలు





# పువ్వా...పువ్వా.. పూయవే

ప్రభాతవార్త ప్రతినిధి,నల్గొండ:

టీఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యేల నెత్తిన బీజేపీ పాలుపోసినట్టయింది. ఉటుందో..ఊడుతుందో తెలియని భయంతో బెంగపెట్టుకున్న టిక్కెట్ల రందిని కమలం పార్టీ తీర్చినట్టయింది. బీజేపీ చేపట్టిన ఆకర్ష్ ఆపరేషన్‌తో ఆ పార్టీకి ఒనగూరే లాభమెలా ఉన్నా టీఆర్ఎస్ నేతలకు మాత్రం అధిష్టానం వద్ద గౌరవం అమాంతం పెరిగిపోయింది. కమలం స్పీడుతో పార్టీ నేతలను కంటికి రెప్పలా కాపాడుకోవాల్సిన పరిస్థితి రావడంతో అసంతృప్త నేతలకూ అధిష్టానం నుండి బుజ్జగింపులు ఆరంభమైనట్టు తెలుస్తోంది. ఎర్రజెండాలను తోక పార్టీలంటూ తేలిగ్గా కొట్టిపారేసిన సీఎం కేసీఆర్ ప్రస్తుతం "కలిసే పోదాం ఎన్నియల్లో" అంటూ స్నేహగీతం అందుకోగా తమ అవసరాన్ని టీఆర్ఎస్ గుర్తించేలా చేసిన పువ్వుపార్టీ అన్ని ప్రాంతాల్లో పూయాలంటూ కామ్రేళ్ళు లోలోన ఆకాంక్షిస్తున్నారు.

2 లో..

- కమలం సాక్షిగా టీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఖుషీ ఖుషీ
- అధికార పార్టీలో నేతలకు అధిష్టానం అగ్రస్థానం
- సిట్టింగ్‌లకే సీట్లు ఖాయమంటూ కేసీఆర్ హామీ
- బీజేపీ వైపు చూడకుండా అధినేత కాలడ్డు
- అసంతృప్త నేతలకూ టచ్‌లోకి పార్టీ పెద్దలు
- కామ్రేళ్ళకూ కలిసొచ్చిన టీఆర్ఎస్ వర్సెస్ బీజేపీ కయ్యాలు



## తూకాల్లో గోల్ మాల్

- పాత సూర్యాపేట కొనుగోలు కేంద్రంలో దగా చేస్తున్న నిర్వాహకులు
- అధనంగా 200 గ్రాములు ధాన్యం తూకం - అగ్రహించిన రైతులు

**ఆత్మకూరు ఎస్, ప్రభాతవార్త :** ధాన్యం కొనుగోలు కేంద్రాలు కాంటాల్లో రైతులను మోసం చేస్తూనే వున్నారు. బస్తాకు 200 గ్రాములకు పైగా ధాన్యం దండుకుంటున్నారు. వాస్తవంగా బస్తా తరుగు ఇతర తరుగులు కలుపుకుని 41 కేజీలు మాత్రమే కాంటా వేయాల్సి ఉండగా కొన్ని కేంద్రాల్లో 41 కేజీలతోపాటు 200 గ్రాములు అదనంగా వేస్తూ రైతులను మోసం చేస్తున్నారు.

2లో...

ఆదేశాలల్లో స్పష్టతనివ్వని అధికారులు
చోద్యం చూస్తున్న పాలకులు



# ఆగమాగమవుతున్న గొల్లకురుమలు



**గుండాల, నవంబర్ 15 ప్రభాతవార్త :** జీవాల పెంపకాన్ని నమ్ముకుని జీవనపోరాటం సాగిస్తున్న గొల్లకురుమల సంక్షేమానికి అమలు చేస్తున్న జీవాల పంపిణీపై అధికార యంత్రాంగం స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడంలేదు. ఫలితంగా గొల్లకురుమలు వేలాది రూపాయలు అప్పు చేసి డిడిల రూపేన ప్రభుత్వానికి చెల్లించి దిగాలు పడుతున్నారు. రెండవ విడత గొర్రెల పంపిణిపై స్పష్టమైన విధి విధానాలు అమలు చేయకముందే లబ్దిదారుల ఖాతాల్లో ప్రభుత్వం డబ్బులను జమచేసింది. తొలుత పైలెట్ ప్రాజెక్టు కింద యాదాద్రి జిల్లాను ఎంచుకుని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నూతన వరవడికకు శ్రీకారం చుట్టింది. ఇదిలా ఉండగా గతంలో గుంటూరు, కర్నూలు, మహారాష్ట్ర వంటి ప్రాంతాలకు తీసుకెళ్లి జీవాలను లబ్దిదారులకు అధికార యంత్రాంగం కొనుగోలు చేసి ఇచ్చేవారు.

2 లో..

# ఆగమాగమవుతున్న గొల్లకురుమలు

మొదటి పేజి తరువాయి...

ప్రస్తుతం ఈ విధానానికి స్వస్తి పలుకుతూ నేరుగా లబ్దిదారుల ఖాతాలోనే రైతుబంధు తరహాలో డబ్బులను జమ చేసినప్పటికీ బ్యాంకు నుండి విత్‌డ్రా చేసుకోకుండా అధికారులు సదరు ఖాతాలను ఫ్రీజింగ్ చేయించారు. అధికారులు జారీచేసిన ఆదేశాల్లో స్పష్టత లేకపోవడంతో గొల్లకురుమలు ఆగమాగమవుతున్నారు. ఇదిలా ఉండగా జీవాల పెంపకాన్ని ఏళ్ల తరబడి నుండి కులవృత్తిగా నమ్ముకుని గొల్ల కురుమలు జీవనపోరాటం సాగిస్తుంటే వారి సంక్షేమానికి పాలకులు గొర్రెల పంపిణితోనే సరిపెడుతున్నారు. ఈ వృత్తిపై ఆదారపడి బతుకుతున్న గొల్ల కురుమలు 50 ఏళ్లకే మోకాళ్లు అరిగిపోయి, నడుములు వంగిపోయి మంచాన పడుతున్నా కనీసం ఇతర చేతి వృత్తుల తరహాల్లో పెన్షన్‌లను మంజురు చేయడానికి పాలకులకు మనసు కరగడంలేదు. కనీసం ఏ పామో, తేలో కరిచి చనిపోయిన బాధిత కుటుంబాలను హక్కున చేర్చుకోవడానికి ముందుకొచ్చే నాధుడే కరువయ్యాడు. కనీసం రోడ్డు ప్రమాదంలో, కుక్కల దాడిలో వేలాది మూగ జీవాలు చనిపోతున్నా భీమా కంపెనీ నుండి నయాపైసా నష్ట పరిహారం అందించిన దాఖలాలు అంతంతమాత్రమే వాస్తవంగా గొర్రెల పంపిణి కార్యక్రమాన్ని జూన్ 20,2017న రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జీవాల పంపిణి మే 2018 నాటికి పూర్తి కావాల్సి ఉంది. నాలుగేల్లు గడిచిపోతున్నా జీవాల పంపిణి కార్యక్రమం నత్తనడకనే సాగుతుంది. హుజూర్‌నగర్ ఎన్నిక ముందు సెప్టెంబర్ 18,2019న మలివిడత కార్యక్రమం హుజూర్‌నగర్‌లో పంపిణి చేస్తున్నట్లు ప్రభుత్వం ఉత్తరువు నెం.193 ద్వారా ఆదేశాలు జారీ చేసింది. అదే నెల 25న ఈ కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నట్లు రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మేనేజింగ్ డైరెక్టర్ ఉత్తర్వులు జారీ చేసి



ముచ్చటగా మూడు సంవత్సరాలు గడిచిపోతున్నా నేటికీ గొర్రెల పంపిణిపై స్పష్టమైన మార్గదర్శకాలు అమలుకు నోచుకోవడంలేదు. గతంలో గొర్రెల కాపరులు సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని జారీ చేసిన జిఓ ఎంఎస్ నెం.1016ను సైతం బుట్టదాఖలు చేసిన వాతావరణమే గ్రామాల్లో కనిపిస్తుంది. అరచేతిలో ప్రాణాలు పెట్టుకుని బిక్కుబిక్కుమంటూ కంటికి రెప్పలా కాపాడుకుంటున్న జీవాలు ఒకవైపు అంటు వ్యాదులు, మరోవైపు ప్రకృతి వైపరిత్యాలు వెంటాడి అనేక జీవాలు మృత్యువాత పడుతున్నా అధికారులకు ఆపన్న హస్తం అందించడానికి చేతులు రావడంలేదని పలువురు లబ్దిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా రైతుబంధు తరహాలో గొల్లకురుమల లబ్దిదారులకు జమచేసే నగదును విత్‌డ్రా చేసుకునేలా ఫ్రీజింగ్ ఎత్తివేసి స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేయాలని, రాష్ట్ర గొర్రెల, మేకల పెంపకందారులు రాష్ట్ర కార్యదర్శి ఉడుత రవీందర్, జిల్లా కార్యదర్శి మద్దెపురం రాజులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# పువ్వా...పువ్వా..పూయావే

మొదటి పేజి తరువాయి...

రాష్ట్రంలో మారుతున్న రాజకీయ సమీకరణలు టీఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యేలకు కలిసొస్తున్నాయి.నిన్నటి వరకూ అధిష్టానం పెద్దల అపాయిట్మెంట్‌కు కూడా నోచుకోని ఎమ్మెల్యేలకు ఇప్పుడు అధిష్టానమే అందుబాటులోకి వచ్చింది. టీఆర్ఎస్ ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారం వెలుగులోకి వచ్చిన నాటి నుండి అప్రమత్తమైన టీఆర్ఎస్ తొలుత ఇంటిని సర్దుకొని ఆ తర్వాత బీజేపీ తో సమరానికి సన్నద్ధమవ్వాలని భావిస్తోంది. అందులో భాగంగా మంగళవారం హైదరాబాద్‌లో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్ పార్టీ నేతలకు దిశానిర్ధేశం చేశారు. ఎమ్మెల్యేలలో అభద్రతా భావాన్ని పోగొట్టేలా సిట్టింగ్‌లకే తిరిగి సీట్లు కెటాయిస్తామని హామీ ఇచ్చారు. నియోజకవర్గ కేంద్రాలలోనే ఉండి రానున్న ఎన్నికలకు సన్నద్ధం కావాలని కార్యోన్ముఖులను చేశారు. అయితే జిల్లాలో సగానికి పైగా సిట్టింగ్‌లకు తిరిగి ఛాన్స్ ఉండదని అందరూ భావిస్తున్నా తరుణంలో టీఆర్ఎస్ అధిష్టానం తీసుకున్న ఈ నిర్ణయం భయపడుతున్న వారికి అభయమిచ్చినట్టయింది. జిల్లాలో కొందరు ఎమ్మెల్యేలపై సీఎం కేసీఆర్ అసంతృప్తిగా ఉన్నట్టు గతంలో వార్తలు వచ్చిన విషయం విధితమే...ఈ నేపథ్యంలో తమ టిక్కెట్లపై బెంగపెట్టుకొని పక్క చూపులు చూస్తున్న కొందరు ఎమ్మెల్యేలకు ఇది తీపి కబురుగా మారింది. అయితే కేసీఆర్‌కు ఉన్నట్టుండి సిట్టింగ్‌లపై ప్రేమ కలగడం వెనక చాపకింద నీరులా దూసుకొస్తున్న బీజేపీ పార్టీనే ప్రధాన కారణంగా చెప్పవచ్చు. టిక్కెట్లు దక్కవని భావనతో కొందరు సిట్టింగ్ ఎమ్మెల్యేలు బీజేపీ వైపు చూసే అవకాశం ఉండటంతో ముందుగానే పసిగట్టిన అధిష్టానం స్పష్టమైన హామీ ఇవ్వడం ద్వారా వారిని కట్టడి చేయగలిగిందని రాజకీయ విశ్లేషకులు భావిసు ్తన్నారు. మరోవైపు నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు సూచించిన పనులకు నేడోరేపో గ్రీన్ సిగ్నల్ ఇచ్చేలా వారి నుండి జాబితా కూడా తీసుకున్నట్టు తెలుస్తోంది. దీంతో అభివృద్ధి పనులకుగాను నియోజకవర్గాల్లో నిధుల వరద పారనుండటం కూడా ఎమ్మెల్యేలకు కలిసొచ్చే అంశంగా చెప్పవచ్చు. సిట్టింగ్ ఎమ్మెల్యేల కొందరిపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో తమకు అవకాశం దక్కుతుందని ఎదురు చూసిన కొందరు ఆశావాహులకు మాత్రం కేసీఆర్ ప్రకటన చేదు గుళికే అయింది. మొత్తంగా చేజారిపోతుందనుకున్న సీటు తిరగి దక్కించుకున్నామనే ఆనందం కొందరు ఎమ్మెల్యేలలో ఉండగా ఇందుకు కారణమైన బీజేపీ వారికిప్పుడు ఆపద్బాంధవిగా మారిందని చెప్పవచ్చు. మరో వైపు మునుగోడు ఎన్నిక వరకూ కమ్యూనిస్టు పార్టీలను ఎడమ కంటితో కూడా చూడని టీఆర్ఎస్‌కు ఇప్పుడు బీజేపీ పుణ్యమాని కామ్రేళ్ళతో కలిసి నడవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఫలితంగా పొత్తుల్లో భాగంగా సీపీఐ,సీపీఎం పార్టీలకు సీట్లు కూడా త్యాగం చేయాల్సి రావడం కూడా బీజేపీ పుణ్యంగానే ఉభయ కమ్యూనిస్టులు భావిస్తున్నాయి. అయితే టీఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యేలకు తిరిగి టిక్కెట్‌లు ఇవ్వనున్నట్టు సీఎం ప్రకటించడం కామ్రేళ్ళను కొంత అయోమయంలోకి పడేసినట్టయింది. కాగా ఎన్నికల నాటికి జిల్లాలో అప్పటి పరిస్థితులను బట్టి సిట్టింగ్‌లను బుజ్జగిస్తారా లేక తమ పార్టీ సిట్టింగ్‌లు లేని నియోజకవర్గాలకు కమ్యూనిస్టులను పరిమితం చేస్తారా అన్నది వేచి చూడాలి ్స ఉంది. అదలా ఉండగా గత కొంతకాలంగా పార్టీలో అసంతృప్తిగా ఉన్న సీనియర్ నేతలకు సైతం స్వయంగా సీఎం కేసీఆర్ టచ్‌లోకి వస్తున్నట్టు తెలుస్తోంది. పార్టీలో తిరిగి వారిని యాక్టివ్ చేసేలా స్పష్టమైన హామీలతో భవిష్యత్‌పై హామీలు ఇస్తున్నట్టు ప్రచారం జరుగుతోంది. మొత్తంగా చూస్తే సిట్టింగ్ ఎమ్మెల్యేలకు పార్టీలో అమాంతం పెరిగిన గౌరవం, సీనియర్ నేతలలో కేసీఆర్ సంప్రదింపులు, కమ్యూనిస్టులు ఇప్పుడు తోడబుట్టిన వారిలా మారడం ఈ పరిణామాలన్నింటికీ బీజేపీయో కారణంగా కనిపిస్తోంది. దీంతో బయటకు చెప్పలేకపోయినా తమ అవసరాని ్న అధిష్టానం గుర్తించేలా చేసిన కమలంపై కొద్దో గొప్పో తమ పార్టీకి పోటీనిచ్చేలా నిలదొక్కుకోవాలన్న ఆకాంక్ష అందరిలోనూ వ్యక్త మవుతున్న పరిస్థితి కనిపిస్తోంది.

# చిక్కులు లేని ప్లాట్లను స్వంతం చేసుకోవాలి

మొదటి పేజి తరువాయి...

**జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి**

**నల్లగొండ, నవంబర్ 15 ప్రభాతవార్త**



ప్రభుత్వం ద్వారా రోడ్డు పార్కులు అభివృద్ధి చేయనున్న నార్కట్‌పల్లి మండలంలోని ఎల్లారెడ్డిగూడెం రాజీవ్ స్వగృహ శ్రీ వల్లి టౌన్ షిప్‌లో చిక్కులు లేని ప్లాట్లు మరియు పాక్షిక నిర్మాణ గృహాలను ఈ నెల 17 లోగా స్వంతం చేసుకునే అవకాశాన్ని ప్రతీ ఒక్కరూ సద్వినియోగపరుచుకోవాలని జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉదయాదిత్యభవన్‌లో నిర్వహించిన రెండవరోజు ప్రత్యక్ష వేలంలో ఆయన పాల్గొని పర్యవేక్షించి మాట్లాడారు.ప్రత్యక్ష వేలానికి ప్రజలు ముఖ్యంగా ఉద్యోగులనుండి మంచి స్పందన లభిస్తుందని, రెండవరోజు ప్లాట్ల వేలం ద్వారా ప్రభుత్వానికి 55 లక్షల ఆదాయం సమకూరుతుందని ఆయన తెలిపారు.అనంతరం శ్రీవల్లి టౌన్ షిప్ ఓపెన్ ప్లాట్లను, పాక్షిక నిర్మాణ గృహాలను ఆయన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఖుష్బూ గుప్తా మరియు జిల్లా అధికారులతో కలిసి క్షేత్ర సందర్శన చేశారు.గతం కన్నా ఆఫ్‌సెట్ ధరను తగ్గించిన విశయాన్ని ఆయన గుర్త చేశారు.వివరాలకు కలెక్టర్ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

# తూకాల్లో గోల్ మాల్

మొదటి పేజి తరువాయి...



మంగళవారం మండల పరిధిలోని పాత సూర్యాపేట ధాన్యం కొనుగోలు కేంద్రనీ లో అధిక తూకాలతో మోసం చేస్తున్నారంటే నిర్వాహకులపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సాధారణంగా ఒక బస్తా 41 కేజీ మాత్రమే నింపాల్సి ఉండగా నిర్వాహకులు అదనంగా 200 గ్రాములు నింపడంతో రైతులు మండిపడ్డారు. కొనుగోలు కేంద్రాల వద్ద సౌకర్యాలు కల్పించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని రైతులు ఆరోపించారు. రైతులు అధికారులకు సమాచారం ఇవ్వడంతో ఐకేపీ అధికారులు సంఘటన స్థలానికి చేరుకున్నారు 41 కేజీ మాత్రమే బస్తా నింపాలని నిర్వాహకులకు తెలిపారు. అదనంగా వసూలు చేసినట్లయితే వారి మీద చర్య తీసుకుంటామని హెచ్చరించారు.

# యాదవుల సంస్కృతీ, సంప్రదాయాలకు ప్రతిబింభం సదర్ వేడుక

**- వచ్చే ఏడాది నుండి అధికారికంగా సదర్ వేడుకలు**

**- పెద్ద గట్టు లింగమంతుల జాతర నిర్వహణకు త్వరలోనే శాశ్వత కమిటీ ఏర్పాటు**

**- సూర్యాపేట లో రెండు కోట్ల తో యాదవ భవనానికి శంకుస్థాపన ?**

**- 11 వేల కోట్ల తో గొల్ల కురుమలకు రెండు విడుతల్లో గొర్రెలను పంపిణీ చేస్తున్న**

**- రాష్ట్రం దేశంలో తెలంగాణ మాత్రమే - సూర్యాపేటలో సదర్ ధూమ్ ధామ్**

**ప్రభాతవార్త సూర్యాపేట**

యాదవుల సంస్కృతి సంప్రదాయాలను సదర్ వేడుకలు ప్రతిభింబిస్తాయని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. సూర్యాపేటలో మొట్టమొదటి సారిగా యాదవ సంఘం సదర్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సూర్యాపేటలోని ప్రభుత్వ జూనియర్ కళా?ల అవరణ లో జరిగిన ఆత్మీయ సదర్ మహా సమ్మేళన వేడుకలలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి యాదవుల తో కలిసి సదర్ సంబరాల్లో పాల్గొన్నారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ యాదవులకు వరాల జల్లు కురిపించారు. రాష్ట్రంలోనే రెండవ అతిపెద్ద జాతర గా పేరొందిన పెద్దగట్టు లింగమంతుల స్వామి జాతర నిర్వహణ కోసం త్వరలోనే శాశ్వత కమిటీ నీ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. దీంతో పాటు సూర్యాపేట జిల్లా కేంద్రం లో రెండు కోట్ల రూపాయల వ్యయం తో యాదవ సంఘం భవనానికి త్వరలోనే శంకుస్థాపన చేస్తామని హామీ ఇచ్చారు. కేసీఆర్ ప్రభుత్వ హయంలోనే యాదవులకు సామాజిక వర్గ , రాజకీయ పరంగా సరైన గుర్తింపు లభించిందన్నారు. తెలంగాణ రాక ముందు గొల్ల కురుమలను, కుల వృత్తులను పట్టించుకున్న వారే లేరని మంత్రి అన్నారు. రాష్ట్రం ఏర్పడక ముందు రెండు లక్షల 21 వేల మంది సభ్యులు మాత్రమే గొర్రెల పెంపకం దారుల సొసైటీ లో సభ్యులుగా ఉండేవారని, కేసీఆర్ అధ్వర్యంలో ని టీ.ఆర్.ఎస్ ప్రభుత్వం వచ్చాక ఆ సంఖ్య నేడు ఏడు లక్షల 61 వేలకు పెరింగిందని మంత్రి గుర్తు చేశారు.11 వేల కోట్ల రూపాయల తో యాదవ సోదరులకు రెండు విడుతల్లో గొర్రెల ను పంపిణీ చేస్తున్న రాష్ట్రం దేశం లో తెలంగాణ మాత్రమే అని మంత్రి పేర్కొన్నారు. మొన్నటి వరకు రాష్ట్ర రాజదాని వరకే పరిమితమైనా,నేడు రాష్ట్ర నలుమూలలకు వ్యాపించిన సదర్ ఉత్స వాలనూ వచ్చే ఏడాది నుండి ప్రభుత్వం తరఫున అధికారికంగా నిర్వహిస్తామని మంత్రి తెలిపారు. వచ్చే ఏడాది సదర్ పండుగ లో తన సొంత దున్న పోతులతో వేడుకలను నిర్వహిస్తానని మంత్రి తెలిపారు.. ఈ సందర్భంగా దున్న రాజులతో యాదవులు చేసిన విన్యాసాలు ఆకట్టుకున్నాయి. దున్నపోతుల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వాటిని సుందరంగా అలంకరించి ఊరేగించారు. వీటి వెంట ఈలలు, డ్యాన్సులు, మ్యూజిక్కులతో కుర్రకారు ఎంజాయ్ చేశారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీఎం ఎస్ చైర్మన్ వట్టే జానాయ్య యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం లో ఎంపి బడుగుల లింగయ్య యాదవ్, కోదాడ ఎమ్మెల్యే బొల్లం లింగయ్య యాదవ్, సాగర్ ఎమ్మెల్యే



నోముల భగత్ యాదవ్, రాష్ట్ర గొర్రెలు, మేకల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ దూది మెట్ల బాలరాజ్ యాదవ్, గొర్రెల కాపర్ల సంఘం మాజీ అధ్యక్షులు పోలెబోయిన నర్స య్యయాదవ్, శ్రీకృష్ణయాదవ్ ట్రస్ట్ చైర్మన్, డాక్టర్ వూర రామూర్తి యాదవ్, వూర గాయత్రి యాదవ్, కౌన్సి లర్లు వట్టే రేణుక యాదవ్, బత్తుల లక్ష్మి జానీ యాదవ్, పెద్ద గట్టు చైర్మన్ కోడి సైదులు యాదవ్, మాజీ చైర్మన్ కడారి సతీష్ యాదవ్, బొక్క వెంకట్ యాదవ్, పచ్చిపాల అనీల్ యాదవ్, శ్రీకృష్ణ యాదవ్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి, రేఖ సత్యం, కార్యవర్గ సభ్యులు బడుగుల శ్రీనివాస్ యాదవ్, వజ్జే వీరయ్య యాదవ్, జటంగి నాగరాజు యాదవ్ , బిసి యువజన సంఘం రాష్ట్ర నాయకులు మట్ట రాజు యాదవ్ పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రం కావాలంటూ రాస్తారోకో

ఆత్మకూరు ఎస్, నవంబర్ 15, ప్రభాతవార్త

తమ గ్రామం లో ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలంటూ మండలపరిధిలో ని ముక్కుడు దేవులపల్లి కి చెందిన రైతులు మంగళవారం రాస్తారోకో నిర్వహించారు. సూర్యాపేట దంతాలపల్లి ప్రధాన రహదారి పై ముక్కుడు దేవులపల్లి స్టేజి వద్ద ఆందోళనకు దిగారు. గతంలో కొనుగోలు కేంద్రంలో జరిగిన అక్రమాలకు నిర్వాహకులకు సంబంధం లేకున్నా అధికారులు చేసిన తప్పుకు కేంద్రం రద్దు చేయడం పట్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. సుమారు 100మంది కి పైగా రైతులు గంట సేపు ఆందోళన చేశారు. 1కిలోమీటర్ వరకు వాహనాలు నిలిచి పోయాయి. ఎస్ ఐ యాదవేందర్ రెడ్డి వచ్చి ఉన్నతాధికారుల తో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం తో ఆందోళన విరమించారు. కార్యక్రమం లోఫయాజ్,ఇరుగు మధుకర్, మందడి పిచ్చిరెడ్డి,



ఉపేందర్, గుండాల వెంకన్న, దేవయ్య, మల్లయ్య, ఇరుగు వెంకన్న, మల్లేష్ మంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## సబ్ ఇన్స్పెక్టర్ కావాల్సిన యువకుడు మృతి

సూర్యాపేట , నవంబర్ 15,



ప్రభాతవార్త సూర్యాపేట జిల్లా ఇందిరమ్మ కాలనీకి చెందిన సమర్తపు లక్ష్మయ్య కుమారుడు శ్రీకాంత్ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సబ్ ఇన్స్పెక్టర్ ప్రిలిమినరీ పరీక్షలో అర్హత సాధించాడు. తదుపరి నిర్వహించే శారీరక, దేహదారుడ్య పరీక్షల కోసం జిల్లా కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో ప్రతి రోజు ఉదయం ప్రాక్టీస్ చేస్తున్నాడు. రోజు లాగే ఈరోజు ఉదయం కూడా వాకింగ్ చేస్తుండగా ఒక్కసారిగా కుప్పకూలి పోయాడు. హుటాహుటిన మిత్రులు సూర్యపేట జిల్లా ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లుగా వైద్యులు తెలిపారు. చేతికందిన కుమారుడు,త్వరలో ఎస్ఐగా ఉద్యోగం సంపాదిస్తాడు అనుకున్న కుమారుడు అకాల మరణం చెందడంతో ఆ తల్లి దండ్రులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు.

## పుస్తక పఠనంతో మేధోసంపత్తి పెరుగుతుంది

తుంగతుర్తి, నవంబర్ 15, ప్రభాతవార్త

పుస్తక పఠనంతో మేధో సంపత్తి పెరుగుతుందని ఉమ్మడి జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు ఎంపీడీవో భీమ్ సింగ్ నాయక్ అన్నారు.



మంగళవారం మండల కేంద్రంలోని గ్రంథాలయంలో గ్రంధాల వారోత్స వాల సందర్భంగా ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. విద్యార్థులను చిన్నతనం నుండే గ్రంథాలయాలకు వెళ్లి విజ్ఞానాన్ని పెంపొందించే దశగా తల్లిదండ్రులు కృషి చేయాలి అన్నారు. గ్రంథాలయాల ద్వారా సాహిత్యాన్ని శాస్త్ర సాంకేతిక విజ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చు అన్నారు. ప్రతి ఒక్కరు గ్రంథాలయాలని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ గోపగాని రమేష్ గౌడ్., టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య, గుండ గాని రాములు గౌడ్, దేవాలయ కమిటీ చైర్మన్ ముత్యాల వెంకటేశ్వర్లు, గోపగాని శ్రీనివాస్ గౌడ్ చెరుకు పరమేష్, యాకయ్య, కాసం మల్లయ్య మేధావులు యువకులు పాఠకులు గ్రంథాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మాకు న్యాయం చేయండి

నాగారం, నవంబర్ 15, ప్రభాతవార్త



ఆస్తి పంపకాల్లో మాకు న్యాయం చేయాలని నాగారం బంగ్లాకు చెందిన పాశం మదుసుధన్ రెడ్డి మంగళవారం విలేకరుల సమావేశంలో వాపోయాడు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా అన్న పాశం యాదవ రెడ్డి చేతికొచ్చిన వరి చేను పంటను కోసుకోకుండా అడ్డు తగిలి భయమాంతులకు గురిచేసి ఇబ్బంది పెడుతున్నాడని ఆయన ఆరోపించారు. ఇట్టి విషయంపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినప్పటికీ పొలంలోకి వరి కోత మిషన్లు రాకుండా అడ్డు తగులుతున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయంగా ఆస్తి పంపకాలు జరిపితే తన వంతు సహకారాలు అందిస్తానని అన్నారు.

## ఏఐటీయూసీ జిల్లా మహాసభను విజయవంతం చేయాలి

తుంగతుర్తి, నవంబర్ 15, ప్రభాతవార్త



ఈ నెల 19న నడిగూడెంలో జరిగే ఏఐటియుసి జిల్లా మహాసభ లలో అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని వెలుగు పల్లి గ్రామంలో కరపత్రాలు పంచుతూ కార్మికుల లతో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మహాసభలో జిల్లాలోని కార్మికులు అన్ని రంగాల కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించి భవిష్యత్తు పోరాట కార్యక్రమాన్ని రూపొందించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. కరపత్ర ప్రచార కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు జడ శ్రీనివాస్, జిల్లా నాయకులు శ్యాంసుందర్, గుగులోతు రాజారాం, కోట రామస్వామి, హుస్సేన్, గోవిందరాజులు, పున్నయ్య, బి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## మతోన్మాదాన్ని తిప్పి కొట్టడానికి యువత ముందుకు రావాలి

### -గడ్డం వెంకటేష్ - డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి

ఆలేరు టౌన్, నవంబర్ 15, ప్రభాతవార్త



మతోన్మాదాన్ని తిప్పి కొట్టడానికి యువత ముందుకు రావాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్, సహాయ కార్యదర్శి చెన్న రాజేష్లు అన్నారు. మంగళవారం స్థానిక ఏసి రెడ్డి భవనంలో బోనగిరి గణేష్ అధ్యక్షతన జరిగిన జనరల్ బాడీ సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత యువత మెదడులను మతం పేరుతో హిందుత్వం పేరుతో రెచ్చగొడుతూ యువత భవిష్యత్తును నాశనం చేయాలనే కుట్ర బిజెపి ప్రభుత్వం చేస్తుందని అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ఏటా కోట్ల ఉద్యోగాలు ఇప్పటివరకు భర్తీ చేసిన పరిస్థితి లేదని వారన్నారు. మూఢవిశ్వాసాలను హిందుత్వ విధానాలను ఎక్కువ భాగం బిజెపి వ్యాప్తి చేసే ప్రయత్నం చేస్తుందని దీనిని ఎదిరించడం కోసం యువత ముందుండి బిజెపి విధానాలను కొట్టాలని వారు అన్నారు. యువతకు ఉపాధి మాట పక్కన పెట్టి మతోన్మాదాన్ని కులోన్మాదాన్ని పెంచి పోషిస్తున్న బిజెపి విధానాలను యువత ఎప్పటికప్పుడు ఎదిరించడం కోసం ముందుకు రావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాటూరి బాలరాజు, ఆవాజ్ జిల్లా అధ్యక్షులు ఎంఎ ఇక్బాల్ నాయకులు వడ్డెమాను విప్లవ్, మాదాని నవీన్, మోరిగాడి మౌర్య, ఎండి అఖిల్, దండు నాగరాజు, పాశకంటి ఉదయ్, గాడిపల్లి ప్రశాంత్, విద్యార్థి సంఘం నాయకులు కందుల నాగరాజు, కత్తి విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ సాగుతో అధిక లాభాలు

### శ్రీధర్ గౌడ్

నాగారం, నవంబర్ 15, ప్రభాతవార్త



ఆయిల్ పామ్ పంటల సాగుతో అధిక లాభాలు సాధించవచ్చు వచ్చుఅని జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారి బెల్లంకొండ శ్రీధర్ గౌడ్ అన్నారు. నాగారం మండలం లో సాగు అవుతున్న ఆయిల్ పామ్ తోటలను మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయిల్ పామ్ పంటల సాగుకు ప్రభుత్వం నుండి రాయితీ అందిస్తున్నామన్నారు. ఆయిల్ పామ్ సాగు చేసే రైతులకు ఉద్యాన శాఖ ద్వారా ,బిందు సేద్యంనకు , మొక్కలకు, ,పెంపకమునకు రాయితీ ఉందని ఇట్టి సబ్సిడీలను ఉపయోగించుకొని పంటలు సాగు చేసుకోవాలని కోరారు. నీటి వసతి ఉన్న రైతులు ఆయిల్ పామ్ సాగు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ ఉద్యాన శాఖ అధికారులు వి స్రవంతి ,కన్నా జగన్ ఆయిల్ పామ్ కంపెనీ క్షేత్ర అధికారి శశి కుమార్ ,క్షేత్ర సహాయకులు రంగు ముత్యంరాజు ,గందసిరి భద్రాచలం తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీ ఉద్యోగుల సమస్యల పరిష్కరించాలి

ఆత్మకూరు ఎస్, నవంబర్ 15, ప్రభాతవార్త

కేజీబీ విద్యాలయాల్లో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు పేరం ముత్తయ్య డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రం లో కేజీబీవీ పాఠశాల ముందు టిపి టిఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. పాఠశాలలో పనిచేస్తున్న ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని సుప్రీం కోర్టు చెప్పిన ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. మోడల్ స్కూల్ హాస్టల్ నిర్వహణ బాధ్యతలు అదనపు పనులు తొలగించాలని వారు డిమాండ్ చేశారు. కాంట్రాక్టు పద్ధతి రెన్యూవల్ విధానం రద్దు చేసి సీనియారిటి ప్రకారం రెగ్యులర్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు శ్యామ్ కుమార్, మండలఅధ్యక్షులు అశోక్, కార్యదర్శి జిల్లా జానయ్య, సైదులు,యాదగిరి, ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మి, సునీత, వసంత, సైదమ్మ, లక్ష్మి ప్రసన్న, సుమలత, వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.




### ప్రకటన

గణేష్ మేగావత్ తండ్రి శ్రీను ఇంటి నెం.3-45, గోవింద్ తండా, మర్యాల పోస్ట్, బొమ్మలరామారం మండలం, యాదాద్రి భువనగిరి జిల్లా అనే వ్యక్తి ఇండస్ ఇండ్ బ్యాంక్ లిమిటెడ్ నుండి రుణము తీసుకుని AP16TC9756 నెంబరు గల గూడ్స్ క్యారేజ్ వెహికిల్ కనుగోలు చేశాడు. విడతల వారిగా రుణం చెల్లించడంలేదని నోటీసులు పంపించినా సమాదానం లేదని ఆర్సిని తమ పేరుమీద బదిలీ చేయాల్సిందిగా ఇండస్ ఇండ్ బ్యాంక్ లిమిటెడ్ వారు మమ్మల్ని సంప్రదించారు. వారి అభ్యర్ధన మేరకు ఆర్సిని వారి పేరుమీద బదిలీ చేయుచున్నాము. దీనిపై ఎవరికైనా ఏమైనా అభ్యంతరాలు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన రోజు నుండి వారం రోజులలోపు సమాదానం తెలియజేయగలరు.

జిల్లా రవాణా శాఖ కార్యాలయం
యాదాద్రి భువనగిరి

## ఎమ్మెల్యే సమక్ష్యంలో తెరాసలో చేరిన లక్ష్మిదేవికాల్వ గ్రామస్తులు

*అడ్డగూడూర్, నవంబర్ 15 ప్రభాతవార్త :*



మండలంలోని లక్ష్మిదేవికాల్వ గ్రామానికి చెందిన పలువురు సింగిల్‌విండో చైర్మన్ పొన్నాల వెంకటేశ్వర్లు ఆద్వర్యంలో తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్ సమక్ష్యంలో తెరాసలో చేరారు. మంగళవారం హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే నివాసంలో ఎన్ఎస్‌యుఐ జిల్లా కార్యదర్శి పడమటి ప్రశాంత్, మాజి మార్డు మెంబర్ పడమటి బిక్షం, కేసారపు రవి, పలువురు వివిద పార్టీలకు చెందిన నాయకులు నియోజకవర్గ అభివృద్ధికి ఆకర్శితులై తెరాస పార్టీలో చేరినట్లు తెలిపారు. తెరాస పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే గులాబి కండువా కప్పి స్వాగతించారు.

## శిక్షణా శిభిరానికి విరాళం

*ఆత్మకూర్(ఎం), నవంబర్ 15 ప్రభాతవార్త :*



మండల కేంద్రంలోని నేతాజి యువజన మండలి ఆద్వర్యంలో పోలీసు ఉద్యోగాలకు శిక్షణ పొందుతున్న అభ్యర్థులకు రూ.20 వేలను హైదరాబాద్‌కు చెందిన వైట్‌రిడ్జ్ అధినేత సారగండ్ల నరేష్ విరాళంగా ఇచ్చారు. పోలీస్ ఉద్యోగ అవకాశాలను అభ్యర్థులు వినియోగించుకుని విజయం సాధించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జన్నయికొడె నగేష్, ఎంపిటిసి యాస కవిత ఇంద్రారెడ్డి, నేతాజి యువజన మండలి అధ్యక్ష, కార్యదర్శులు ప్రతికంఠం శంతన్‌రాజు, ఎలిమినేటి మురళి, వార్డు సభ్యులు, అఖిలపక్ష నాయకులు యువకులు తదితరులు ఉన్నారు.

## ఫోటో ఎక్స్‌పో పోస్టర్ ఆవిస్కరణ

*భూదాన్‌పోచంపల్లి, నవంబర్ 15 ప్రభాతవార్త :*



పురపాలక కేంద్రంలో మంగళవారం పోచంపల్లి మండల ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆద్వర్యంలో ఈనెల 18,19,20 తేదిల్లో హైదరా బాద్ కెబిఆర్ కన్వెన్షన్‌లో నిర్వహించనున్న ఫోటో ఎక్స్‌పో 2022 పోస్టర్‌ను స్థానిక ఎస్సై ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బొగ చంద్రశేఖర్, పాండు, ఉపాధ్యక్షులు రచ్చ సుధాకర్, ప్రధాన కార్య దర్శి కేమ విష్ణుమూర్తి, సహాయ కార్యదర్శి రవ్వ నవీన్, కోశాధికారి చెక్క శ్రీనివాస్, గౌరవ సలహాదారు దోర్నాల మదుసూదన్, దొడ్డమోని వంశి, బాల లింగం, సదానందం, శ్రవన్, నరేష్, వెంకటాచారి పాల్గొన్నారు.

## జర్నలిస్టుల పరామర్శ

*మోటకొండూర్, నవంబర్ 15 ప్రభాతవార్త :*



తెరాస రాష్ట్ర నాయకులు ఆలేరు మాజి ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ తండ్రి సోమయ్య గౌడ్ మరణించారు. మోటకొండూర్ జర్నలిస్టులు మంగళవారం సోమయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు మానెగల్ల విక్రం, సుర్పంగ శ్రీనివాస్, లోడె చంద్రశేఖర్, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు నిస్వార్థంగా సేవలందించాలి

### నేనావత్ కిషన్‌నాయక్

*కొండమల్లేపల్లి, నవంబర్ 15 ప్రభాతవార్త*

అట్టడుగు వర్గాలకు చెందిన వారికి, నిరుపేద ప్రజలకు ఎటువంటి స్వార్థం లేకుండా తమవంతు సహాయ సహకారాలను అందించడమే తన లక్ష్యమని అఖిల భారత ఆదివాన్ కాంగ్రెస్ కో ఆర్డినేటర్ నేనావత్ కిషన్ నాయక్ పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రానికి చెందిన పగిడిమర్రి పద్మ గత కొద్ది రోజుల నుంచి క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ విషయాన్ని పద్మ తల్లిదండ్రులు కిషన్నాయక్ ఇంటికి వచ్చి విషయం తెలిపి ఆర్థిక సహాయాన్ని కోరగా మనసున్న మహారాజు కిషన్ నాయక్ మనసు చలించి వెంటనే స్పందించి వైద్య ఖర్చులకు రూ.20 వేల చెక్కును పద్మ కుటుంబ సభ్యులకు అందించి మంచి మనను అని చాటుకున్నాడు. ఈ సందర్భంగా కిషన్ నాయక్ మాట్లాడుతు తనకున్న దానిలో కొంతైన ఇతరులకు సహాయం చేయడంలో కలిగే దృప్తి చెప్పలేనిదన్నారు. దేవుని దయ దీవెనులు ఉంటే పేదలకు సహాయం చేయడమే నా లక్ష్యమని అన్నారు. ఆయన వెంట కున్‌నెడ్డి రాజశేఖరెడ్డి, మద్ది మడుగు నెల్సన్, గండు దయాకర్, తాళ్ళ విష్ణు, రమావత్ బిక్షం, మహోనియ హస్పిటల్ మెనేజ్మెంట్ తిర్మల్‌రెడ్డి, నంబు, సంతోష్ కుమార్ పాల్గొన్నారు.



## వాకర్స్‌కోసం సిమెంట్ బల్లల బహుకరణ

*నకిరేకల్, నవంబర్ 15 ప్రభాతవార్త*

లయన్స్‌క్లబ్ ఆఫ్ నకిరేకల్ సెంటెనీయల్ డిస్ట్రిక్ట్ 320ఇ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని మిని స్టేడియనీలో పెద్దలు,వాకింగ్ చేసే వారు విశ్రాంతి తీసుకునేందుకు అధ్యక్షులు మారిడి చంద్ర శేఖర్ శెట్టి,ప్రధాన కార్యదర్శి వంటెపాక సోమేష్,శ్రీలక్ష్మీ బానోదయ జుయలరి యజమాని సతీష్‌లు కలిసి 6 సిమెంట్ బల్లలను అందజేశారు. క్లబ్ అధ్యక్షులు మారిడి చంద్ర శేఖర్ శెట్టి గారి అద్వర్యంలో జరిగిన ఈ ప్రారంభ కార్యక్రమమునకు ముఖ్య అతిధిగా పాస్టు డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ యనాల మోహన్ రెడ్డి హాజరై స్టేడియనీ ఆద్యక్షుడు రాచకొండ శ్రీధర్ గారికి అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమములో స్టేడియనీ గౌరవ ఆద్యక్షుడు మునిసిపల్ చైర్మను రాచకొండ శ్రీనివాస్, స్టేడియం అధ్యక్షులు రాచకొండ శ్రీధర్, మాజి క్లబ్ ఆద్యక్షులు, స్టేడి యనీ ప్రధాన కార్యదర్శికొండ శంకర్, మహిళ ప్రతినిది లోకసాని అనిత, నకిరేకల్ ఎస్ఐ రంగారెడ్డి, కట్టంగూర్ ఎస్ఐ విజయ్, వంటెపాక సోమేష్, కందాల వెంకట్ రెడ్డి, యన్ననీ శ్రీనివాస్, నకరేకల్ మాజీ ఉప సర్పంచ్ మంగినపల్లి రాజు,మున్సిపల్ స్టేడియం గౌరవ సలహాదారులు పోతుల రామచంద్రయ్య, పులగం వీరారెడ్డి, కోట మల్లయ్య, కానుగు యాదగిరి పాల్గొన్నారు.

## ఫోటో ఎక్స్‌ఫో పోస్టర్ ఆవిష్కరణ

*కొండమల్లేపల్లి, నవంబర్ 15 ప్రభాతవార్త*



హైదరాబాద్‌లోని కెవిఆర్ కన్వెన్షన్ హాల్‌లో ఈనెల 18 నుంచి 20వరకు ఫోటో ట్రెడ్ ఎక్స్‌ఫోకు సంబంధించి ఫోస్టర్లు మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్లో ఫోటో గ్రాఫర్స్‌తో కలిసి ఎస్ఐ నారాయణరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫోటో గ్రాఫర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు, సంఘం ప్రధాన కార్యదర్శి చిరంబాబులు మాట్లాడుతూ హైదరాబాద్ జరిగే ఫోటో ట్రేడ్ ఎక్స్‌ఫో ప్రతి ఫోటోగ్రాఫర్ పాల్గోని నేటి సమాజంలో నూనత ఒడవడికి తగ్గ కొత్తవిషయాలను తెలుసుకోవడాని ఫోటో ఎక్స్‌ఫో ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఫోటో గ్రాఫర్స్ అధిక సంఖ్యలో పాల్గోని ఫోటో ట్రేడ్ ఎక్స్‌ఫ్నను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఫోటో గ్రాఫర్స్ గ్యార యాదగిరి, పి వెంకటేష్, రాజు, రమేష్, దీర్ఘా, మహేష్, కేశవరెడ్డి, కృష్ణ, మురళీ, మల్లేష్, కిట్టు యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## బిజెపి దేవరకొండ అసెంబ్లీ కన్వీనర్‌గా ఎటి కృష్ణ



*డిండి, నవంబర్ 15 ప్రభాతవార్త*

దేవరకొండ అసెంబ్లీ నియోజకవర్గ భారతీయ జనతపార్టీ కన్వీనర్‌గా డిండి మండల కేంద్రానికి చెందిన ఎ.టి. కృష్ణను నియమిస్తూ బిజెపి రాష్ట్ర శాఖ అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ ఉత్వర్వులు జారీ చేసినట్లు బిజెపి బిజెపి రాష్ట్ర శాఖ ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎ.టి.కృష్ణ మాట్లాడుతూ నియోజకవర్గంలో బిజెపిని బలోపేతం చేసి వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో బిజెపి అధికారంలోకి తీసుకువచ్చేందుకు అహర్నిశలు కృషి చేయనున్నట్లు వెల్లడించారు. ఈసందర్భంగా తన నియామకానికి కృషిచేసిన బండి సంజయ్‌కుమార్, ప్రేమేందర్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.

## ట్రైని కలెక్టర్‌లను సన్మానించిన ఎంపిపి

*నకిరేకల్, నవంబర్ 15 ప్రభాతవార్త*



నకిరేకల్ మండలంలోని పురాతన చరిత్రగల చందుపట్ల గ్రామానికి ట్రైని కలెక్టర్‌లు విచ్చేసి ఎంపిపి గారితో కలిసి పురాతన కట్టడాలు, రుద్రమదేవి శాసనం సందర్శించి స్థానిక రైతుల స్థితిగతులను తెలుసుకోవడం జరిగింది. ఈసందర్భంగా ఎంపిపి బచ్చుపల్లి శ్రీదేవిగంగాధర్ వారిని శాలువాలతో సన్మానించారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ లక్ష్మారెడ్డి, గ్రామ ఎంపిటిసి ఇమడపాక లక్ష్మీవెంకన్న,నకిరేకల్ ఎస్ఐ రంగారెడ్డి పాల్గొన్నారు.

## అయ్యప్పస్వామి దేవాలయంలో పూజా కార్యక్రమాలు ప్రారంభం

*భువనగిరి, నవంబర్ 15 ప్రభాతవార్త :*

హరిహర పుత్ర అయ్యప్పస్వామి దేవాలయంలో మండలకాల పూజ మహోత్సవం అంగరంగ వైభవంగా ప్రారంభించారు. హరిహరపుత్ర అయ్యప్పస్వామి శభరినగర్‌లో ఈనెల 16 నుండి పూజా కార్యక్రమాలు ప్రారంభించ బడతాయని అర్చకులు నరేంద్రశర్మ, రామ శర్మ ఆద్వర్యంలో రుద్రసహిత విజయ చాముండేశ్వరీ హోమం నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే అన్నప్రసాద వితరణ కూడా ప్రారంభం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మన్ బెలిదె వెంకటేశ్, అధ్యక్షులు నూనె వెంకన్న, ఉపాధ్యక్షులు గాదె శ్రీనివాస్, చీకటిమల్ల రాములు పాల్గొన్నారు.

## దేవరకొండను పరామర్శించిన అతహార్

*భువనగిరి, నవంబర్ 15 ప్రభాతవార్త :*



మాజి కౌన్సిలర్ దేవరకొండ నర్సింహచారి తల్లి మరణించగా మంగళవారం వైఎస్ఆర్‌టిపి జిల్లా అధ్యక్షులు అతహార్ అతని కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌టిపి జిల్లా నాయకులు ములుగు రాములు, ఎస్సిసెల్ జిల్లా అధ్యక్షులు కరకాల రమేష్, వసీం, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కళామతల్లి ఒడిలో కన్నుమూసిన నటశేఖర కృష్ణ

<u>*చింతపల్లి నవంబర్ 15 ప్రభాతవార్త*</u>

చింతపల్లి మండలపరిధిలోని మాల్ వెంకటేశ్వరనగర్‌లోని లక్ష్మి దియేటర్ యజమానికి కొత్త కుమార్‌గౌడ్‌తో పాటు పలువురు కృష్ణ అభిమాన సంఘం నాయకులు గుండెపోటుతో సోమవారం రాత్రి మృతి చెందటంతో వారి ఆత్మకు శాంతి చేకూరాలని లక్ష్మి థియేటర్‌లో వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భ ంగా సూపర్‌స్టార్ కృష్ణ మృతి చెందటం ఫిల్మ్ ఇండస్ట్రీకి తీరని లోటన్నారు. సుమారు 350 చిత్రాలలో నటించి ఫిల్మ్ ఇండ స్ట్రీలో పేరు ప్రఖ్యా తులు గడించిన వ్యక్తిగా గుర్తింపు పొందారన్నారు. అదేవిధంగా కోట్లాది మంది ప్ర జల గుండెలలో చిరస్థాయిగా నిలిచి ఉండే చిత్రాలలో వారు నటించారనా న్నరు. అదేవిధంగా సామాజిక సేవా ధృ క్పధంతో చిన్నారుల గుండె ఆపరేషన్ కోసం ఆరోగ్య సొసైటీని ఏరా ్పటు చేసి సమాజ సేవలో భాగమయ్యార న్నారు. ఏలూరు నుండి ఎంపిగా నిలబడి లోక్‌సభ స్థానంకు పోటీ చేసి రాజకీయ సేవా కార్యక్రమాలలో కూడా తన స్థానాన్ని ప్రజల గుండెల్లో నిలిపిన వ్యక్తిగా పేరు పొందారన్నారు. వారు నేడు లేనిలోటు సినిమా ఇండస్ట్రీకి తీరనిదనా న్నరు.




వారి ఆత్మకు శాంతి చేకూరాలని సినిమా డిస్ట్రిబ్యూటర్‌లు వేడుకున్నారు. ఈ కార ్యక్రమంలో కృష్ణ అభిమానులు రాజు, మహేష్, పవన్, యాదగిరి, జంగయ్య, లక్ష్మణ్, వెంకటేష్, శ్రీను తదితరులు నివాళులర్పిం చారు.

## వాహనాలను తనిఖీ చేస్తున్న ఎస్ఐ వెంకటరెడ్డి

<u>*హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 15 ప్రభాతవార్త*</u>

ప్రతి వాహనదారులు విధిగా డ్రైవింగ్ లైసెన్స్, ఆర్‌సి ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని ఎస్ఐ వెంకటరెడ్డి అన్నారు.మంగళవారం పట్టణంలోని ఇందిరాసెంటర్‌లో వాహనాల తనిఖీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వాహనాలకు నెంబర్ ప్లేట్ లేకుండా నడపరాదని, మైనర్‌లకు వాహనాలు ఇవ్వరాదని, ఇచ్చినచో రైడర్, ఓనర్ మీద కేసులు నమోదు చేయబడునని హెచ్చరించారు. పట్టణంలో రాంగ్ రూట్‌లో డ్రైవింగ్, స్పీడ్ డ్రైవింగ్, ట్రిపుల్ డ్రైవింగ్ చేసినచో కేసులు నమోదు చేస్తామన్నారు.



అదేవిధంగా వాహనాలపై ఉన్న పాత పెండింగ్ చలానాలను విధిగా క్లియర్ చేసుకోగలరని, లేనిచో వాహనాలు సీజ్ చేస్తా మన్నారు. పట్టణంలోని భారీ వాహనాలకు అనుమతి లేదని, ఆటోలలో పరిమితికి మించి ఎకి ్కం చినచో కేసు నమోదు చేసి ఆటో సీజ్ చేయబడుతుందన్నారు. వాహన దారులు ఇట్టి విషయాలు గమనించి పోలీస్‌వారికి సహకరించాలని కోరారు.

# సాంప్రదాయ దుస్తుల్లో ప్రమాణ స్వీకారం

<u>*నార్కట్‌పల్లి, నవంబర్ 15 ప్రభాతవార్త*</u>

సాంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక మన హిందూ సాంప్రదాయం, సాంప్రదాయాలను గౌరవిస్తూ అన్ని దేవాలయాలు మరియు ధార్మిక కార్యక్రమాలను నిర్వహించడం మన ఆచారం. మన సంస్కృతి, ఆచారాలను గౌరవిస్తూ తెలంగాణ శ్రీశైలంగా విరాజిల్లుతున్న శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి పుణ్యక్షేత్రం ఆవ రణలో భక్తుల సౌకర్యార్ధం ఏర్పాటు చేసిన శ్రీశ్రీ అన్నపూర్ణ వాసవి నిత్యాన్నదాన సత్రం ట్రస్టు నూతన కార్యవర్గం సాంంద్రాయ దుస్తుల్లో అమ్మవారి ప్రత్యేక పూజలు నిర ంహించి ప్రమాణ స్వీకారం చేశారు.రంగా సీతయ్య, రంగా నర్స య్య,బండారు యాదగిరి,వాసా నగేశ్, వాసా శ్రీనివాస్, రంగా ధనుంజయ, రంగా రాజు,



రంగా శ్రవణ్,సుధాకర్ తదితరులతో కూడిన ట్రస్ట్ నూతన కార్యవర్గం సాంప్రదాయ దుస్తుల్లో ప్రమాణ స్వీకారం చేశారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ దాతల సహ కారంతో కార్యవర్గ సభ్యుల కఠిన పరిశ్రమతో కొన సాగుతున్న సత్రం మరింత అభివృద్ధి చెందడానికి దాతల తమ ఉదార దాతృగుణంతో ఆర్ధికంగా హార్ధికంగా సహకరించాలని, రామ లింగస్వామి క్షేత్రానికి విచ్చేసే ఆర్యవైశ్య భక్తులకు ఎల్లవేళలా అందు బాటులో ఉండి వారికి భక్షజన వసతి సదు పాయలను కల్పిస్తున్నామని, భక్తులు ఈ అవకాశాలను సద్వినియోగ పరుచుకోవాలని కోరారు. అందరి సహకారంతో సంస్థను మరింత అభివృద్ధి పరిచేందుకు కృషి చేస్తానని, అసం పూర్తిగా ఉన్న సదుపాయాలను పూర్తి చేయడానికి అందరి సహకారం అందించాలని కోరారు.

# కేజిబివి ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

కేజిబివి ఉపాధ్యాయ సమస్యలను వెంటనే పరిష్కరించాలని టిపిటిఎఫ్ జిలా ్ల ప్రధాన కార్యదర్శి పి విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు మంగళవారం మండల కేం ద్రంలోని కేజిబివి పాఠశాలలో ఉపాధ్యాయ సమస్యలు పరిష్క రించాలని కోరుతూ ఆందోళన చేపట్టిన అనంతరం ఆయన మాట్లాడుతూ. ...పాఠశాలలో పనిచేస్తున్న పాఠశాల భోదన,భోదనేతర సిబ్బంది పనుల భారంతో మానసిక ఒత్తిడికి గురౌ తున్నారని, పనికి సమాన వేతనం చెల్లించాలని సుప్రింకోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయాలని డిమాండ్ చేశారు.సమస్యల సాధనకు ఈ నెల 26న జిల్లా కేంద్రంలో చేపట్టే ధర్నాకు ఉపా ధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు.ఈ కార్య క్రమంలో మండలశాఖ అధ్యక్షులు వేణుగోపాల్, ప్రధాన కార్యదర్శి క్రాంతి కుమార్, నాయకులు వెంక ట్రాం నర్స య్య, మోహన్, బాలాజీ, రామస్వామి ,శ్రీనివాస్,మమత,స్వాతి తదితరులు పాల్గొన్నారు.

**పెద్దవంగరలో........**

పెద్దవంగర ః రాష్ట్రంలో కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని టీపీటీఎఫ్ మండల అధ్యక్షుడు చిక్కాల సతీష్,జిల్లా ఉపాధ్యాక్షులు సోమారపు ఐలయ్యలు డిమాండ్ చేశారు. ఈ మేరకు మండల కేంద్రంలోని కేజీబీవీలో మధ్యాహ్న సమయంలో ఉపా ధ్యాయులతో కలసి పాఠశాల ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా కేజీబీవీలో పని చేస్తున్న ఉపాధ్యాయుల సమస్యల పరిష్కరానికి తమ సంఘం తరపున రాజీలేని పోరాటం చేస్తామన్నారు. వారికి రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా వేతనాలు ఇచ్చి ఇతర సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.సమాన పనికి సమాన వేతనం చెల్లించాలనే సుప్రిం కోర్టు తీర్పును అమలు చేయకుండా గురుకులాలకు ఏమాత్రం తీసిపోకుండా పని చేస్తు,చాలీచాలని జీతాలతో వారి శ్రమను దోపిడిచేసున్నరన్నారు. కాంట్రాక్టు పద్దతిని తొలగించి రెగ్యులర్ ఉపాధ్యాయులుగా గుర్తించాలని,రాత్రి విధుల నుండి తప్పంచి మాట్రిన్‌లను నియమించాలని ,కళాశాలలుగా అఫ్‌గ్రెట్ చేసిన చోట తక్షణమే ఆదనపు సిబ్బందిని నియామించాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో ఆందోళనను మరింత ఉధృతం చేస్తామన్నారు.ఈనెల 26న జిల్లా కేంద్రాలలో, డిసెంబర్ 3న డైరెక్టర్ కార్యాలయం ముందు జరిగే నిరసన కార్యక్రమాలను విజయ వంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్య క్రమంలో మండల ప్రధాన కార్యదర్శి దారవత్ దేవేందర్‌నాయక్,నాయకులు ప్రతాప్‌రెడ్డి, నరేష్,అంజనేయులు,వెంకటేశ్వర్లు,యుగేందర్,శ్రీ నివాస్,సైదమ్మ,స్రవంతి,సరిత,కల్యాణి,సంధ్యారా ణి,రేణుక,సంధ్య,సిబ్బంది మమత, విజయలక్ష్మి ,సుజాత,పద్మ,జ్యోతి,సుమలత తదితరులు పాల్గోన్నారు.

## విద్యార్థులకు వినియోగదారుల చట్టాలపై అవగాహన

<u>*నేరేడుచర్లరూరల్ నవంబర్ 15 ప్రభాతవార్త*</u>

నేరేడుచర్ల మండలంలోని దిర్శించర్ల, నేరేడుచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా వినియోగదారుల సమాచార కేంద్రం కన్వీనర్ పిల్లలమర్రి వెంకటే శ్వర్లు విద్యార్థులకు వినియోగదారుల చట్టాలపై అవగాహన కల్పిం చారు. 10వ తరగతి చదువుతున్న పేద విద్యార్థులకు పరీక్ష ఫీజు కోసం వాసా పల్లయ్య అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రదానోపాధా ్యయులు బట్టు మధు, ఉపాధ్యాయులు శ్రీదేవి, శ్రీనివాసరావు, అశోక్‌కుమార్, విజయ్ కుమార్, సబియా, కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హీరో కృష్ణ మృతి పట్ల కళాకారుల సంతాపం

<u>*మఠంపల్లి నవంబర్ 15 ప్రభాతవార్త*</u>

హీరో సూపర్‌స్టా ్టర్ కృష్ణ అకస్మాత్తుగా అనారోగ్యంతో మృతి చెందటం పట్ల మండల కళాకారుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం మండలకేంద్రంలో సంతాపం తెలియజేశారు. కృష్ణ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు కళాకారులు మాట్లాడుతూ హీరో కృష్ణ మృతి సినీ జగత్తుకు తీరనిలోటని, 350 చిత్రాలలో నటించిన గొప్ప హీరో అని కళాకారులకు ఆయన ఆదర్శమని వారు అనా ్నరు. సంతాపం తెలియజేసిన వారిలో బోనగిరి ప్రకాశ్‌బాబు, వెంకటరామారావు, గుంటి పిచ్చయ్య, జాల కిరణ్, వెంకట శివ, ఏసుపాదం, శ్రీను, వీరబాబు తదితరులున్నారు.

## ఎల్లమ్మ తల్లిని దర్శించుకున్న పాండురంగారెడ్డి

<u>*మోటకొండూర్, నవంబర్ 15 ప్రభాతవార్త :*</u>



బిజెపి కిసాన్ మోర్చ మండల అధ్యక్షులు అనంతుల పాండు రంగారెడ్డి కుటుంబ సభ్యులు భువనగిరి ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్స వం సందర్భంగా కుటుంబ సమేతంగా ఎల్లమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## అప్తాబ్ అమీన్‌ను కఠినంగా శిక్షించాలి

<u>*చిట్యాల, నవంబర్ 15 ప్రభాతవార్త*</u>

నమ్మి వచ్చి సహజీవనం చేసిన శ్రద్దా అనే అమ్మాయిని దేశ రాజధాని ఢిల్లీలో అత్యంత కిరాతకంగా గొంతు కోసి ఆమె శవాన్ని 35 ముక్కలుగా చేసి నిర్మానుష్య ప్రాంతాల్లో విసిరేసిన అత్యంత నరహంతకుడైన అప్తాబ్ అమీన్‌ను వెంటనే కఠినంగా శిక్షించాలని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు చికిలంమెట్ల అశోక్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

## మున్సిపల్ కమీషనర్‌కు సన్మానం

<u>*చండూరు రూరల్, నవంబర్ 15 ప్రభాతవార్త*</u>



చండూరు మున్సిపల్ కమీషనర్‌గా భాద్యతలు స్వీకరించిన వెంకట్ మణికరన్ పురపాలక సంఘ కార్యాలయంలో భాద్యతలు స్వీకరించడంతో మంగళవారం టిఆర్ఎస్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ ఎస్ పట్టణ అధ్యక్షుడు భూతరాజు వెంకన్న, తాందారి రవి, యువత అధ్యక్షుడు దోటి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మిల్లర్లు సిండికేట్‌గా ఏర్పడి..ధాన్యం విక్రయాల్లో మోసం: బంటు

మిర్యాలగూడ క్రైం, ప్రభాతవార్త

రైస్‌మిల ్లర్ ్ల వరి ధాన్యం రేట ్లను సిండికేట్‌గా నిర ్ణయించి రైతులను మోసం చేసు_్తన్నారని రైతు సంఘం జిల్లా వరి ్కంగ్ ప్రెసిడెంట్ బంటు వెంకటేశ ్వర్లు అరోపించారు. మంగళవారం మిలు ్లలకు విక్రయానికి తెచి ్చన ధాన్యం రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం అయన మాటా ్లడుతూ మిల ్లరు ్ల నెంబర్ ధాన్యానికి రూ.2050, గ్రేడ్-2 ధాన్యానికి రూ.1950,



పచ ్చగింజ, తాలు ఉన్న ధాన్యానికి రూ.1850 చొపు ్పన మూడు రకాలుగా రేట ్లను విభజించి రైతుల నుండి ధాన్యాన్ని కొనుగోలు చేసు_్తన్నట్లు పేరొ ్కన్నారు. ధర పెంచమని కోరితే వద ్ద అంటున్నారని వాపోయారు. ఐకెపి కేంద్రాలో ్ల దొడ్డు రకం ధాన్యానికి మద్ద తు ధర ఇసు_్తన్న మిల ్లరు ్ల నేరుగా తెచి ్చన ధాన్యానికి కొర్రీలు పెట్టి తకు ్కవ ధరకు కొనుగోలు చేసే కారణం అంధ్ర నుంచి తకు ్కవ ధరకు ధాన్యం రావడమేనని, తక్షణమే ఎపి ధాన్యం దిగుమతులు నిలువరించాలన్నారు. అయన వెంట సైదులు, మల ్లయ్య, అంజయ్య, శ్రీనివాస్, రవినాయక్,

## సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకోవాలి



హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 15 ప్రభాతవార్త

విదా ్యర్థులు ప్రస్తుతం శాస్త్ర విజ్ఞానంలో వస్తున్న మార్పులను గ్రహించి వాటిని పెంపొందించేందుకు కృషి చేయాలని సిఐ రామలింగారెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని శ్రీచైతన ్య టెక్నో పాఠశాల విద్యార్థులకు నాసా కిట్లను ఆయన అందజేసి మాట్లాడారు. విదా ్యర్థులు చిన్ననాటి నుండే సాంకేతిక శాస్త్ర విజ్ఞానంలో వస్తున్న మార్పులను గ్రహించి వాటికనుగుణంగా సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకొని పరిశోధనలు చేసి మానవాళికి ఉపయోగపడే విధంగా కృతా ్యలు చేయాలని అన్నారు. నాసాలో ప్రయోగాలు చేసేందుకు అవకాశం రావడం ఒక అద్భుతమని దానిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్య క్రమంలో ప్రిన్సిపాల్ పోసాని వెంకటరమణారావు,ఇన్‌ఛార్ జ ప్రేమ్‌సాగర్, శ్రీనివాసరెడ్డి, భీముడు, కోటిరెడ్డి, మహేందర్, శ్రీనివాస్, బాలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు గ్రంథాలయాలను




## సద్వినియోగం చేసుకోవాలి

హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 15 ప్రభాతవార్త

విదా ్యర్థులు గ్రంధాలయాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానాచార్యులు భీమారు ్జన్‌రెడ్డి అన్నారు. మంగళవారం 55వ జాతీయ గ్రంధాలయోత్సవాలలో భాగంగా స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోనిగ్రంధాలయంలో పుస్తక ప్రదర్శన కార ్యక్రమాన్ని ఏరా ్పటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు జ్ఞాన సముపార్జనకు సర్వతోముఖాభివృద్ధికి గ్రంధాలయాలే తొలి ముద్దు అన్నారు. విద్యార్థులక గ్రంధాలయాలు దికూ ్సచిలా పని చేస్తాయనా ్నరు. ఈ కార్య క్రమంలో కళాశాల గ్రంధాలయ అధికారి నాగరాజు, అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.



## వైభవంగా కార్తీక ఆకాశ దీపోత్సవం

మేళ్ళచెరువు నవంబర్ 15 ప్రభాతవార్త

శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామి వారి ఆలయంలో, శ్రీపంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో కార్తీక మాసోత్సవాల కార్యక్రమాలలో భాగంగా కార్తీక మంగళవారం ఆకాశ దీపోత్సవములు, దీప ప్రార్థనలు, తమలపాకులతో అర్చనలు, పంచామృత అభిషేకములు, భజనలు, హారతులు, గుడిసేవలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో సర ్పంచ్ పందిళ్లపల్లి శంకరరెడ్డి, కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి, కొంకపాక వెంకటేశ్వరశర్మ, రాధాకృష్ణమూరి ్తశర్మ, శివవిష్ణువర్ధనశర ్మ,

## అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

హాలియా, ప్రభాతవార్త. నవంబర్ 15:



అనుముల మండలం సమీపంలో సోమవారం రాత్రి ఒక వ్యక్తి అనుమానస్థితిలో మృతి చెందాడు. హాలియా ఎస్.ఐ. క్రాంతికుమార్ తెలిపిన వివరాల ప్రకారం పెద్దవూర మండలం చిన్నగూడెం గ్రామానికి చెందిన దాసరి వెంకటయ్య (55) అనే వ్యవసాయకూలి అనుముల మండలంలోని అనుములవారిగూడెం గ్రామ సమీపంలో మంగళవారం ఉదయం అనుమానస్పద స్థితిలో మృతి చెందాడు. వెంకటయ్య మెడకు ఉరివేసి చంపినట్లు అనవాళ్లు గుర్తించారు. వెంకటయ్య హత్యకు సంబంధించిన నిందితుల వివరాలను సేకరించే పనిలో పోలీసులు నిమగ్నమయ్యారు. అనుముల వీఆర్‌ఏ సైదులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు హాలియా ఎస్.ఐ. క్రాంతికుమార్ తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కృష్ణకు ఘన నివాళి



హుజూర్‌నగర్ నవంబర్ 15 ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపి, హీరో కృష్ణ మరణం కాంగ్రెస్ పార్టీకి, సినీ రంగానికి తీరని లోటని ఐఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, సెంట్రల్ రైల్వే మెంబర్ యరగాని నాగన్నగౌడ్ అన్నారు. మంగళవారం స్థానిక ఇందిరా సెంటర్‌లో పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కృష్ణ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీకి ఎనలేని సేవలు అందించడంతోపాటు సినీ దిగ్గజంగా అలుపెరగని ధృవతారగా కృష్ణ ఎనలేని సేవలు చేశారన్నారు. ఈ కార ్యక్రమంలో మాజీ జడ్‌పిటిసి గల్లా వెంకటేశ్వర్లు, ఇటి ్టమళ్ల బెంజిమన్, కంకణాల పుల్లయ్య, పోతనబోయిన రామ్మూర్తి, రెడపంగు రాము, కస్తాల రవీం ద్ర, మంద నాగరాజు, దొంతగాని జగన్, రాము, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లా రెండవ మహాసభను విజయవంతం చేయాలి

హుజూర్‌నగర్ నవంబర్ 15 ప్రభాతవార్త

ఈనెల 19న నడిగూడెంలో జరిగే ఏఐటియుసి సూర్యాపేట జిల్లా రెండవ




మహాసభను విజయవంతం చేయాలని ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్ కోరారు. మంగళవారం ఏఐటియుసి మండల కౌన్సిల్ సమావేశం ఇందిరాల వెంకటేశ్వర్లు అధ ్యక్షతన జరిగింది. శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల పట్ల అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలన్నారు. 102 సంవత్సరాల చరిత్ర కలిగిన మొట్ట మొదటి సంఘం ఏఐటియుసి అని కార్మికుల పక్షాన నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. రెండవ మహాసభకు అధిక సంఖ్యలో కార్మిక సంఘాలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచా ్చరు. ఈ కార్య క్రమంలో సిపిఐ రా ష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు, పట్టణ కార్యదర్శి గు ఒడు వెంకటేశ్వర్లు, ప్రసాద్, సత్యానందం, గోపి, బాబా, భాస్కర్, నర్సింహారావు, ఆశీర్వాదం, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి



హాలియా, ప్రభాతవార్త. నవంబర్ 15:

ఎస్సీ కార్పోరేషన్ ద్వారా నిరుద్యోగ ఎస్సీ మహిళలకు మూడు నెలలపాటు ఉచితంగా అందించిన శిక్షణను సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందాలని ఎస్సీ కార్పోరేషన్ క్షేత్రాధికారి నరేందర్ అన్నారు. మంగళవారం హాలియాలోని రాహుల్ స్కిల్ డెవలప్మెంట్ ట్రెనింగ్ సెంటర్‌లో ఎస్సీ కార్పోరేషన్ ద్వారా ఎస్సీ మహిళలకు ఏర్పాటు చేసిన 3 నెలల పాటు కుట్టుమిషన్ శిక్షణ పొందిన 35 మంది మహిళలకు ఉచితంగా కుట్టు మీషన్లను పంపిణీ చేసి అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వం అందించిన ఈఅవకాశాన్ని శిక్షణ పొందిన మహిళలు సద్వినియోగం చేసుకొని అర్థిక పరిపుష్టి సాధించాలన్నారు. కార్యక్రమంలో పోలే డేవిడ్, చాపల శ్రీనివాస్, ట్రైనర్ గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

## ఫోటో ట్రేడ్ ఎక్స్పో జయప్రదం చేయండి



చౌటుప్పల్, నవంబర్ 15 ప్రభాతవార్త

తెలంగాణలో జరిగే అతిపెద్ద ఫోటో గ్రాఫర్ల ఫోటో ట్రేడ్ ఎక్స్పో పండుగను జయప్రదం చేయాలని కోరుతూ రూపొందించిన వాల్ పోస్టర్లను మంగళవారం స్థానిక మార్కెట్ యార్డు ఆవరణలో మండల ఫోటో గ్రాఫర్స్ అసోసియేషన్ ప్రతినిధులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు తూర్పునూరి సాయిలు, మెట్టు రామచంద్రారెడ్డి, తోర్పునూరి మల్లేశం, పడగాల శంకర్, రాంబాబు, లక్కు, సతీష్, కందగట్ల కృష్ణ, భారత మధు, నాని మాధవాచారి తదితరులున్నారు.

## సిఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత



చౌటుప్పల్, నవంబర్ 15 ప్రభాతవార్త

చౌటుప్పల్ లోని లక్కారంకు చెందిన నందగిరి సుగుణమ్మ అనారోగ్యంతో బాధపడుతుండగా, వైద్య ఖర్చుల నిమిత్తం ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరు అయిన రూ.20 వేల చెక్కును మంగళవారం మున్సిపల్ టిఆర్‌ఎస్ అధ్యక్షులు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ నవీన్‌కుమార్‌రెడ్డిలు అందజేశారు. ఈ కార్యర్కమంలో ఏనుగు నరి ఆసరెడ్డి, కానుగు ప్రవీణ్, గుండెబోయిన సతీష్, పెద్దిరెడ్డి గోపాల్, అంకురి భాను తదితరులున్నారు.

## పాఠశాలకు ప్రొజెక్టర్ బహుకరణ

చింతలపాలెం నవంబర్ 15 ప్రభాతవార్త

మండలపరిధిలోని గుడిమల్కాపురం ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు మంగళవారం కోదాడ ప్రాంతానికి చె ందిన కందిమళ్ల సునీల్ రూ.7 వేల విలువ గల ప్రొజెక్టర్‌ను పాఠశాలకు బహుకరించారు. విద్యార్థుల విదా ్యభివృద్ధి కోసం ప్రొజెక్టర్‌ను అందించడం జరిగిందని, విదా ్యర్థులు ఉన్నత చదువులు చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఉపాధ్యాయ సిబ్బంది విదా ్యర్థులకు మంచి భోధనను అందించాలని కోరారు. అనంతరం ప్రొజెక్టర్‌ను బహుకరించిన సునీల్‌ను పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాద్యాయురాలు రామలింగేశ ్వరి, ఉపాధ్యాయులు గోపి, సురేందర్, బాబు, ఉపేంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

# జీవన యానం.. తప్పదీ ప్రయాణం

**- వాహనాలలో అధికంగా ప్రయాణం చేస్తున్న కూలీలు- పొట్ట కూటి కోసం తప్పని తిప్పలు - పర్యవేక్షణ చేయని అధికారులు**

*చింతలపాలెం నవంబర్ 15 ప్రభాతవార్త*

ఇటీవల వ్యవసాయ పనులు ముమ్మరమయ్యాయి. ఈ నేపధ్యంలో మండలానికి నియోజకవర్గంలోని పలు ప్రాం తాల నుండి వస్తున్న వ్యవసాయ కూలీలు ప్రమాదకరంగా ప్రయాణాలు సాగిస్తున్నారు. జీవనం కోసం మహిళ కూ లీలు చేసే ప్రయాణం ప్రమాదకరంగా ఉంటుంది. ఆటోలు, జీపుల్లో కూలీలు పరిమితికి మించి ప్రయాణాలు చేసే దృశ్యాలు ఇక్కడ నిత్యకృత్యమయా ్యయి. ఉపాధి కోసం కూలీలు ఆటోటాప్‌పై కూడా ఎక్కి ప్రయాణిస్తున్నారు. లగేజీ జీపుల్లో డబుల్ డెక్కర్ బస్సుల మాదిరి ఎక్కి పనులకు వెళుతుండటం పరిపాటిగా మారింది. ఆటోల య జమానులు కక్కుర్తి పడి ఏడుగురు ప్రయాణించాల్సిన వాహనంలో 20 మందిదాకా ఎక్కిస్తున్నారు. ఇక లగేజీ జీ పుల్లో 40 మందికి పైగా కూలీలను తరలిస్తున్నారు. ఇలా ప్రయాణించి ప్రమాదానికి గురై కూలీలు మరణించిన సంఘటనలు అనేకంగా ఉన్నాయి. కొన్ని రోజులు మాత్రం మాత్రం హడావుడి చేసే అధికారులు ఆ తర్వాత పట్టించుకోవడం లేదు. ఈ చిత్రంలో కనిపిస్తున్న రోజువారీ కూలీలకు రెక్కాడితేనే డొకా ్కడుతుంది. ఎక్కడ పని దొరికితేఅక్కడకే వెళుతుంటారు. పని



ప్రాంతాలకు చేరుకోవడానికి ప్రైవేట్ వాహనాలనే ఆ శ్రయిస్తారు. కొందరు డ్రైవర్లు తమ వాహనాలలో కిక్కిరిసేలా మహిళలను, వృద్దులను ఎక్కించుకొని గమా ్యలకు చేరుస్తున్నారు. ఈ కూలీలు మండలంలో పత్తి తీత పనులకు వందల సంఖ్యలో వాహనాలలో ప్రయాణం చేస్తున్నారు. పరిమితికి మించి వాహనాలలో ఎకి ్కంచుకుంటున్న డ్రైవర్లు ఏ మాత్రం ఆదమరిచినా కూలీల ప్రాణాలు అంతే సంగతులేనని చెప్పనవసరంలేదు. ప్రయాణీకుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న డ్రైవర్లకు అధికారులు కళ్లెం వేస్తారా.. అలాంటి వారి పట్ల అధికారులు తగిన చర్యలు తీసుకుంటారా.. ప్రమాదాలకు అధికారులు ఫుల్‌స్టాప్ పెడతారా అనేది వేచి చూడాల్సి ందే. ఇ లా ప్రమాదకంగా ప్రయాణిస్తున్న చిత్రాన్ని వార్త' క్లిక్‌మనిపించింది.

## రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి



*మిర్యాలగూడ రూరల్, నవంబర్ 15 ప్రభాతవార్త*

ఈనెల 27,28,29 తేదీలో ్ల నల ్లగొండలో జరిగే తెలంగాణ రైతు సంఘం రాష్ర్ట మహాసభలను విజయవంతం చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ ్వర్లు కోరారు. మంగళవారం స్థానిక రైతు సంఘం కార్యాలయంలో రైతు ఉద్యమ నాయకుడు బిర్సా ముండా జయంతి సందర్భంగా జెండా అవిష ్కరణ చేశారు. అనంతరం ఆయన మాటా ్లడుతూ నల ్లగొండలో జరిగే మహాసభలకు ప్రాధాన్యత సంతరించుకుందని, ఈ మహాసభలకు ఆలిండియా రైతు సంఘం నాయకులు హాజరవుతున్నట్లు తెలిపారు. మూడు రోజుల పాటు జరిగే ఈ మహాసభలలో రైతులు ఎదురో ్కంటున్న సమస్యలను సుధీర్ఘంగా చర్చించి భవిష్యత్తు కార్యచరణ రూపొందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియూ రాష్ర్ట కౌని ్సల్ సభ్యులు డబీ ్బకార్ మల్లేష్, డివైఎఫ్‌ఐ నాయకులు మూడావత్ రవినాయక్, రైతు సంఘం జిల్లా నాయకులు రాగిరెడ్డి మంగారెడ్డి, పాలా ్వయి రాంరెడ్డి , పాండు, పాపిరెడ్డి, యాదగిరి, శ్రీనివాస్‌రెడ్డి, కోటిరెడ్డి, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడను ప్రత్యేక జిల్లాగా ప్రకటించాలి




*మిర్యాలగూడ అర్బన్, నవంబర్ 15 ప్రభాతవార్త*

మిర్యాలగూడను ప్రత్యేక జిల్లాగా ప్రకటించాలని జిల్లా సాధన ఉద్యమ నాయకులు, బిసి సంక్షేమ సంఘం పట ్టణ అధ్యక్షులు బంటు వెంకటేశ ్వరు ్ల ముదిరాజ్ అన్నారు. మంగళవారం పట ్టణంలోని జ్యోతిహాసి ్పటల్ ఎదురుగా శాస్త్ర హైసూ ్కల్ విద్యార్థిని విద్యార్థులందరికి మిర్యాలగూడ జిల్లాగా ఏరా ్పటు చేసే ్త వచే ్చ లాభాల గురించి వివరించారు. అనంతరం మాటా ్లడుతూ వేలాదిగా విద్యార్థులు ఇతర ప్రాంతాలకు, కోదాడ, సూర్యాపేట, నల్లగొండ, హైద్రాబాద్ తదితర ప్రాంతాలో ్ల వలసలు వెళ్లి అప్పు చేసి లక్షలాలో ్ల ఖరు ్చపెట్టి చదువుకుంటున్నారన్నారు. మిర్యాలగూడకు విద్య, వైద్యం సంబంధించిన పెద్ద పెద్ద చదువులు అందని ద్రాక్షగా మారిందన్నారు. మిర్యాలగూడ జిల్లా అయితే విద్య, వైద్యం ఉచితంగా అన్ని రకాల, అన్ని వర్గాల వారికి అందుబాటులోకి వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాధన ఉద్యమ నాయకులు ఫరూక్, కరసా ్పండెంట్ శ్రీధర్‌రెడ్డి, ప్రిని ్సపాల్ మోహన్ కృష్ణ, ఉపేందర్, జగన్, కార్తీక్‌రెడ్డి, హరీష్, విష్ణు, లోకేష్, సంపత్, వర్షిత, నేహా, శివాని, శ్రీనిధి, పావని తదితరులు పాల్గొన్నారు.

## రైతులంతా శ్రద్ధగా పాడి గేదెలను పెంచాలి



*మేళ్ళచెరువు నవంబర్ 15 ప్రభాతవార్త*

మండలంలోని హేమ్లతండాలో మంగళవారం జరిగిన పశు ఉచిత వైద్య శిబిరం ప్రారంభ సభలో జిల్లా పశు వైద్యాధికారి డా.శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రామాలలోని రైతులంతా శ్రద్ధగా అధిక సంఖ్యలో పాడి గేదెలను పెంచాలని, పాల ఉత్పత్తులను గణనీయంగా పెంచుకోవాలని, పాడి పరిశ్రమ ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చని అన్నారు. గేదెలకు, ఆవులకు, దూడలకు ఉచిత వైద్యం అందించి నట్టల మందులను తాపించారు. గొర్రెలకు అమ్మ తల్లి నివారణ టీకాలను వేశారు. ఈ శిబిరంలో పశువైదు ్యలు డా.శ్రీనివాసరెడ్డి, డా.మధు, డా.ఉషారాణి, భగవాన్, సైదులు, నర్సింహరావు, ప్రశాంతితోపాటు ప్రజా ప్రతినిధులు, రైతులు, గొర్రెల పెంపకందారులు పాల్గొన్నారు.

## సదర్ సమ్మేళనానికి తలిన యాదవ సంఘ నాయకులు



*తిరుమలగిరి నవంబర్ 15 ప్రభాతవార్త*

జిల్లా కేంద్రంలో, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరగబోయే సదర్ సమ్మేళన ఉత్సవానికి మండలం నుండి యా దవ సంఘ నాయకులు మంగళవారం తరలివెళ్లారు. తెలంగాణ చౌరస్తాలో సదర్ పోస్టర్‌ను ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘ నాయకులు, పట్టణ యాదవ సంఘ అధ్యక్షులు పయ్యాంల వెంకన్నయాదవ్, బుక్కరాజు తిరుపతి, బొడ్డు సైదులు, మున్సిపాల్టీ కౌన్సిలర్ లక్ష్మయ్య యాదవ్, హనువంతు, మార్కెట్ కమిటి డైరెక్టర్ వేల్పుల లింగయ్య, యాదవ జాగృతి ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు దయాయాదవ్, కడెం మల్లయ్య, మురళి, యాదగిరి, నగేష్, గాదరబోయిన లింగయ్య, లింగయ్య, కాసాని శ్యాం, రమేష్, రామకృష్ణ, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమమే లక్ష్యంగా నిరంతర కృషి : ఏఎంసి చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి



*చౌటుప్పల్, నవంబర్ 15 ప్రభాతవార్త*

రైతుల సంక్షేమమే లక్ష్యంగా నిరంతరం పాటుపడుతున్నామని మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో మార్కెట్ యార్డు పాలకవర్గ సాదారణ సమావేశం మంగళవారం శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. గత మూడు మాసాలకు ఆదాయ వ్యయాలను ఆమోదించారు. మార్కెట్ యార్డులో నూతనంగా మరో 25 మంది హమాలీలు, ఒక దడవాయికి నూతనంగా లైసెన్సులు మంజూరు చేయాలని తీర్మాణించారు. ఈ సమావేశంలో కార్యదర్శి కె.ఉమామహేశ్వర్, వైస్ చైర్మన్ కప్పల శ్రీనివాస్, డైరెక్టర్లు పి.సుధాకర్‌రెడ్డి, ఎస్.నవీన్‌రెడ్డి, ఎం.భాస్కర్, ఎం.అంజయ్య, యార్డు సిబ్బంది తదితరులున్నారు.

## ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు



*నార్కట్‌పల్లి, నవంబర్ 15 ప్రభాతవార్త*

మండలంలోని శ్రీశ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో ఆంజనేయ స్వామి మరియు ఆయ్యప్ప మాలాధరులు మంగళవారం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.స్వామి వారి మూల మూర్తికి సింధూరాభిషేకం, ఆకుపూజ, ప్రత్యేక పూజార్చనలు అర్చకులు గుండెపూడి జానకిరామశర్మ, ఉత్తరపల్లి లక్ష్మినర్సింహ్మాచార్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.కార్తీక మాసం భక్తి తత్వంతో కూడినది, కఠిన మైన దీక్షలను మాలాధరులు పాటిస్తూ తమ మొక్కులను తీర్చుకుంటారు, దీక్షలు చేయలేకపోయినా భక్తితో ఆలయాల్లో తమ ఇష్టదైవాలను స్మరించాలని అర్చకులు తెలిపారు.పూజా కార్యక్రమాలలో మాలాధరులు, గ్రామస్థులు వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులుగా రాంమూర్తి



*మిర్యాలగూడ క్రైం, నవంబర్ 15 ప్రభాతవార్త*

తెలంగాణ అల్ హమాలీ వర ్కర్స యూనియన్ జిల్లా అధ్యక్షుడుగా మిర్యాలగూడ పట ్టణానికి చెందిన సిఐటియూ నాయకులు తిరుపతి రాం మూర్తిని ఎన్నుకున్నారు. మంగళవారం తిప ్పర్తిలో జరిగిన అ సంఘం జిల్లా మహాసభలో రాంమూర్తిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాంమూర్తి పట్టణ సిఐటియు కనీ ్వనర్‌గా పనిచేసు ్తన్నారు. నూతనంగా అల్ హమాలి వర ్కర్స యూనియన్ జిలా ్ల అధ ్యక్షుడిగా ఎన్నికయ్యారు. అనంతరం అయన మాట్లాడుతూ హమాలి వర ్కర్ల సమస్యల పరిషా ్కరం కోసం రాజీలేని పోరాటం చేస్తానన్నారు. అయన నియామకం పట్ల హమాలి వర ్కర్లు హర్షం వ్యక్తం చేశారు.

## సూపర్‌స్టార్ కృష్ణ మృతి పట్ల సంతాపం

*నార్కట్‌పల్లి, నవంబర్ 15 ప్రభాతవార్త*

ఆస్పత్రిలో చికిత్స పొందుతూ అకాల మరణం చెందిన సూపర్‌స్టార్ కృష్ణ మృతి పట్ల అక్కెనపల్లి మాజి ఎంపిటిసి జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమ్ముయాదయ్య తమ సంతాపాన్ని వ్యక్తం

# హమాలి కూలీ రేట్లు పెంచాలి

*భువనగిరి, నవంబర్ 15 ప్రభాతవార్త :*



పెరుగుతున్న ధరలకు అనుగుణంగా హమాలి కూలీ రేట్లు పెంచాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి.ఇమ్రాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం కొత్త వ్యవసాయ మార్కెట్‌లో హమాలీ కార్మికుల సమావేశం అధ్యక్షులు వల్దాస్ నర్సింహ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కెట్ యార్డులో పనిచేస్తున్న హమాలి కార్మికులకు గత ఐదు సంవత్సరాల నుండి కూలీ రేట్లు పెంచలేదని పెరుగుతున్న ధరలతో పోల్చుకుంటే ప్రస్తుతం ఇస్తున్న కూలీ ఏమాత్రం సరిపోవడంలేదని, వెంటనే కూలీ రేట్లు పెంచాలని, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, 60 సంవత్సరాలు నిండిన ప్రతీ కార్మికునికి రూ.5000 పెన్షన్ సౌకర్యం కల్పించాలన్నారు. ఈ నెల 27,28,29 తేదిల్లో యాదగిరిగుట్టలో ఏఐటియుసి రాష్ట్ర మూడవ సభలు జరుగుతున్నాయని మొదటి రోజు బారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి జి.వెంకటేశ్, జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, వల్దాస్ నర్సింహ, పులిపాక మల్లయ్య, పాముల సోమయ్య, భూషపాక జగన్, అందె మల్లేశ్, అందె కృష్ణ, రాజు, శ్రీను, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవం

*భువనగిరి, నవంబర్ 15 ప్రభాతవార్త :*



యాదాద్రి భువనగిరి జిల్లా రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయంలో అమ్మవారి కళ్యాణ మహోత్సవం మంగళవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జెడ్పిచైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, టిఆర్ఎస్ నాయకులు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి, టిపిసిసి మెంబర్ తంగళ్లపల్లి రవికుమార్ పాల్గొని అమ్మవారిని ధర్శించుకున్నారు. ఈ సందర్భంగా మాజి ఎంపిపి తోటకూరి వెంకటేశ్ యాదవ్ మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం కార్తీక మాసంలో అమ్మవారి కళ్యాణ మహోత్సం అంత్యంత వైభవంగా జరుపుతామని, భక్తులు కూడా అధిక సంఖ్యలో పాల్గొన్నారన్నారు. ఈ కార్యక్రమంలో నరముల శ్రీనివాస్ యాదవ్, డొప్ప వెంకటేశ్, యాట కుమార్, వడిచర్ల సాయి యాదవ్, వడిచర్ల శరత్, మహేష్ నాయక్, మేకల బాను యాదవ్, కుతాడి సురేష్, వల్లపు విజయ్, కట్కూరి నరేష్, గండెబోయిన బాల్‌రాజ్ యాదవ్, ఎండి.ఖలీల్, గంగాదేవి వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

# రెండవ రోజు కొనసాగిన గ్రంథాలయ వారోత్సవాలు

*భువనగిరి, నవంబర్ 15 ప్రభాతవార్త :*



55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా మంగళవారం జిల్లా కేంద్ర గ్రంథా లయంలో పుస్తక ప్రధర్శణ ఏర్పాటు చేశారు. ఈ సంద ర్భంగా ముఖ్య అతిథిగా జిల్లా అడీషనల్ కలెక్టర్ దీపక్ తివారి హాజరై పుస్తక ప్రధర్శణను ప్రారం భించారు. అనంతరం జరిగిన సమావేశంలో అడీషనల్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ గ్రంథాలయంలో సభ్యత్వం కలిగి ఉండాలని, గ్రంథాలయంలోని కాంపిటీషన్ పుస్తకాలు ఉపయోగించుకుని సివిల్ సర్వీస్ గ్రూపులకు సంబందించిన ఉద్యోగుల పొందవచ్చాన్నారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థల అధ్యక్షులు జడల అమరేందర్ గౌడ్ అధ్యక్షతన కలెక్టర్ ఆఫీస్ ఏఓ నాగేశ్వరాచారి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఎం.సుదీర్, జెఏసి కాచరాజు జయప్రకాష్‌రావు, జంపాల అంజయ్య, లావణ్య, మాటూరి బాలేశ్వర్, లైబ్రేరియన్ టి.మదుసూదన్‌రెడ్డి, రుకోదర్, టివై స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ సాగులో తక్కువ ఖర్చుతో అధిక ఆదాయం

*భువనగిరి, నవంబర్ 15 ప్రభాతవార్త :*

ఆయిల్ ఫామ్ సాగు తక్కువ ఖర్చుతో అధిక ఆదాయం పొందవచ్చునని జిల్లా ఉద్యావన అధికారి అన్నపూర్ణ తెలిపారు. ఉదా ్యవన పంటల్లో ఆయిల్ ఫామ్ పంట చాలా ముఖ్యమైన పంట అని ఈ పంట ద్వారా రైతులకు ఆదాయం ఎక్కువేనని ఆయిల్ ఫామ్ సాగుకు అనువైన పరిస్థితులు మన జిల్లాలో ఉన్నాయని, ఆయిల్ ఫామ్ పంటకు నెలకు 150 మిల్లీ మీటర్లు లేదా సంవత్సరానికి 1800 నుండి 3000 మిల్లీ మీటర్ల సమముగా విస్తరించిన వర్షాపాతం అవసరమని మన దేశంలో ఆయిల్ ఫామ్ సాగును గుర్తించిన ప్రాంతాల్లో చాలినంత వర్షాపాతం లేనందున సాగు నీటితో సిఫారసు చేసిన యాజమాన్య పద్ధతులు పాటించి ఈ పంటను పండించవచ్చన్నారు. ఏ కాలంలోనైనా ఈ మొక్కలను నాటుకోవచ్చని మొక్కలు నాటేప్పుడు 9మి 9మి 9మి త్రికోణపు పద్ధతి దూరంతో హెక్టా రుకు 143 లేక 57 మొక్కలు వచ్చేటట్లు నాటుకోవాలని



మొక్కలను 60 సె.మి పొడవు, 60 సె.మి వెడల్పు, 60 సె.మి లోతు గుంతలు నాటుకోవాలన్నారు. ఈ ఆయిల్ ఫామ్ తోటల్లో మొక్కజొన్న, అరటి, పొదుతిరుగుడు, మినప, పసుపు, పూలు, పెసర్లు, మినిములు, అల సందలు, నువ్వులు, వేరుశనగ మరియు కూరగాయలు అంతర్ పంటగా వేసు కోవచ్చన్నారు. ఆయిల్ ఫామ్ మొక్కలు హెక్టా రుకు 15 మొక్కలకు గాను ఒక్కొక్క మొక్కకు రూ.193 చొప్పున రూ.29 వేలు రాయితీ ఇవ్వ బడుతుందని, ఒక్కొక్క మొక్కకు రైతు వాటా రూ.20 చొప్పున డిహెచ్ఎస్ఓ యాదాద్రి పేరు మీద డిడి చెల్లించాలన్నారు. తోటల నిర్వహణకు మొదట నాలుగు సంవత్సరాలకు గాను హెక్టారుకు రూ.5250, సంవత్సరానికి చొప్పున రాయితీ కలదని, అంతర పంటల సాగుకై మొదటి సంవత్సరానికి గాను రూ.5250 రాయితీ ఉంటుందని, బిందు సేద్యంపై ఎస్సి, ఎస్టి రైతు లకు 100 శాతం సన్నకారు , చిన్నకారు రైతుల కు 90 శాతం, ఇతర రైతులకు 80 శాతం రాయితీ ఉంటుందని ఆసక్తిగా ఉన్న రైతులు టిఎస్ ఆయిఫ్‌ఫీడ్ సిబ్బందిని సంప్రదించాలన్నారు.

# పేదల సమస్యల పరిష్కారంలో పాలకులు విఫలం

*మోత్కూర్, నవంబర్ 15 ప్రభాతవార్త :*

గ్రామాల్లో పెదల సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర పాలకవర్గాలు విఫలమయ్యాయని సిపిఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు విమర్శించారు. మంగళవారం పాలడుగు గ్రామంలో చింతకింది సోమరాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలో ఉన్న పాలకవర్గాలు ప్రజల మౌళిక సమస్యలు పరిష్కరించకపోగా పెట్టుబడిదారి వర్గాల సాంమ్రాజ్యవాద సేవలో మునిగి తేలుతున్నారని గత ఎన్నికల్లో ఇచ్చిన హామిలను బిజెపి సర్కార్ మరిచి మతాల మద్యన, కులాల మద్యన విద్యేశాన్ని రెచ్చగొడుతున్నాయన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు డబుల్ బెడ్‌రూం ఇండ్లు, రైతు రుణమాఫి, నిరుద్యోగ బృతిలాంటి అనేక హామీలను ఇచ్చి నాలుగు సంవత్సరాలు పూర్తికావొస్తున్నా అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం



పార్టీ గ్రామశాఖ కార్యదర్శి పిట్టల చంద్రయ్య, సిపిఎం నాయకులు దడపల్లి ప్రభాకర్, కొంపల్లి ముత్తమ్మ, వడ్డెపల్లి లక్ష్మణ్, యాదగిరి, కొంపల్లి గంగయ్య, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఫోటోను కరెన్సీ నోట్లపై ముద్రించాలి

*భువనగిరి, నవంబర్ 15 ప్రభాతవార్త :*

మన దేశం భారత రాజ్యంగం ప్రకారం నడుస్తున్నా బాబాసాహెబ్ అంబేద్కర్ ఫోటోను కరెన్సీ నోట్లపై ముద్రించకపోవడం విచారకరమని కురుమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కాదూరి అచ్చయ్య పేర్కొన్నారు. మంగళవారం ఉగ్గ కళాకారుల బృందం డోలు వాయిద్యాలతో ఊరేగింపు జరిపారు. స్థానిక పూలే చౌరస్తా వద్ద మహాత్మా జ్యోతిరావు పూలే, జగ్జీవన్ చౌరస్తాలోని జగ్జీవన్‌రాం విగ్రహానికి, జూనియర్ కళాశాల ఆవరణలో ఉన్న స్వామి వివేకానంద విగ్రహాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి 100వ వారం జ్ఞానమాల సమర్పించారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట ఎంపిపి చీర శ్రీశైలం, భువనగిరి జెడ్పిటిసి సుబ్బూరు బీరుమల్లయ్య, ఎంపిపి నరాల నిర్మల వెంకటస్వామి, కొడారి




వెంకటేశ్, బట్టు రాంచంద్రయ్య, బానోతు బాస్కర్ నాయక్, రావుల రాజు, బండారు శశశంకర్, బర్రె సుదర్శన్, కంచనపల్లి నర్సింగ్‌రావు పాల్గొన్నారు.

# యుపిఎస్ నెం.2లో బాలల దినోత్సవం

*భువనగిరి, నవంబర్ 15 ప్రభాతవార్త :*



పట్టణంలోని గాంధినగర్‌లో యుపిఎస్ నెం.2 పాఠశాలలో పిల్లలకు బాలల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వివిద రకాల ఆటల పోటీలకు బాలల హక్కుల పరిరక్షణ వేధిక ఆద్వర్యంలో బహుమతులు ఇచ్చారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా సిడబ్ల్యూసి సభ్యులు ఎర్ర శివరాజ్ మాటాడారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీధర్ అధ్యక్షతన కొనగల మల్లేశం, కాచరాజు జయప్రకాష్ రావు, బొక్క రాంబాయి, జంపాల అంజయ్య, బాలేశ్వర్, ఆవుల వినోద్‌కుమార్, ఉపాద్యాయిని వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# చీమలకొండూర్‌లో ఉచిత వైద్య శిభిరం

*భువనగిరి, నవంబర్ 15 ప్రభాతవార్త :*



మండలంలోని చీమలకొండూర్ గ్రామంలో సర్పంచ్ జిలుగు కవిత సతీష్ పవన్ ఆద్వర్యంలో నారాయణ మల్లారెడ్డి హాస్పిటల్‌చే ఉచిత వైద్య శిభిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సతీష్ పవన్ మాటాడుతూ వైద్య క్యాంపులో రక్తరీక్షలు మదుమేహ వ్యాది పరీక్షలు, గుండె, కిడ్నీలకు సంబందించిన పరీక్షలు నిర్వహించారు. ఈ కార ్యక్రమంలో హాస్పిటల్ వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# పోడు భూముల రైతుల సర్వేను వేగవంతం చేయాలి

## - కొర్ర శంకర్‌నాయక్

*తిరుమలగిరి సాగర్, నవంబరు 15, ప్రభాతవార్త:*

దరఖాస్తు చేసుకున్న పోడు భూముల రైతుల సర్వేను వేగవంతం చేయాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి కొర్ర శంకర్‌నాయక్ అన్నారు. మంగళవారం తిరుమలగిరి సాగర్ మండలంలోని చెకోలంతండా, పిల్లిగుండ్లతండా గ్రామ రైతులతో సర్వే వివరాలను అయన అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అటవీ హక్కుల చట్టం ప్రకారం గిరిజనులు కాస్తూ కబ్జాలో ఉన్న భూములకు దరఖాస్తు చేసుకున్న ప్రతి రైతుకు సర్వే వెంటనే నిర్వహించి అకుపత్రాలు ఇవ్వాలని పేర్కొన్నారు. ఇదే సమయంలో గ్రామాల్లో వస్తున్న సమస్యలను 2005 సంవత్సరానికి 18 స ంవత్సరాలు ఉండాలనే నిబంధన సరికాదన్నారు. పేద గిరిజనుల పేరున 4 ఎకరాల భూమి ఉంటే 2 ఎకరాలు అర్‌వోఎఫ్‌అర్ పట్టా ఉన్న రైతులు, రెవెన్యూ భూములు భూమిలో ఉన్న రైతులకు పోడు సర్వే చేయడం లేదన్నారు. తద్వారా చాలా మంది రైతులు భూమి ఉన్న హక్కు పత్రాలు రాక అన్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో తెలంగాణ



గిరిజన సంఘం జిల్లా కమిటీ సభ్యులు ప్రభావత సరేష్, ఎఫ్‌అర్‌సీ కమిటీ చైర్మన్ బాలునాయక్, నాగేశ్వర్‌రావు, శంకర్, బాబురావు, హరి తదితరులు ఉన్నారు.

## ఎన్‌ఎస్‌ఎల్ అన్నపూర్ణ ఎంపి 7373తో అధిక దిగుబడి

*నేరేడుచర్లరూరల్ నవంబర్ 15 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మండలం పెంచికల్‌దిన్న గ్రామంలో నూజివీడు సీడ్స్ కంపెనీ ఆధ్వర్యంలో రైతు గజగంటి శ్రీను ఎన్‌ఎస్‌ఎల్ అన్నపూర్ణ 7373 వరి విత్తనంతో సాగు చేసిన పంట పొలాన్ని సుమారు 200 మంది రైతులతో శా స్త్రవేత్తలతో సందర్శించారు. ఈ సందర్భంగా నూజివీడు సీడ్స్ జనరల్ మేనేజర్ ఎన్.శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎన్‌ఎస్‌ఎల్, అన్నపూర్ణ ఎంపి 7373 ఇతర వంగడాలకంటే కంకి పొడవుగా ఉండి గింజలు అధిక సంఖ్యలో ఉండటం వలన అధిక దిగుబడి వస్తుందని, పిలకలు ధృఢంగా అధికంగా ఉండటం వలన గాలికి పడిపోదని, తెగుళ్ల సోకవని, దోమకాటుకు తట్టుకొని కూలీల ఖర్చు చాలా తగ్గుతుందని పేర్కొన్నారు. ఈ విత్తనంతో తకు ్కవ ఖరు ్చతో రైతులు అధిక దిగుబడి సాధించవచ ్చని సూచించారు. ఈ కార్య క్రమంలో కెవికె శాస్త్రవేత్త లవకుమార్, శాస్త్రవేత్తలు డి.నరేష్, డి.ఆదర్శ, జిఎం ఎం.శ్రీనివాస్, ఆర్‌ఎం శ్రీరాములు, మారె ్కటింగ్ మేనేజర్ బి.శ్రీనివాస్, ఏజిఎం రాము, ఏఎం ఎ.ఫృద్వి తదితరులు పాల్గొన్నారు.



## పోటీ పరీక్షల పుస్తకాలను సద్వినియోగం చేసుకోవాలి

*నేరేడుచర్లటౌన్ నవంబర్ 15 ప్రభాతవార్త*



గ్రంథాలయంలో నిరుద్యోగ విద్యార్థుల కోసం ఉద్యోగార్థుల కొరకు అందు బాటులో ఉంచిన పోటీ పరీక్షల పుస్తకాలను సద్వినియోగం చేసుకోవాలని గ్రంథాలయ అభివృద్ధి కమిటి చైర్మన్ గుర్రం మార్కండేయ, గ్రంథాలయ అధికారి లలితాదేవిలు అన్నారు. గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా మంగళ వారం నేరేడుచర్ల శాఖ గ్రంథాలయంలోపుస్తక ప్రదర్శనను ప్రారంభించిన సందర్భంగా మాట్లాడుతూ గ్రంథాలయంలో అందు బాటులోఉన్న పుస్తకాలతో జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని కోరారు. ఈ కార్య క్రమంలో గ్రంథాలయ అభివృద్ధి కమిటి కార్యదర్శి నక్క గిరిబాబు, కార్యవర్గ సభ్యులు షేక్ బషీర్, పిల్లలమర్రి పుల్లారావు, కాల నాగయ్య, గ్రంథాలయ సిబ్బంది హుస్సేన్, గురుకుల లైబ్రేరియన్ సోమయ ్య, నస్రం ఓంప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాన మంత్రి ఎంప్లాయ్‌మెంట్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

*మఠంపల్లి నవంబర్ 15 ప్రభాతవార్త*

ప్రధాన మంత్రి ఎంప్లాయ్‌మెంట్ జనరేషన్ ప్రోగ్రామ్ పథకం ద్వారా సబ్సిడితో రుణం పొందే అవకాశం ఉందని దీనిని యువకులు సద్వినియోగం చేసుకోవాలని పశువైద్య, మరియు పశు సంవర్ధకశాఖ వారు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా పశువైద్యాధికారి శంకర్ మాట్లాడుతూ ప్రధానమంత్రి ఎంప్లాయ్‌మెంట్ జనరేషన్‌ప్రోగ్రామ్ పథకం ద్వారా రూ.25 లక్షల వరకు రుణం పొందే అవకాశం ఉంటుందని, 15.35 శాతం ఈ రుణంలో సబ్సిడి ఉంటుందని ఆయన తెలిపారు. ఈ పథకం దా ్వరా రుణం పొందాలంటే అర్హత, విధి విధానాలు, పూర్తి వివరాల కోసం ఈనెల 16న జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో ఉదయం 10 గంటలకు అవగాహన కార్యక్రమం నిర్వహించబడుతుందని, ఆసక్తి గల వారు హాజరు కావాలని ఆయన కోరారు.

## ఘనంగా నరసింహుని నిత్య కళ్యాణం

*మఠంపల్లి నవంబర్ 15 ప్రభాతవార్త*



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలోని స్వామివారికి నిత్య కళ్యాణం మంగళవారం కన్ను ల పండువగా జరిగింది. ఈ సందర్భంగా ఉదయం ఆలయంలో ప్రత్యేక పూజలు, అర్చనలు జరిగాయి. అనంత రం స్వామివారి నిత్య కళ్యాణాన్ని అర్చకులు శాస్రోక్తంగా నిర్వ హించారు. కళా ్యణాన్ని తిలకించేందుకు వివిధ ప్రాం తాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై కళ్యాణాన్ని తిలకించి స్వామి వారిని దర్శించు కున్నారు. ఈ కార్యక్ర మంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెనూ ్నరు విజయ్ కుమార్, మట్టపల్లిరావు, ఈవో సిరికొండ నవీన్, అర్చకులు కృష్ణ మాచార్యులు, పద్మనాభాచారు ్యలు, లక్ష్మినర్సి ంహమూర్తి, ఆంజనేయ చార్యులు తదితరులు పాల్గొన్నారు.

## వైద్య విద్యార్థికి ఆర్థిక సహాయం అందజేస్తున్న నేనావత్ కిషన్‌నాయక్

*చింతపల్లి నవంబర్ 15 ప్రభాతవార్త*

దేవరకొండ నియోజకవర్గంలోని పిఏ.పల్లి మండలపరిధిలోని అంగడిపేట గ్రామానికి చెందిన గండు స్వరాజ్ అనేనిరుపేద విద్యార్థి ఎంబిబిఎస్‌లో సీటు సాధించాడు. దీంతో తన ఆర్థిక పరిస్థితి బాగా లేకపోవడం, పైచదువులుచదివించేందుకు తండ్రి కూడా లేకపోవడంతో ఏం చేయాలో దిక్కు తోచని స్థితిలో నిరాశకు లోనయ్యాడు. ఈ విషయం తెలుసుకున్న ఆప ద్బాంధవుడు, అఖిల భారత ఆదివాసీ కోఆర్డినేటర్, పిసిసి మెంబర్ నేనావత్ కిషన్‌నాయక్ 5 సంవత్సరాల పాటు ఎంబిబిఎస్ చదువుకు కావల సిన ఖర్చులు తానే భరిస్తానని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా మొదటి సంవత్సరానికి గాను రూ.25 వేల చెక్కును హైద్రాబాద్‌లోని తన నివా సంలో మంగళవారం అందించడం జరిగింది. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు నేనావత్ కిషన్‌నాయక్‌కు ప్రత్యేక కృతజ్ఞ తలు తెలియజేశారు. ఈ కార్య క్రమంలో వీరి వెంట కున్‌రెడ్డి రాజశేఖర్‌రెడ్డి, మద్దిమడుగు నెల్సన్, గండు దయాకర్, తాళ్ల విష్ణు, రమావత్ భిక్షం, తిరుమలరెడ్డి తదితరులున్నారు.

## అక్రమంగా తరలిస్తున్న ఆవులు పట్టివేత

*చింతపల్లి నవంబర్ 15 ప్రభాతవార్త*



చింతపల్లి మండలంలోని మల్లేపల్లి నుండి హైద్రాబాద్‌వైపు టిఎస్ 12 యుడి 3071 నెంబర్ గల డిసిఎం వా ్యన్‌లో మల్లేపల్లి నుండి హైద్రాబాద్ వైపు 36 ఆవులు, 21 కోడెదూడలు అ క్రమంగా కబేళాకు తరలిస్తుండగా సమాచారం అందుకున్న చింతపల్లి పోలీసులు చింతపలి ్ల మండల పరిధిలోని వెంకటంపేట గేట్ దగ్గర డిసిఎం తనిఖీ చేయగా ఎలాంటి సమాచారం లేకుండా పశువులను తరలిస్తుండటంతో సంబంధిత బ్రోకర్లపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు హై ద్రాబాద్‌లోని జియాగూడ గోశాలకు తరలించి కేసు నమోదు చేశారు. ఈ పశువులను హనుమాన్ జంక్షన్, విజయవాడ నుండి హైద్రాబాద్ కళేబాకు తరలిస్తున్నట్లు సమాచారం తెలుసుకున్నారు. పశువుల వాహనంపై, బ్రోకర్లపై చింతపలి ్ల ఎస్‌ఐ రమేష్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం

*చింతపల్లి నవంబర్ 15 ప్రభాతవార్త*



కొండమల్లేపల్లి పట్టణానికి చెందిన పగిడిమర్రి పద్మ తండ్రి సిద్ధయ ్యచారి గత కొన్నిరోజులుగా క్యాన్సర్ వ్యాధితోబాదపడుతూ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న అఖిల భారత ఆదివాసీ కోఆరి ్డనేటర్ నేనావత్ కిషన్‌నాయక్ వెంటనే స్పందించి ఆస్పత్రికి వెళ్లి ఖర్చుల నిమిత్తం ఆ కుటుంబానికి రూ.20 వేలను కుమార్తె పద్మకు అందించారు. వీరందించిన దాతృత్వంతో ఆ కుటంబ సభ ్యులు కిషన్‌నాయక్‌కు కృతజ్ఞతలుతెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎం.నెల్సన్, జి.దయాకర్, టి.విష్ణు, రమావత్ భిక్ష ం, మహోనియా ఆస్పత్రి డైరెక్టర్ తిరుమలరెడ్డి, సంతోష్‌కుమార్ తదితరులున్నారు.

## సూపర్‌స్టార్ కృష్ణ మరణం సినీ, కళారంగానికి తీరనిలోటు

*నేరేడుచర్లటౌన్ నవంబర్ 15 ప్రభాతవార్త*

సూపర్‌స్టార్ కృష్ణ అకాల మరణం సినీ రంగానికి, కళారంగానికి తీరని లోటని తెలంగాణ ప్రజా నాట్యమండలి ఉమ్మడి నల్లగొండ జిల్లా మాజీ అధ్యక్షుడు ధూళిపాళ ధనుంజయనాయుడు మంగళవారం అన్నారు. 355 చిత్రాలలో కథానాయకుడిగా నటించడం ప్రపంచ రికార్డు అనా ్నరు. సినీ నటుడిగా, నిర్మాతగా, దర్శకుడిగా, స్టూడియో అధినేతగా తెలుగు చలనచిత్ర పరిశ్రమకు ఎన్నో సేవలు అందించారని, అనేక మంది నూతన కళాకారులను, టెక్నిషియన్లను ప్రోత్సహించారని, కలర్ సినిమా స్కోప్, 70 ఎం.ఎం. స్టీరియో ఫోన్ సౌండ్‌లాంటి అనేక ప్రయోగా లు చేసి విజయం సాధించారని పేర్కొన్నారు.

## బిసి కులగణనపై స్పష్టత ఇవ్వాలి

*నేరేడుచర్లటౌన్ నవంబర్ 15 ప్రభాతవార్త*

కేంద్ర ప్రభుత్వం బిసి కులగణనపై స ్పష్టత ఇవ్వాలని బిసి సంక్షేమ సంఘం నేరేడుచర్ల మండల అధ్యక్షుడు బొడ్డుపల్లి సుందరయ్య డిమాండ్ చేశారు. మంగళవారం నేరేడుచర్లలో జరిగిన బిసి సంక్షేమసంఘం సమా వేశంలోఆయన మాట్లాడుతూ దేశంలో బిసి కులగణన తక్షణమే అమలు చేస్తామని, 8 ఏళ్ల మోడీ పాలనలో విస్మరించడం సిగ్గుచేటన్నారు. దేశ జనాభాలో 53 శాతం ఉన్న బిసిలకు దామాషా ప్రాతిపదికన రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇస్తున్న అన్నిరకాల నామి నేటెడ్ పోస్టులలో బిసిలకు 50 శాతం అవకాశంకల్పించాలని కోరారు. ఈ సమావేశంలో బిసి సంక్షేమ సంఘం నాయకులు సీతారాములు, చిలకరాజు శ్రీను, పంగ బుచ్చిబాబు, మాగంటి జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## టీఎస్ యుటిఎఫ్ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

*తుంగతుర్తి, నవంబర్ 15, ప్రభాతవార్త*

నేరేడుచర్ల వేదికగా ఈనెల 20, 21వ తేదీలలో జరగనున్న తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యుటిఎఫ్) సూర్యాపేట జిల్లా కమిటీ 4వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని టీఎస్ యుటిఎఫ్ తుంగతుర్తి మండల అధ్యక్షుడు మల్లెపాక రవీందర్ పిలుపు నిచ్చారు. ఈ మేరకు జిల్లామహాసభల పోస్టర్,కరపత్రాలను టీఎస్ యుటిఎఫ్ తుంగతుర్తి మండల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం మండల వనరుల కేంద్రంలో అవిష్కరించారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మల్లెపాక రవీందర్ మాట్లాడుతూ, బదిలీలు, పదొన్న తుల షెడ్యూలును వెంటనే విడుదలచేయాలని, జీఓ317 కారణంగా స్థానికతకోల్పోయిన టీచర్లకున్యాయం చేసి 13జిల్లాల భార్య,భర్తల బదిలీలకు అనుమతివ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. నేషనల్ పెన్షన్ స్కీంలో జమ అయిన ఉద్యోగుల డబ్బులు వెనక్కి ఇవ్వబోమన్న కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ వ్యాఖ్యలను ఈ సందర్భంగా ఖండిస్తూ



ఇట్టి మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నన్నెబొయిన సోంబాబు, జిల్లా కార్యదర్శి వెలుగు రమేష్, గుండగాని రమేష్, జోగునూరి దేవరాజ్,అంతటి శ్రీనివాస్, భీవనపల్లి శ్రీనివాస్, పాలకుర్తి యల్లయ్య ,రావిరాల నగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## జాలలో గ్రామసభ

*రాజాపేట, నవంబర్ 15,*



ప్రభాతవార్త రాజాపేట మండలం జాల గ్రామపంచాయతీ పరిధిలో ఉపాధి హామీ నిధుల నుండి సంవత్సరం పనులను కొరకు గ్రామసభను మంగళవారం ఏర్పాటు చేశారు. ఇట్టి సమావేశంలో స్థానిక సర్పంచ్ మధుసూదన్ రెడ్డి పంచాయతీ కార్యదర్శి టెక్నికల్ అసిస్టెంట్ ఫీల్డ్ అసిస్టెంట్ గ్రామ పాలకవర్గ సభ్యులు కో-ఆపరేటివ్ డైరెక్టర్ వివిధ శాఖల గ్రామస్థాయి అధికారులు పాల్గొన్నారు పనులను ప్రయోజకరమైన పనుల కోసం వాడుకోవాలని రైతులను కోరినారు. అదేవిధంగా గ్రామ అభివృద్ధి కోసం కూడా ఉపయోగించుకోవాలని కోరారు.

## గో సంపదను ప్రతి ఒక్కరు కాపాడుకోవాలి

*తుంగతుర్తి, నవంబర్ 15, ప్రభాతవార్త*

గో సంపదను ప్రతి ఒక్కరు కాపాడుకోవాలని, గోవులను సంరక్షిస్తేనే భవిష్యత్‌లో రైతుల మనుగడ సాధ్యమవుతుంద తెలంగాణ గోశాల ఫెడరేషన్ గౌరవ అధ్యక్షుడు మహేశ్ అగర్వాల్ అన్నారు. మండల పరిధిలోని గుట్ట కింది తండా లో వీరభద్ర గోశాల ఆధ్వర్యంలో మంగళవారం పదిమంది రైతులకు ఉచితంగా 20 లేగదూడెలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సేంద్రియ వ్యవసాయం వల్ల ఆరోగ్యకర సమాజం తయారవుతుందన్నారు. పుట్టిన ప్రతి వ్యక్తి గోవులను రక్షిస్తూ గో ఆధారిత వ్యవసాయం చేసినప్పుడే లాభదాయకమైన, స్వచ్ఛమైన పంటలను పండించుకోవచ్చని అన్నారు. పశువులకు వచ్చే లంపి వైరస్ సోకినట్లయితే రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని అన్నారు ఒకవేళ అలాంటి వైరస్ చూపినట్లయితే ఫెడరేషన్ సంప్రదించితే ఆయుర్వేదిక్ మెడిసిన్ ను సప్లై చేస్తామన్నారు. అనంతరం గ్రామంలో గోశాల సభ్యత్వ నమోదు



నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గోశాల ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు గాడి పెల్లి రాజేశ్వరరావు. వీరభద్ర గోశాల ఆర్గనైజర్ కిరణ్, నవీన్, రంగారావు, కిషన్, పవన్, గ్రామ ఉపసర్పంచ్ గుగులోతు రామోజీ, గ్రామస్తులు లచ్చిరాం, జైత్యా, నెహ్రూ, నరసయ్య, యాకయ్య, రావోజి, బాలాజీ, లక్ష్మణ్, అము తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టిసి ఉద్యోగులకు ఆరోగ్య పరిక్షలు నిర్వహించిన సంస్థ వైద్యులు

*సూర్యాపేట, నవంబర్ 15,*



ప్రభాతవార్త ఆర్టీసిలో పనిచేస్తున్న ఉద్యోగులకు ఆర్టిసి తార్నాక ఆసుపత్రి వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో మంగళవారం సూర్యాపేట డిపో వద్ద వైద్య పరిక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులకు రక్త పరిక్షలు, బిపి, ఇసిజితో పాటు, కంటి పరిక్షలు, మరియు 16 రకాల వైద్య పరిక్షలు నిర్వహించారు. అనంతరం యోగ గురువు మధు గురూజి ఆధ్వర్యంలో యోగపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజనల్ మేనేజర్ జిసి కేశవులు మాట్లాడుతూ ఆర్టిసి ఎండి సజ్జనార్ ఆదేశాల మేరకు ఆర్టిసి తార్నాక ఆసుపత్రి, నల్గొండ డిస్పెన్సరీ ఆధ్వర్యంలో ఉద్యోగులకు వైద్య పరిక్షలు నిర్వహించినట్లు చెప్పారు. అవసరమైన వారికి చికిత్స అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట డిపో మేనేజర్ శివశంకర్, వైద్యలు డాక్టర్ దిగంబర్, డాక్టర్ రాజు, అసిస్టెంట్ మేనేజర్ వెంకటమ, ఇస్రత్ , సంస్థ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## హమాలీలకు భద్రతతో కూడిన సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి

*రాజాపేట, నవంబర్ 15,*

ప్రభాతవార్త దేశంలో లక్షలాది మంది హమాలీ కార్మికులు హమాలీ వృత్తిపై ఆధారపడి,నిత్యం ప్రజా అవసరాలకు సంబందించిన నిత్యవసర వస్తువులు, కూరగాయలు, పండ్లు, ఆహారపదార్థాలు, అన్ని రకాల వస్తువులను ఎగుమతి దిగుమతుల ద్వారా అందుబాటులో ఉంచుతున్నప్పటికీ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు హమాలీలకు నేటికీ ఎలాంటి చట్టబద్ధ సౌకర్యాలు కల్పించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం, పాలకులకు హమాలీల పట్ల ఉన్న కటిన వైఖరిని తెలియజేస్తుందని ఐఎఫ్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.జనార్ధన్, తెలంగాణ ప్రగతిశీల హమాలీ ఖీ మిల్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి రేగు శ్రీశైలం లు అన్నారు. మంగళవారం రాజాపేట మండల తహశీల్దార్ కార్యాలయం ముందు అమాలి ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జనార్ధన్, శ్రీశైలంలు మాట్లాడుతూ పాలకులు ప్రజలు, కార్మికుల నుండి ఓట్లను పొందడమే తప్ప అధికారంలో




పోయిన తర్వాత వారి బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా హమాలీ కార్మికులకు భద్రతతో కూడిన ప్రత్యేక సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని, అలాగే ప్రభుత్వమే గుర్తింపు కార్డులు, ఇండ్ల స్థలాలు, డబల్ బెడ్ రూమ్ లను నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మ బాలరాజు,బైకని బిక్షపతి, బచ్చల నరసింహులు, కాకర్ల మల్లేష్, మేక ఉపేందర్, కొలిపాక బాలయ్య, రంగా కనకయ్య, దింతి సురేష్, గజం కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు. డిప్యూటీ తహసిల్దార్‌కు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు.

## ప్రజా సేవా సమితి సాయం

*రాజపేట, నవంబర్ 15, ప్రభాతవార్త*

రాజాపేట మండలం చెల్లూరు గ్రామంలో ప్రజా సేవా సమితి సభ్యులు మరణించిన నంగునూరు మురళి కుటుంబాన్ని పరామర్శించి వారికి అన్ని విధాల అండగా ఉంటామని హామీ 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సమితి సభ్యులు పోతరాజుశేఖర్ మాట్లాడుతూ, నంగునూరు మురళి చనిపోవడం చాలా బాధాకరం, త్వరలో గ్రామంలో హెల్త్ పరమైన సేవలు చేయనున్నట్లు తెలిపారు, ఈ కార్యక్రమంలో సభ్యులు మాటూరి శ్రీనివాస్ గౌడ్, మటూరి బాలరాజు గౌడ్ , దిడ్డిగా రమేష్, బైకని బీరప్ప మీసా శ్రీనివాస్ కొన్ని నర్సిరెడ్డి దిడ్డి సత్యం తిరుమల నరసింహ వడి కరుణాకర్ గణపురం శ్రీకాంత్ ఎండి హుస్సేన్ ఎండి మీరా ,మరియు పెంట రామకృష్ణ, మీస బాల మల్లయ్య ,కోల కనకయ్య దిడ్డి .వెంకటయ్య, గుమ్ముల .నాగులు, వల్లూరి స్వామి, మరియు గ్రామస్తులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## ఆర్టీసీని ఆదరిస్తే యాదగిరిగుట్టకు మరో బస్ సర్వీస్ ఏర్పాటు

*రాజపేట , నవంబర్ 15,*

ప్రభాతవార్త సిద్దిపేట డిపో నుండి రాజపేట మీదుగా యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రానికి నడుస్తున్న ఆర్టీసీ బస్సు ను పూర్తిగా సద్వినియోగం చేసుకొని ఆదరించాలని ప్రజల ఆధారాలను బట్టి త్వరలో మరో బస్సు ను కూడా కొనసాగించినట్లు సిద్దిపేట డిపో మేనేజర్ కిషన్ రావు హామీ ఇచ్చారు. యాదాద్రి బువనగిరి జిల్లా రాజపేట మండల జర్నలిస్ట్ అసోసియేషన్ సభ్యులు అధ్యక్షులు రమేష్ ఆధ్వర్యంలో సిద్దిపేట డిపో మేనేజర్ టి కిషన్ రావు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి శ్రీ యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామి ప్రసాదాన్ని అందజేసి శాలువాతో సత్కరించారు. రాజపేట జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు ఉప్పల రమేష్ మాట్లాడుతూ, సిద్దిపేట కొమురవెల్లి రాజపేట యాదగిరిగుట్ట గత ప్రారంభించిన బస్ కొనసాగిస్తున్న సందర్భంగా, యధావిధిగా ఇదే మార్గంలో యాదగిరిగుట్ట ఒక నైట్ హాల్ బస్ సర్వీసును ప్రారంభించాలని, ప్రస్తుతం కొనసాగుతున్న బస్సు ను రఘునాథపురం మీదుగా ఈ బస్ సర్వీస్ ను కొనసాగించాలని వినతిపత్రాన్ని అందజేశారు. సిద్దిపేట డిపో మేనేజర్ కిషన్ రావు సానుకూలంగా స్పందించారు. త్వరలో నూతన బస్‌లు సిద్దిపేట్ డిపోకు రానున్నాయనీ వచ్చిన వెంటనే రూటు పరిశీలించి మరొక అదనపు బస్ సర్వీసులు ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్నామని బియ్యం అన్నారు. ప్రజలు ప్రయాణికులు నాయకులు తమ వంతు వంతు పూర్తి సహాయ సహకారాలు సిద్దిపేట డిపో కు ఎల్లప్పుడూ ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ టి కిషన్ రావు, అసిస్టెంట్ మేనేజర్ అంజమ్మ, బాలకిషన్, తిప్పారం కనకయ్య తదితరులు పాల్గొన్నారు



# చెత్త రహిత పట్టణంగా కోదాడను తీర్చిదిద్దుదాం

**కోదాడ రూరల్, నవంబర్ 15 ప్రభాతవార్త**

పురపాలక సంఘ పరిధిలోని 8వ వార్డు ఉత్తమ్ పద్మావతి నగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన తడి, పొడి చెత్తను వేరుచేసే కేంద్రాన్ని మంగళవారం మున్సిపల్ చైర్‌పర్సన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డిఆర్‌సి పొడి చెత్త సేకరణ కేంద్రం ముఖ్య ఉద్దేశ్యం డంపింగ్ యార్డుకు విలువైన పొడి చెత్త అనగా పేపర్ వేస్ట్, ప్లాస్టిక్, ఇనుప సామాన్లు బీరు బాటిల్, అట్టపెట్టెలను వృధాగా వేయడం వలన డంపింగ్ యార్డులో స్థలాభావం ఏర్పడుతుందన్నారు. రీసైక్లింగ్ చేసి తిరిగి ఉపయోగించుకునే అవకాశం లేకుండా పోతుందన్నారు. పొడి చెత్తను వేరు చేయడం వలన రీసైక్లింగ్‌కు అవకాశం ఉంటుందని తెలిపారు. 15 రోజుల క్రితం ఏర్పాటు చేసిన ఈ కేంద్రం ద్వారా 11 క్వింటాళ్ల అట్టలు, 7 క్వింటాళ్ల ప్లాస్టిక్, 11 క్వింటాళ్ల చెత్త కాగితాలు, 4 క్వింటాళ్ల గ్లాసును రీసైక్లింగ్ యూనిట్ వారికి అమ్మడం వలన రూ. 33,560 ఆదాయం పురపాలకశాఖకు వచ్చిందని తెలిపారు. అంతే కాకుండా పట్టణంలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చే తడి చెత్తతో 90



క్వింటాళ్ల కంపోస్టు ఎరువును తయారు చేస్తున్నారని, ఈ కంపోస్టు ఎరువును హరితహారంలో నాటినటువంటి మొక్కలకు వేయడం జరుగుతుందని, ఇలా ఈ విధంగా తడి, పొడి చెత్తను రీసైక్లింగ్ చేయడం వలన పట్టణంలో ఉత్పత్తి అయ్యే చెత్త 20 శాతం మాత్రమే డంపింగ్ యార్డుకు వెళ్లే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు బాణోతు రమణనాయక్, పెండెం వెంకటేశ్వర్లు, షేక్ మదార్‌సాహెబ్, తిపిరిశెట్టి సుశీల రాజు, దరావత్ కైలా స్వామి నాయక్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# గొల్ల కురుములకు కెసిఆర్ అండ

**నల్లగొండ టౌన్, నవంబర్ 15 ప్రభాతవార్త**

మునుగోడు ఉప ఎన్నికల్లో ఘోర పరాభవం చవి చూసిన బిజెపి అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి గొల్ల కురుమల పట్ల చేస్తున్న అబద్దపు విష ప్రచారాన్ని గొల్ల కురుమలు ఎవరూ నమ్మవద్దని రాష్ట్ర గొర్రెలు, మేకలు అభివృద్ధి సమాఖ్య రాష్ట్ర చైర్మన్ దూదిమెట్ల బాలరాజు యాదవ్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఆర అండ్‌బి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. యాదవుల గొల్ల కురుమల కుటుంబాలు ఆర్థికంగా పరిపుష్టి కావాలని ఉద్దేశ్యంతోనే సిఎం కెసిఆర్ కెసిఆర్ గొర్రెల పంపిణీ పథకాన్ని ప్రవేశపెట్టారని తెలిపారు. ఈ పథకం కింద ఇప్పటి వరకు గొల్ల కురుమలకు 3.94 లక్షల మంది లబ్ధిదారులకు రూ. 5001.53 కోట్లతో రూ. 82.74 లక్షల గొర్రెలను అందజేసినట్లు తెలిపారు. రెండో విడత గొర్రెల పంపిణీలో భాగంగా ఇప్పటి వరకు 3.50 లక్షల మంది లబ్ధిదారులకు 73.50 లక్షల గొర్రెలను పంపిణీ చేయుటకు ప్రభుత్వం సిద్దంగా ఉందన్నారు. దీని కోసం 6125 కోట్లను పంపిణీకి సిద్ధం చేసినట్లు వివరించారు. మునుగోడు ఉప ఎన్నికల్లో టిఆర్‌ఎస్ ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందనే ఉద్దేశ్యంతోనే బిజెపి నాయకులు ఎన్నికల కమీషన్‌కు ఫిర్యాధు చేయడంతోనే లబ్దిదారుల అకౌంట్‌లలో ఉన్న నగదును ఫ్రీజ్ చేశారని తెలిపారు. గొల్ల కురుమలకు ఎవరి ఖాతాలో ఉన్న డబ్బులు వారి ఖాతాలోనే ఉంటాయని, ఎవరూ ఆందోళన చెందవద్దని పేర్కొన్నారు. కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి దురుద్దేశ్యంతోనే గొల్ల కురుమలను రెచ్చగొడుతూ పబ్బం గడుపుకోవడానికి ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. గొల్ల కురుమలను ఆర్థికంగా అభివృద్ది చేసేందుకు టిఆర్‌ఎస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు.



గొల్ల కురుమల ఓట్లను బిజెపి వైపు మార్చుకునేందుకే రాజగోపాల్‌రెడ్డి మునుగోడులో ధర్నా చేశారని విమర్శించారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు గోగుల శ్రీనివాస్ యాదవ్, ఎడ్ల శ్రీనివాస్‌యాదవ్, టిఆర్‌ఎస్ నాయకులు బకరం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# మనవరాలి బర్త్‌డే వేడుకల్లో విషాదం

## ప్రమాదవశాత్తు లిఫ్టులో పడి తాత మృతి

## యాజమాన్యం నిర్లక్ష్యంతోనే సంఘటన

**నల్లగొండ టౌన్, నవంబర్ 15 ప్రభాతవార్త**

తమ మనవరాలి పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొనేందుకు వచ్చి వేడుకలు జరుగక ముందే తాత మృతి చెందిన సంఘటన మంగళవారం జిల్లా కేంద్రంలోని దేవరకొండ రోడ్డులోని లీఫ్ హోటల్‌లో చోటుచేసుకుంది. బంధువులు, నల్లగొండ వన్‌టౌన్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని మాన్యం చల్క ప్రాంతానికి చెందిన కత్తుల అమర్‌సింహ(70), తన మనవరాలి మొదటి పుట్టిన రోజు వేడుకలను దేవరకొండ రోడ్డులోని లీఫ్ హోటల్ మినీ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేశారు. ఈ పుట్టిన రోజు వేడుకలకు గ్రౌండ్ ఫ్లోర్ నుండి ఫస్ట్ ఫ్లోర్ వరకు కాలినడకన మృతుడు లిఫ్టు దగ్గర నిలిచి ఉండిపోయాడు. ఈ సమయంలో లిఫ్టు రెండవ అంతస్తులో ఆగిపోయి ఉంది. ఇదే సమయంలో లిఫ్టు మొదటి అంతస్తులోనే ఉన్నది అనుకుని లిఫ్టు గేటును ఓపెన్ చేసి కాలు పెట్టాడు. ఈ సమయంలో అక్కడ లిఫ్టు లేకపోవడంతో ప్రమాదవశాత్తు లిఫ్టు గ్రౌండ్ ఫ్లోర్‌లో పడ్డాడు. ఈ విషయాన్ని గమనించిన బంధువులు నరసింహను ఆసుపత్రికి తరలించే సమయంలో మృతి చెందాడు. సమాచారం అందుకున్న వన్‌టౌన్ సిఐ గోపి సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేసి బంధువుల ఫిర్యాధు మేరకు హోటల్ మేనేజ్‌మెంట్, సిబ్బందిపై కేసు నమోదు చేశారు. లిఫ్టు మరమ్మత్తులు చేయకపోవడంతోనే ప్రమాదం జరిగిందని హోటల్ యాజమాన్యం, నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవాలని బంధువులు ఆందోళన వ్యక్తం చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రికి పోలీసులు తరలించారు.



# వాలీబాల్ పోటీలు ప్రారంభం

**నల్లగొండ టౌన్,ప్రభాతవార్త**

రెండు రోజుల పాటు జరగనున్న అంతర కళాశాల, అంతర విశ్వవిద్యాలయ వాలీబాల్ పోటీలను ఉపకులపతి ఆచార్య చొల్లేటి గోపాల్‌రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య తుమ్మ కృష్ణారావులు ప్రారంభించారు. అంతర కళాశాల పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ఎంపిక చేసి అంతర విశ్వవిద్యాలయ పోటీలకు పంపనున్నట్లు వారు తెలిపారు. విద్యార్థులు అకడమిక్ అంశాలతో పాటు క్రీడా నైపుణ్యాలను సైతం పెంచుకోవాల్సిన అవసరం ఉందని తెలియజేశారు. విశ్వవిద్యాలయంలో అందుబాటులో ఉన్న క్రీడా మైదానం సదుపాయాలను వినియోగించుకుని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో సైతం పాల్గొనడంతో పాటు ఉపాధి అవకాశాలను సైతం మెరుగుపర్చుకోవడానికి అవకాశం ఉన్నట్లు సూచించారు. అనుబంధ కళాశాలల నుండి బాలికలు మొత్తం 11 జట్లు, పురుషులు 17 జట్లు పాల్గొన్నట్లు స్పోర్ట్స్ కోఆర్డినేటర్ డాక్టర్ ఉపేందర్‌రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అలువాల రవి, కోఆర్డినేటర్ డాక్టర్ ఉపేందర్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, మురళి, వివిధ కళాశాలల పిడిలు, విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలి



**మునగాల, నవంబర్ 15 ప్రభాతవార్త**

మునగాల మండల కేంద్రంలో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న ప్రదేశాలను ప్రవాస భారతీయుడు జలగం సుధీర్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం ప్రమాదాలతో ప్రాణాలు కోల్పోతున్న మునగాల ప్రాంత ప్రజల కోసం సర్వీస్ రోడ్డు, రోడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమాలను అధికారులు చేపట్టాలని కోరారు. మూడు సంవత్సరాల క్రితం రాష్ట్రంలో ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించిన 28 ఎమర్జెన్సీ దవాఖానాలో ఒకదానిని మునగాల మండల కేంద్రంలో ఏర్పాటు చేస్తే గోల్డెన్ అవర్ ట్రీట్‌మెంట్ అందించే అవకాశం ఉంటుందని ఈ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఆయన వెంట గ్రామ సర్పంచ్ చింతకాయల ఉపేందర్, యుగంధర్‌రెడ్డి, చింతకాయల ఎల్లయ్య, నవీన్, అరవింద్, సూర్య, అంజయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అభయాంజనేయస్వామి దేవాలయంలో అన్నదానం



**కోదాడ టౌన్, నవంబర్ 15 ప్రభాతవార్త**

పట్టణంలోని వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో ఇటీవల ప్రతిష్ఠించిన అభయాంజనేయస్వామి ఆలయంలో మంగళవారం కావడంతో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. తెల్లవారు జాము నుండి స్వామి వారికి పంచామృతాభిషేకాలు, ఆకు పూజ, పుష్పాలంకరణ వంటి పూజా కార్యక్రమాలు ఆలయ అర్చకులు కన్నుల పండుగగా నిర్వహించారు. దాతల సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆలయ కమిటీ సభ్యులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు జూకూరి అంజయ్య, సెక్రటరీ కోట తిరుపతయ్య, అన్నదాన నిర్వాహకులు దేవరశెట్టి హనుమంతరావు, ఆలయ కమిటీ సభ్యులు కృష్ణమూర్తి, సత్యం, బ్యాటరీ చారి, వంశీకృష్ణ, అప్పారావు, వాసు, అన్నదాతలు తదితరులు పాల్గొన్నారు.

# జీవాలకు మసూచి నివారణ టీకాల కార్యక్రమం

**కోదాడ రూరల్, నవంబర్ 15 ప్రభాతవార్త**



మండలంలోని దొరకుంట, కొమరబండ, గుడిబండ గ్రామాల్లో మంగళవారం జీవాలకు పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో మసూచి నివారణకు టీకాల కార్యక్రమం నిర్వహించారు. దొరకుంట గ్రామంలో ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ ముత్తవరపు ఆంధ్రజ్యోతి రవి ప్రారంభించారు. మండలంలోని 982 జీవాలకు మసూచి నివారణకు ముందస్తుగా టీకాలు వేసినట్లు డాక్టర్ నాగేంద్రబాబు తెలిపారు. ఈ కార్యక్రమం ఈ నెల 25వ తేదీ వరకు కొనసాగుతుందని గొర్రెల పెంపకందారులు తప్పనిసరిగా జీవాలకు టీకాలు వేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పి. వెంకటేశ్వరరావు, ఖాన్, అరుణ, సాయికృష్ణ, శ్రీను, శరత్, చిన్నా, నాగుల్‌మీరా, సతీష్, మునగ చందర్‌రావు, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# లక్ష మొక్కలు నాటే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



నల్లగొండ టౌన్, నవంబర్ 15 (ప్రభాతవార్త)

ఈ నెల 19న నల్లగొండ జిల్లా కేంద్రంలో నిర్వహించే లక్ష మొక్కలు నాటే బృహత్తర కార్యక్రమాన్ని అధికారులు అందరూ సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. మంగళవారం నల్లగొండ మున్సిపల్ సమావేశ మందిరంలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డితో కలిసి జిల్లా కేంద్రంలో లక్ష మొక్కలు నాటే కార్యక్రమంపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెలంగాణకు హరితహారం కార్యక్రమంలో భాగంగా ఈ నెల 19న జిల్లా కేంద్రంలో లక్ష మొక్కలను నాటాలని నిర్ణయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి ఈ నెల 19న తెలంగాణ హరితహారం కార్యక్రమం ఓఎస్డి ప్రియాంక వర్గీస్ హాజరవుతున్నట్లు తెలిపారు. ఆమె రాక సందర్భంగా పట్టణ శివారులోని ఎస్ఎల్బిసి ప్రాంతంలో ఏర్పాట్లను చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. లక్ష మొక్కలలో 60 వేల మొక్కలు హెచ్ఎండిఎ నుండి మరో 40 వేల మొక్కలను ములుగు జిల్లా నుండి బుధవారం సాయంత్రం వరకు జిల్లా కేంద్రానికి వస్తాయని తెలిపారు. లక్ష మొక్కలను పట్టణంలోని ప్రతి ప్రాంతంలో నాటాలని ఇందుకు గాను 10 మంది స్పెషల్ ఆఫీసర్లను, 17 మంది సూపర్వైజర్ అధికారులను నియమించినట్లు తెలిపారు. మరో 70 మంది అధికారులను అదనంగా వినియోగిస్తున్నట్లు తెలిపారు. నాటిన మొక్కలను పరిరక్షించేందుకు మున్సిపాలిటీ అధికారులకు బాధ్యతలను అప్పగించినట్లు తెలిపారు. నాటిన మొక్కలు చనిపోయిన వాటి స్థానంలో కొత్తవి పెట్టడం వలన నీరు పోయడం లాంటివి మున్సిపాలిటీ అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ఇప్పటికే పట్టణంలో మొక్కలు నాటేందుకు గుంతలను తీయించడం జరుగుతుందనితెలిపారు. అధికారులందరూ సమన్వయంతో పనిచేసి లక్ష మొక్కలు నాటే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ అబ్బగోని రమేష్, కమిషనర్ డాక్టర్ కెవి రమణాచారి, జిల్లా అధికారులు సీఈవో ప్రేమ్‌కరణ్‌రెడ్డి, జిల్లా ఫారెస్ట్ అధికారి రాంబాబు, విద్యాశాఖ అధికారి భిక్షపతి, మహిళా సంక్షేమ అధికారి సుభద్ర, సీడీపీవో నిర్మల, ఎస్సీ వెల్ఫేర్ ఆఫీసర్ సల్మాభాను పుష్పలత, సురేష్‌బాబు, సంగీతలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మహాసభల వాల్‌పోస్టర్లు ఆవిష్కరణ

నడిగూడెం, నవంబర్ 15 (ప్రభాతవార్త)



భవన నిర్మాణ కార్మికుల సంఘం మండల శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 19న నడిగూడెంలో జరిగే ఎఐటియుసి జిల్లా రెండవ మహాసభను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి మేకల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. మంగళవారం స్థానికంగా మహాసభ వాల్‌పోస్టర్లను ఆవిష్కరించిన అనంతరం మాట్లాడారు. మేడే స్ఫూర్తితో సాధించుకున్న 8 గంటల పని విధానాన్ని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 12 గంటల పని విధానాన్ని ప్రవేశపెట్టిందని విమర్శించారు. నిత్యావసర వస్తువులు, పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను విపరీతంగా పెంచి పేదలపై భారం మోపిందన్నారు. నిరుద్యోగ సమస్య పరిష్కారంలో కార్మికులకు ఉపాధి కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. కార్మికులకు ఉపాధి కల్పించే చట్టాలను తీసుకురావాలన్నారు. జిల్లా రెండవ మహాసభల విజయవంతానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆహ్వాన సంఘం గౌరవాధ్యక్షుడు మహ్మద్ అఫ్జల్, నాయకులు షేక్ లతీఫ్, సోమయ్య, లింగయ్య, పల్లపు శ్రీనివాసరావు, సోమయ్య, మల్లికార్జున్, ధనయ్య, దేవరంగుల వీరన్న, రమేష్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతిలో దొరికే వనరులను ఉపయోగించాలి

నడిగూడెం, నవంబర్ 15 (ప్రభాతవార్త)

ప్రతి ఉపాధ్యాయుడు తరగతి గదిలో ప్రకృతిలో దొరికే వనరులను టిఎల్ఎంగా ఉపయోగించి పాఠాలను బోధించాలని నోడల్ ఆఫీసర్ డాక్టర్ వి. శరత్‌బాబు అన్నారు. మండలంలోని చెన్నకేశవాపురం, కరివిరాల ప్రాథమిక పాఠశాలల్లో మంగళవారం తరగతి గది పాఠ్య బోధనను ఆయన పరిశీలించారు. పాఠ్య పుస్తకాల్లో ముందు మాట సూచనలు చదివి వాటి ప్రకారం బోధించాలన్నారు. గణితాన్ని బోధించేటప్పుడు అందుకు సంబంధించిన బొమ్మలను ఉపయోగించాలన్నారు. క్రీడా పద్ధతిలో విద్యాబోధన చేస్తే మరింత సులభంగా అర్థమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సురేష్, గోపయ్య, ఉపాధ్యాయులు శ్రీలత, వీరబాబు, రాము, రామారావు, గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.

## రైతు వ్యతిరేక విధానాలను మానుకోవాలి

నడిగూడెం, నవంబర్ 15 (ప్రభాతవార్త)



నల్లగొండలో జరిగే తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర రెండవ మహాసభలను పురస్కరించుకుని, బిరస్ ముండా జయంతి సందర్భంగా మండల కేంద్రమైన నడిగూడెం రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బెల్లం కొండ సత్యనారాయణ ఆ సంఘం జెండాను మంగళవారం ఆవిష్కరించారు. బ్రిటిష్ ప్రభుత్వానికి రైతుల తరపున పోరాడిన పోరాట యోధుడు బిరస్ ముండా అన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతులకు వ్యతిరేకంగా నల్ల చట్టాలు తెచ్చి బ్రిటీష్ ప్రభుత్వాన్ని తలపిస్తుందన్నారు. రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్తాలన్నారు. రాష్ట్ర మహాసభలకు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు బీరవల్లి సుధాకర్‌రెడ్డి, సీతారాంరెడ్డి, ఉపేందర్, కృష్ణ, రామయ్య, శ్రీను, సాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## భూముల అన్యాక్రాంతంపై విచారణ కమిటీ నివేదిక హర్షణీయం

మునగాల, నవంబర్ 15 (ప్రభాతవార్త)

దేవరాంజల్ దేవాలయ భూముల అన్యాక్రాంతంపై విచారణ కమిటీ ఇచ్చిన నివేదిక హర్షణీయమని సామాజిక కార్యకర్త వేమూరి సత్యనారాయణ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ శివారు ప్రాంతమైన దేవరాంజల్‌లో ఉన్న దేవాలయ భూములు కబ్జాకు గురై వివిధ నిర్మాణాలు చేపట్టిన భూములపై ప్రభుత్వం నియమించిన విచారణ కమిటీ సమగ్ర విచారణ జరిపి కబ్జాకు గురైన 1350 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకుని అందులో కట్టిన అక్రమ కట్టడాలను కూల్చివేసి ప్రభుత్వం ఈ భూములను స్వాధీనం చేసుకోవాలని, విచారణ కమిటీ సమగ్ర విచారణ చేపట్టి ప్రభుత్వానికి నివేదిక అ ందించడం హర్షణీయమన్నారు. అదే విధంగా రాష్ట్రంలో ఉన్న అన్ని దేవాలయ భూములపై ఇలాగే విచారణ కమిటీలను ఏర్పాటు చేసి సమగ్ర విచారణ చేపట్టి దేవాలయ భూములు ఆయా దేవాలయాలకే అందేలా చర్యలు చేపట్టాలని, తద్వారా ఆయా ఆలయాల అభివృద్ధికి కృషి చేయాలని, ప్రాచీన దేవాలయాలకు తగిన ప్రాచుర్యం కల్పించాలన ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

## కెజిబివి ముందు ఉపాధ్యాయుల ధర్నా

మునగాల, నవంబర్ 15 (ప్రభాతవార్త)




ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం టిపిటిఎఫ్ ఆధ్వర్యంలో స్థానిక కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా టిపిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ రామనర్సయ్య మాట్లాడుతూ కెజిబివి ఉపాధ్యాయులను రెగ్యులరైజ్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని టిపిటిఎఫ్ రాష్ట్ర కౌని ్సలర్ పోనుగోటి కోటయ్య అన్నారు. మహిళా ఉపాధ్యాయులకు 27 రోజుల సాధారణ సెలవు మంజూరు చేయాలన్నారు. ఉపాధ్యాయులను రాత్రి విధుల నుండి తొలగించి మ్యాట్రిన్లను నియమించాలన్నారు. హెల్త్ కార్డులు ఇవ్వాలని, ఉపాధ్యాయ బదిలీలు చేపట్టాలన్నారు. కెజిబివి ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికై టిపిటిఎఫ్ మూడు దశలుగా పోరాటం చేస్తుందన్నారు. మొదటి దశ నిరసనలో భాగంగా మంగళవారం కెజిబివి పాఠశాలల ముందు చేపట్టామని నేడు కూడా నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ నెల 26న కలెక్టరేట్ ముందు ధర్నా, డిసెంబర్ 3న డైరెక్టరేట్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమాలను చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో కెజిబివి ఉపాధ్యాయులంతా పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ డివిజన్ బాధ్యులు బడుగుల సైదులు, కెజిబివి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జిల్లా మహాసభ వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ

అనంతగిరి, నవంబర్ 15 (ప్రభాతవార్త)



నేరేడుచర్ల మండల కేంద్రంలో ఈ నెల 20, 21 తేదీలలో యుటిఎఫ్ సూర్యాపేట జిల్లా మహాసభలను నిర్వహిస్తున్నందున విజయవంతం చేయాలని కోరుతూ మంగళవారం గోండ్రియాల ఉన్నత పాఠశాలలో వాల్‌పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా మండలశాఖ అధ్యక్షుడు మండవ ఉపేందర్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి యుటిఎఫ్ నిరంతరం పోరాడుతుందన్నారు. ఉపాధ్యాయులు బదిలీలు, పదోన్నతుల షెడ్యూలును ప్రకటించాలని కోరారు. జిల్లా సభలకు రాష్ట్ర, జిల్లా నాయకులు హాజరవుతున్నందున ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు హరికిషన్, జ్యోతి, హమీద్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

మునగాల, నవంబర్ 15 (ప్రభాతవార్త)

మండల కేంద్రంలో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు తీవ్రంగా గాయపడిన సంఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని బరాఖత్‌గూడెంకు చెందిన పూజ దేవులు, యాట గోపి, కాలె కమలమ్మలు ద్విచక్రవాహనం కూలీ పనికి వెళ్తుండగా 65వ నెంబర్ జాతీయ రహదారిపై పెట్రోల్ బంకు సమీపంలో వెనుక నుండి వేగంగా వచ్చిన కారు ఢీకొట్టడంతో ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో ముగ్గురు కూలీలు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం సూర్యాపేట ఆసుపత్రికి తరలించి వారిలో దేవులు, గోపిలను మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్‌కు తరలించారు. దేవులు కుమారుడు విజయ్ ఫిర్యాధు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ బాలునాయక్ తెలిపారు.

## సీనియర్ న్యాయవాది ఎస్ఆర్‌కె మూర్తికి సతీవియోగం

కోదాడ టౌన్, నవంబర్ 15 (ప్రభాతవార్త)

పట్టణానికి చెందిన సీనియర్ న్యాయవాది శ్రీనివాసుల రాధాకృష్ణ మూర్తి (ఎస్ఆర్‌కె మూర్తి) సతీమణి పద్మావతి మంగళవారం తెల్లవారుజామున 5 గంటలకు ఆకస్మికంగా మరణం పరమపదించారు. ఆమె ఆకస్మిక మరణం పట్ల కోదాడ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి శ్యామ్‌సుందర్, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ సత్యనారాయణ, బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు నాగార్జునరావు, సిలివేరు వెంకటేశ్వర్లు, కార్యవర్గ సభ్యులు, పలువురు న్యాయవాదులు సంతాపాన్ని తెలియజేశారు. పద్మావతి మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. హుజూర్‌నగర్, సూర్యాపేట, జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ న్యాయవాదులు, పట్టణానికి చెందిన పలు పార్టీల నాయకులు, పట్టణ ప్రముఖులు ఆమె మృతికి సంతాపం తెలిపారు.

# పెట్రోల్ బంక్ నిర్వాహకులకు లేదు జంకు

## నాణ్యతా పరీక్షల పరికరాలెక్కడ?

నల్లగొండ టౌన్, నవంబర్ 15 ప్రభాతవార్త

అధికారుల తూతూ మంత్ర తనిఖీలతో పెట్రోల్ బంకుల నిర్వాహకులకు భయం అనేదే లేకుండా పోయింది. రీడింగ్ మీటర్‌ను ట్యాంపరింగ్ చేస్తూ వాహనదారులను దోచుకుంటున్నారు. ఒకవైపు పెట్రోల్ ధరలు పెరుగుతుంటే బంక్ నిర్వాహకులు ఎప్పటిలాగానే పెట్రోల్ దోపిడికి పాల్పడుతున్నారు. గతంలో ఎన్నోసార్లు పెట్రోల్ బంక్ నిర్వాహకులు చేస్తున్న మోసాలను ప్రజలు అధికారుల దృష్టికి తీసుకుపోయినా అప్పటిమటుకే కంటి తుడుపు చర్యలు తీసుకుంటూ చేతులు దులుపుకుంటున్నారు. తరువాత అటువైపు కన్నెత్తి చూడకపోవడంతో విచ్చలవిడిగా పెట్రో దోపిడి చేసు ్నారని వాహన దారులు గగ్గోలు పెడుతున్నా పట్టించుకునే నాధుడే కరువయ్యారు. జిల్లాలో 100కు పైగానే పెట్రోల్ బంకులు ఉన్నాయి. జిల్లా కేంద్రంలో 15కు పైగా పెట్రోల్ బంకులు ఉండగా గ్రామీణ ప్రాంతాల్లో, మండల కేంద్రాల్లో మిగతా పెట్రోల్ బంకులు ఉన్నాయి. రోజుకు పెట్రోల్ 1.50 లక్షలు, డీజిల్ లక్షకు పైగా లీటర్లు విక్రయిస్తున్నారు. వీటిని పౌరసరఫరాల శాఖ, తూనికలు, కొలతల శాఖ, రెవిన్యూ విభాగాలు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేపట్టాలి. తహసీల్దార్‌లు, ఆర్డీవోలు తరుచూ తనిఖీలు చేయాల్సి ఉండగా వారు, అటు వైపున తనిఖీలు చేసే పనే మర్చిపోయారు. ఇతర కార్యకలాపాల్లో నిమగ్నమవుతూ తమకు పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. పౌరసరఫరాల శాఖ అధికారులు కనీస సౌకర్యాలు, కల్తీ వంటి వాటిపై నిఘా ఉసే లేదు.

**డిజిటల్ మీటర్లలోనూ చిల్లులే:**

ప్రతి బంక్‌లో డిజిటల్ యంత్రాలను బిగించాలని ప్రభుత్వం స్పష్టం చేసిన గరిష్ట బంకుల్లో డిజిటల్ మీటర్లు ఏర్పాటు చేశారు. మిగిలిన బంకుల్లో ఇంకా డిజిటల్ మీటర్లు అమర్చలేదు. సాక్షాత్తు ఉన్నతాధికారులు ఉండే జిల్లా కేంద్రంలోని కొన్ని బంకుల్లో ఇదే నిర్లక్ష్యం కొనసాగుతుంది. పెట్రోల్, డీజిల్ పోయించుకునేందుకు బంక్ వద్దకు వెళ్లినప్పుడు నిర్ణీత రుసుము 10 పైసలు మొదలుకొని తక్కువకు మీటరు వద్దనే నిలిపివేస్తున్నారు. దీంతో లక్షలాది రూపాయల చిల్లర దోపిడి జరుగుతుంది. డిజిటల్ మీటర్లలోనూ అక్రమాలు చోటుచేసుకోవడం విమర్శలకు తావిస్తుంది. వాహనదారులు కోరిన విధంగా పెట్రోల్ పోసే ఆపరేటర్లు ఫీడ్ చేయకుండా పోయవలసి ఉండగా తమకు సమయం తక్కువ ఉందని వాహనదారులు ఎక్కువ సంఖ్యలో ఉండడం ఫీడ్ చేసి వాహనదారులకు పెట్రోల్ పోయడంతో పెట్రోల్ తక్కువ వస్తుందని వాహనదారులు పేర్కొంటున్నారు. ఫీడ్ చేయకుండా పోయాలని వాహనదారులు కోరుతున్నప్పటికీ బంకు నిర్వాహకులు, ఆపరేటర్లు కుమ్మక్కై ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. అలాగే డిజిటల్ మీటర్ల బిగింపులోనూ తూనికలు, కొలతల శాఖ అధికారులు కొందరు బంకుల యాజమాన్యాలతో కుమ్మక్కై తక్కువ కొలతలు వచ్చేలా చేస్తున్నారనే ఆరోపణలు లేకపోలేదు.

**కానరాని కనీస సౌకర్యాలు:**

జిల్లాలోని చాలా పెట్రోల్ బంకుల్లో కనీస సౌకర్యాలు ఎక్కడా కానరావడం లేదు. నిబంధనల ప్రకారం తాగు నీరు, గాలి నింపే యంత్రం, మరుగుదొడ్డి ఏర్పాటు చేయాలి. విశ్రాంతి తీసుకునేందుకు వసతి ఏర్పాటు చేయాలి. వీటికి ఎలాంటి రుసుము వసూలు చేయరాదు. వాహనాలకు ఉచితంగా గాలి నింపే పరికరాలు తప్పనిసరి. టైర్లలో గాలి ఒత్తిడి సరిగా లేకపోవడంతోనే ఇంధనం అత్యధికంగా వినియోగం అవుతుంది. డిజిటల్ మీటర్లను అన్ని అన్ని బంకుల్లో బిగించాలని చమురు సంస్థలు గతంలోనే ఆదేశించినా ఇంకా కొన్ని బంకుల్లో పూర్తి స్థాయిలో డిజిటల్ మీటర్లను బిగించలేదు. 24 గంటలు బంకులను నిర్వహించాల్సి ఉండగా ఎక్కడా అమలు కావడం లేదు. నల్లగొండ పట్టణంలో కొన్ని పెట్రోల్ బంకుల్లో బోర్డు మీద టైర్లలో గాలి ఉచితం అని, డబ్బులు వసూలు చేసేందుకు వ్యక్తిని పెట్టడం గమనార్హం. బంకుకు సంబంధించిన భూమి వివరాలు, లీజ్ అగ్రిమెంట్, పట్టణంలో అయితే మున్సిపల్ సంస్థ అనుమతులను రెవిన్యూశాఖ పరిశీలించాల్సి ఉంటుంది. అలాగే పౌరసరఫరాల శాఖ సరైన వసతులను, నాణ్యతా ప్రమాణాలను తనిఖీ చేయాలి. కొలతల పరిశీలన, డిజిటల్ మీటర్లు ఉన్నాయా, పాత పద్దతిలోనే ఇంధనాన్ని పోస్తున్నారా, తక్కువ పోస్తున్నారా అనే కోణంలో తూనికలు, కొలతల శాఖ ప్రతినిధులు తనిఖీలు చేపట్టాలి. సిబ్బంది లేరనే సాకుతో కాలం వెల్లదీస్తున్నారు. పెట్రోల్ బంకుల నిర్వాహణ వాహనదారులకు స్వచ్ఛమైన పెట్రోల్ అందించే విషయంలో తనిఖీలు నిర్వహించాల్సిన శాఖల అధికారులు నిద్రావస్థలో మునిగిపోయారు. పెట్రోల్ బంకుల్లో డీలర్ పేరు, ఫోన్ నెంబర్, డీఎస్‌వో, వారి సెల్‌ఫోన్ నెంబర్లువ వెబ్‌సైట్ అడ్రస్, టోల్‌ఫ్రీ నెంబర్ వినియోగదారులకు కనిపించేలా ఉండాలి. అధికంగా బంకుల్లో వీటిని ఏర్పాటు చేయలేదు. అన్ని బంకుల్లో హైడ్రోమీటర్, ఫిల్టర్ పేపర్, ఐదు లీటర్ల క్యాన్‌లు సిద్ధంగా ఉంచాలి. అనేక చోట్ల అందుబాటులో ఉంచడం లేదు. బ్లూ టూత్ ద్వారా తూకంలో మోసాలు చేస్తున్నారని తెలుస్తుంది. జిల్లాలో ఆయా పెట్రోల్ బంకులలో పనిచేసే ఆపరేటర్లకు నిర్వాహకుడు ఇచ్చే వేతనం కంటే పైన దొరికే సంపాదన ఎక్కువగా ఉంటుందని గుసగుసలు వినిపిస్తున్నాయి. జిల్లాలో జైళ్లశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పెట్రోల్ బంకులలో కూడా ఇదే తంతు కనిపించడం గమనార్హం.

## ప్రభుత్వ పథకాలను పరిశీలించిన అధికారులు

కేతేపల్లి, నవంబర్ 15 ప్రభాతవార్త

మండల పరిధిలోని భీమారం గ్రామపంచాయితీని మంగళవారం ఐదుగురు అసిస్టెంట్ సెక్షన్ అధికారులు సందర్శించారు. ఈ సందర్భంగా



గ్రామస్థాయిలో ప్రభుత్వం చేపట్టి అమలు చేస్తున్న పథకాల విధి విధానాలకు మండల, గ్రామ స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ నెల 18వ తేదీ వరకు గ్రామంలోని అన్ని శాఖల పనితీరు, అమలు జరుగుతున్న విధానంపై సమీక్ష నిర ్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బడుగుల శ్రీనివాస్ యాదవ్, ఎంపిటిసి బడుగుల రవీందర్, ఎంపిడివో రమేష్ దీన్‌దయాళ్, ఎంపీవో భాగ్యవతి, డిప్యూటీ తహసీల్దార్ దివ్య, ఎవో పురుషోత్తం, పిఎం, రేషన్ డీలర్, ఆశావర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## కోలాట బృందానికి సర్పంచ్ సహకారం

మునుగోడు, నవంబర్ 15 ప్రభాతవార్త

మండలంలోని జక్కలవారిగూడెంలో ఇటీవల నూతనంగా కోలాటాన్ని నేర్చుకున్న ఆడపడుచులకు సర్పంచ్ జక్కల శ్రీను 40 మందికి గ్రామ సర్పంచ్ జక్కల శ్రీను యాదవ్ సొంత ఖర్చులతో కొలాట బృందానికి చీరెలు, జక్కల సత్యనారాయణ బిందెలు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని, తాము చేయాలనుకున్న లక్ష్యానికి చేరేందుకు వారిలో ధృడసంకల్పమైన నిర్ణయం ఉంటుందని, కళ మానవాళికి ఒక ప్రతిబింబమన్నారు. గ్రామంలోని మహిళలు వివిధ రంగాల్లో రాణిస్తేనే వారికి తగిన ప్రోత్సా హం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పాలకవర్గం, మహిళలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా నిల్వ చేసిన పిడిఎస్ బియ్యం పట్టివేత

కేతేపల్లి, నవంబర్ 15 ప్రభాతవార్త

మండల పరిధిలోని గుడివాడ గ్రామంలో రాచకొండ గోపి నివాసంలో అక్రమంగా నిల్వ చేసిన సుమారు 16 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని స్వాధీనం



చేసుకున్నట్లు ఎస్ఐ అనిల్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల నుండి తక్కువ ధరకు కొనుగోలు చేసి ఎక్కువ ధరకు విక్రయించే నేపధ్యంలో అక్రమంగా నిల్వ చేసిన పిడిఎస్ బియ్యాన్ని విశ్వసనీయ సమాచారం మేరకు ఇంటిపై దాడి చేసి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

## క్వింటా ధాన్యానికి రూ. 500 బోనస్ ఇవ్వాలి

చిట్యాల, నవంబర్ 15 ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం ఇచ్చే క్వింటాలుకు రూ. 2060తో పాటు రాష్ట్ర ప్రభుత్వం అదనంగా రూ. 500 బోనస్ ఇవ్వాలని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు చికిలంమెట్ల అశోక్ అన్నారు. ధాన్యం 40 కిలోల బస్తాకు అదనంగా తూకం వేయడం సరైంది కాదని సరైనది కాదన్నారు. పాడైపోయిన చిరిగిన బస్తాల స్థానంలో కొత్త వాటిని సరఫరా చేయాలని పురికోసలను ప్రభుత్వ సరఫరా చేయాలని, రైతులు తెచ్చిన ధాన్యాన్ని వెంటనే ఆన్‌లైన్ చేసి కొనుగోలు చేయాలని, కొనుగోలు చేసిన ధాన్యానికి మూడు రోజుల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయాలని ఆయన ప్రకటనలో డిమాండ్ చేశారు.

## సూపర్‌స్టార్ కృష్ణకు శ్రద్ధాంజలి

చిట్యాల, నవంబర్ 15 ప్రభాతవార్త

మండల కేంద్రంలో సూపర్‌స్టార్ కృష్ణ అభిమాన సంఘం నాయకులు పోకల దేవదాస్ ఆధ్వర్యంలో సూపర్‌స్టార్ కృష్ణ అభిమానుల సమక్షంలో కృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. పోకల



దేవదాస్ మాట్లాడుతూ ఆయన మరణం సినీ పరిశ్రమకే కాకుండా రెండు తెలుగు రాష్ట్రాలకు ఆయన అభిమానులకు ఎంతో తీరని లోటన్నారు. ఆయన మంచి మనసున్న మహారాజు అన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూర్చాలని, ఆయన కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణ అభిమానులు పొన్నం లక్ష్మయ్య, తేరెటపల్లి హనుమంతు, కుక్కల భిక్షం, పోకల యేసురత్నం, రెమిడాల మధు, మేడిశెట్టి ఉమాశంకర్, వేలుపల్లి వెంకన్న, రాచకొండ కృష్ణయ్య, జిట్టా చంద్రకాంత్, దాసరి నరసింహ, చిత్రగటి ప్రవీణ్, రెమిడాల మల్లేష్, దామనూర సైదులు, దాసరి కృష్ణ, ఔరండి సోములు, ఎస్‌కె రఫీ, చొల్లేటి శ్రీకాంత్, బోయ నరసింహ, కూరెళ్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పుల్లాయికుంట చెరువులోకి నీరు వచ్చే విధంగా చూడాలి

చండూరు, నవంబర్ 15 ప్రభాతవార్త

మున్సిపాలిటీ పరిధిలోని పుల్లాయకుంట చెరువులోకి నీరు వచ్చే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని మంగళవారం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పైనుండి వచ్చే కాలువ వెడలు ్ప లేకపోవడంతో చెరువు నిండడం లేదన్నారు. చెరువులోకి నీరు వచ్చే నీటికి కాలువను వెడల్పు చేసి చెరువులను నింపాలని, దీని వలన చెరువు కింద ఉన్న రైతులందరూ వ్యవసాయం చేసుకోవచ్చని తెలిపారు. తక్షణమే అధికారులు స్పందించి నీరు రాకుండా అడ్డుకుంటున్న వారిని గురి ్తంచి కాలువను వెడల్పు చేసి చెరువు నిండే విధంగా చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో కోరారు.



## విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులు పంపిణీ

కనగల్, నవంబర్ 15 ప్రభాతవార్త

మండలంలోని చెల్లాయిగూడెంలో దేశ తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నె హ్రూ జయంతి సందర్భంగా జనయిత్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ జిల్లా ఉపాధ్యక్షురాలు కంబాల శివలీల మాట్లాడుతూ మాజీ ప్రధాని నెహ్రూ ముందు చూపులో భాగంగా ఎన్నో ప్రాజెక్టులను రూపొందించి బీడు భూములను సాగులోకి తీసుకువచ్చారని తెలిపారు. నెహ్రూకు చిన్న పిల్లలంటే చాలా ఇష్టమని, అందు కోసమే నెహ్రూ జయంతిని బాలల దినోత్సవంగా నిర ్వహించుకుంటున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ కార్యవర్గ సభ్యులు ఆర్ఎంపి బూరల ప్రభాకర్, భిక్షాల మహేష్, బచ్చగోని కిరణ్, ఉపాధ్యాయులు సుమన, స్వర్ణ, మల్లమ్మ పాల్గొన్నారు.

# ఎస్ఆర్టీ కళాశాలలో నెహ్రూ జయంతి వేడుకలు

*భీమదేవరపల్లి, నవంబర్ 15, ప్రభాతవార్త*



ముల్కనూర్ ఎస్ఆర్టి కళాశాలలో నెహ్రూ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం నెహ్రూ జయంతి వేడుక ఎస్ఆర్టీ ప్రిన్సిపల్ ఎదులాపురం మొగిలి అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రిటైర్డ్ ప్రిన్సిపల్ డాక్టర్ వివిఎన్ హనుమాన్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి అనంతరం వారు మాట్లాడుతూ ఇష్టపడి కష్టపడి చదివితే భవిష్యత్తుకు బంగారు బాట అని విద్యార్థులు క్రమశిక్షణతో సత్ప్రవర్తనతో విద్యాభ్యాసం చేస్తే ఉన్నత శిఖరాలకు చేరుతారన్నారు. అనంతరం కళాశాలలో ప్రతిభలు కనబర్చిన విద్యార్థులకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సూపర్‌స్టార్ కృష్ణ మృతి తెలుగు జాతికి తీరని లోటు

## -వరంగల్ తూర్పు ఎమ్మెల్యే

*ప్రభాతవార్త, పోచమ్మమైదాన్*

ప్రముఖ చలనచిత్ర నటుడు, నిర్మాత సూపర్‌స్టార్ కృష్ణ (గట్టమనేని శివరామ కృష్ణమూర్తి) మంగళవారం అనారోగ్యంతో మరణించడం పట్ల తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, జిల్లా టీఆర్ఎస్ నాయకులు గందె కల్పన నవీన్ సంతాపాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు చిత్ర రంగంలో ఆధునికతను జోడించి విభిన్న కుటుంబ కథా చిత్రాలతో పాటు ప్రజలకు సామాజిక స్పృహ కల్పించే చిత్రాలలో నటిస్తూ కృష్ణ తెలుగువారి మనసును దోచి ఎందరో అభిమానుల ఆధరణ పొందారని, అందుచేతనే అతన్ని అభిమానులు సూపర్‌స్టార్‌గా పిలుచుకునేవారని సినీ ప్రేక్షకుల హృదయాల్లో చెరగని స్థానాన్ని సంపాదించుకున్న కృష్ణ మృతి యావత్ తెలుగుజాతికే కాకుండా చలన చిత్ర రంగానికి తీరని లోటని ముఖ్యంగా దు:ఖ సాగరంలో ఉన్న కృష్ణ కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, గందె కల్పన నవీన్ తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.



# అంగరంగ వైభవంగా వీరభద్ర స్వామి కళ్యాణ మహోత్సవం

*ప్రభాతవార్త, పోచమ్మమైదాన్*



గ్రేటర్ వరంగల్ జిల్ల తూర్పు నియోజకవర్గం 27వ డివిజన్‌లోని శ్రీ భద్రకాళి సమేత వీరభద్రస్వామి వారి కళ్యాణ మహోత్సవం మంగళవారం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా ఉదయం 4 గంటలకు మహా అగ్నిగుండం కార్యక్రమంలో పాల్గొనడంతో పాటు స్వామి వారి చరిత్రను జంగమ సమాజ సేవవారు భక్తులకు వివరించడం జరిగింది. ఈ అగ్ని గుండము కార్యక్రమంలో భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొని అగ్ని గుండంలో నడిచి శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి వారి కృపకు పాత్రులయ్యారు. ఈ కార్యక్రమాల్లో శ్రీ గోవింద రాజుల గుట్ట వాస్తవ్యులు టీఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు చింతాకుల సునీల్ కుమార్ 27వ డివిజన్ కార్పోరేటర్ చింతాకుల అనిల్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. అనంతరం మహాఅన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా కాసం షాపింగ్ మాల్స్ అధినేత కాసం ఓం నమ: శివాయ విచ్చేయగా, కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్ జారతి రమేష్, గోవింద రాజుల స్వామి ఆలయ ప్రధానార్చకులు వరయోగుల శ్రీనివాస స్వామి, స్థానిక పెద్దలు, యువత, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు .

# కెవికెలో కిసాన్ మేళా ప్రదర్శన

*మామునూర్ నవంబర్ 15ప్రభాతవార్త:*



ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్దానం వరంగల్ వారు నిర్వహించిన మధ్య తెలంగాణ స్దాయి కిసాన్ మేళాలో మామునూరు కృషి విజ్ఞాన కేంద్రం వారు ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ ప్రదర్శనలో ముఖ్యంగా పీవీ నరసింహరావు పశు వైద్య విశ్వవిద్యాలయం రూపొందించిన రాజశ్రీ కోళ్లను, ప్రాతీంయ కనిజ లవణ మిశ్రమాన్ని నెల్లూరు బ్రౌన్ పొట్టేలను ప్రదర్శిడం జరిగింది. అదే విధంగా మా రైతులకు అవసరమైన సూపర్ నేపైర్ట్, స్వీట్ పొటాటో అజోల్ల వాటిపైన సందర్శకులకు శాస్త్ర వేత్తలు వివరించడం జరిగింది. అదేవిధంగా కృషి విజ్ఞాన కేంద్రంలో అమలవుతున్న వివిధ రకాల టెక్నాలజీస్ ని కూడా సాంకేతిక పరిజ్ఞానాన్ని కూడా రైతులకు వివరించడం జరిగింది. ఈ సందర్బంగా రైతులు ఎక్కువగా పేరటి తోటలలో పెంచుకునే రాజశ్రీ కోళ్లపైన ఎక్కువగా శ్రద్ధ చూపించడం జరిగింది. పశు గ్రాసాలు అయినటువంటి సూపర్ నేఫియర్ పైన ఎడ్జీలు సర్ వాటిపైన కూడా చాలా మటుకు రైతులు శ్రద్ధచూపడం జరిగింది. ఈ ప్రదర్శనలో కెవికె శాస్త్ర వేత్తలు ప్రోగ్రాం కో ఆర్డినేటర్ డా. రాజన్న, సేద్యం శస్త్రవేత్త డా.సౌమ్య, సస్యరక్షణ శాస్త్ర వేత్త రాజు, వెటర్నరీ శాప్రవేత్తలు శాస్త్రం కిరణ్, చేపల శాప్రవేత్త గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# బిఎన్ఆర్ కెఎస్ జనరల్ బాడి మీటింగ్

*మామునూర్ నవంబర్ 15ప్రభాతవార్త:*

బిఎన్ఆర్‌కెఎస్ సంఘం యొక్క జిల్లా జనరల్ బాడి మీటింగ్ ను హన్మకొండ జిల్లా అధ్యక్షుడు మూలవీర నర్సింహులు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా పంకెర్ల కుమార స్వామి హాజరై మాట్లాడుతూ రాష్ట్ర కమీటి ఆదేశం మేరకు రాష్ట్ర సంఘ నాయకులు కీర్తిశేషులు మల్లేషం ను గుర్తు చేస్తూ ఐదు నిమిషాలు మౌనం పాటించారు. అనంతంరం హన్మకొండ జిల్లా కమిటీ సమావేశంలో సంఘ సమస్యలు, కార్మికుల పనేల కొరత, బాగోగులు తెలుసుకోవాడం జరిగింది. అలాగే సంఘనికి సంబంధించిన కొన్ని తీర్మానాలు చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి అజమొద్దీన్, జిల్లా ఉపాధ్యక్షుడు బొంకూరి అయిలయ్య జిల్లా ప్రచార కార్యదర్శి జేరిపోతుల బిక్షపతి, తాటికాయల శంకర్, జిల్లా నాయకులు మండల నాయకులు పాల్గొన్నారు.



# అన్నదానంకు ఆర్థిక సహాయం

*భీమదేవరపల్లి, నవంబర్ 15, ప్రభాతవార్త*

భీమదేవరపల్లి మండల అయ్యప్ప స్వామి భక్తులకు అన్నదానం కోసం ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. మంగళవారం భీమదేవరపల్లి ఆంజనేయ స్వామి దేవాలయంలో అయ్యప్ప స్వాములకు నిత్యఅన్నదానం కోసం కావేరీ సీడ్స్ జనరల్ మేనేజర్ సుమన్ రావు రూ. లక్ష విలువచేసే వంట సామాగ్రి 10 క్వింటాల బియ్యం ఆర్థిక సాయం అందజేయడం



జరిగింది. నిత్య అన్నదాన కార్యక్రమం ఈనెల 20 నుంచి జనవరి 10 వరకు భీమదేవరపల్లి దేవాలయంలో నిత్య అన్నదాన కార్యక్రమం జరుగుతుందని అయ్యప్ప స్వాములు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముల్కనూర్ టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులుశనిగరం సదానందం సీడ్స్ వ్యాపారవేత్త చేరాల తిరుపతి తదితర అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

# ముల్కనూర్‌ను సందర్శించిన మలావి దేశ ప్రతినిధులు

*భీమదేవరపల్లి, నవంబర్ 15, ప్రభాతవార్త*

ముల్కనూర్‌లో ప్రసిద్ధిగాంచిన వ్యవసాయ బ్యాంకు మహిళా డైరీని మలావి దేశ ప్రతినిధులు సందర్శించారు. మంగళవారం ముల్కనూర్ వ్యవసాయ బ్యాంకును అధ్యక్షులు ప్రవీణ్ రెడ్డి ఆధ్వర్యంలో మహిళా డైరీని మేనేజర్ మారుపాటి భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో మలావి దేశ ఇండస్ట్రీ ట్రేడ్



మంత్రిత్వ శాఖ డైరెక్టర్ లింబకానీ వాయి మలావి దేశ ప్రభుత్వ రంగ ఇంకిబెటర్ ప్రతినిధులు గ్రిడ్జ్ సంస్థ సుహాసిని ఆక్సిస్ లవ్లీ వుడ్స్ ప్రతినిధులైన మొనాలిన సాల కిషోర్లు సందర్శించారు.

# శ్రీమాత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం

*ప్రభాతవార్త, పోచమ్మమైదాన్*

గ్రేటర్ వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గం 33వ డివిజన్ కరీమాబాద్‌లోని శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో శ్రీమాత స్వచ్ఛంద సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో మంగళవారం మహాఅన్నదాన కార్యక్రమం



నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 33వ డివిజన్ కార్పోరేటర్ ముష్కమల్ల అరుణ సుధాకర్ హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించగా సుమారు 300 మందికి పైగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు ముద్దసాని మల్లిక, ప్రధాన కార్యదర్శి నన్నపునేని సంజీవరావు, ఉపాధ్యక్షులు మాడిశెట్టి రాజేశ్వరరావు ముద్దసాని శ్రీనివాస్ కోశాధికారి కొత్తగట్టు కళ, కార్యదర్శులు విద్యాదేవీ, రాజేందర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీ చట్టసవరణల రద్దుకు పోరాడి సాధించుకోవాలి

**గార్ల, నవంబర్15 (ప్రభాతవార్త):**

విప్లవకారుడు బిర్సాముండా ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని కేంద్రప్రభుత్వ కార్పోరేట్ సంస్థలకు అనుకూల అటవీ, ఆదివాసీ చట్టసవరణలకు వ్యతిరేకంగా పోరాడి సాధించుకోవాలని న్యూడెమోక్రసి జిల్లా కార్యదర్శి గౌనిఐలయ్య పిలుపునిచ్చారు. బిర్సాముండా జయంతి సందర్భంగా మంగళవారం మద్దివంచ గ్రామంలో అటవీసంరక్షణ నియమాలు తీ2022 బిల్లు ప్రతులను పార్టి ఆధ్వర్యంలో దగ్ధం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు కార్పోరేట్ సంస్థలకు అటవీసంపదలను దారాదత్తం చేసేందుకే ఈబిల్లులను ప్రభుత్వం తసుకరావడం జరిగిందన్నారు. చట్టసవరణబిల్లులతో అడవిపై ఆదివాసీలు, గిరిజనులు తమహక్కులను కోల్పోవడమే కాక అటవీసంపద సంపన్నుల గుత్తాదిపత్యం ఇందకు వెళ్తుందని, అనేక ప్రభుత్వ సంస్థలను ప్రవేటుపరంచేయడం జరిగిందని, వ్యవసాయరంగాన్ని కూడ ప్రవేటు, కార్పోరేట్ పరంచేయాలనే కేంద్ర ప్రభుత్వం చేసిన కుట్రలను రైతాంగం ఐక్యంగా తిప్పికొట్టడం జరిగిం దన్నారు. అలాగే అటవీసంపదను కార్పోరేట్ సంస్థలకు అప్పజెప్పాలనే కుట్ర లను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో పంచాయితీ సర్పంచ్ కుషినిబాబురావు, పార్టి నాయకులు గౌనిభద్రయ్య, చిర్రా పాండురంగ, గౌనిమల్లేషం, ధరావత్ భావ్‌సింగ్, షబ్బీర్, ముండ్ల రంగారావు, మహబోబి, నల్లబెల్లి చంద్రయ్య, మార్తిశ్రీరాములు, బోలేశం, కుషిని పుల్లయ్య, చిర్రా నాగేష్, తదితరులున్నారు.

**అటవీసంరక్షణ నియమాల ప్రతులను దగ్ధం:**

మండల కేంద్రంలో ఏఐకెఎంఎస్ జిల్లా కార్యదర్శి జి.సక్రు ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఆర్ఎస్ఎస్, బిజెపి ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన అటవీసంరక్షణ నియమాలు2022 ప్రతులను దగ్ధం చేసి తక్షణం ప్రభుత్వం నియమాలను వెనక్కితీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షులు సూత్రపు మనోహర్, కార్యదర్శి మట్టపల్లి వీరభద్రం, నాయకులు మాలోత్ మాన్య, వాంకుడోత్ సక్రు, సిరిమర్తి సర్వయ్య, మంగయ్య, భద్రాజీ, తదితరులున్నారు.




## ఘనంగా బిర్సాముండా జయంతి వేడుకలు

**గార్ల, నవంబర్15 (ప్రభాతవార్త):**

స్వాతంత్ర్య సమరయోదుడు, విప్లవకారుడు బిర్సాముండా 146వ జయంతి వేడుకలను మండల కేంద్రంలో రైతుసంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్విహించారు. బీర్సాముండా జయంతి సందర్భంగా స్థానిక నెహ్రూసెంటర్‌లోని తెలంగాణ రైతుసంఘం జిల్లా నాయకులు గద్దిపాటి రాజారావు పాల్గొని నాయకులతో కలిసి జెండాను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు ఆనాడు బ్రిటీష్ నిరంకుశ పాలనుకు వ్యతిరేకంగా నాగాపూర్ గ్రామంలో రైతాంగాన్ని, ప్రజలను సమీకరించి భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటాలు చేశారన్నారు. కేంద్రంలో మోడిప్రభుత్వం అనుసరిస్తున్న రైతువ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. బిర్సాముండా ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని రైతాంగ పోరాటాలకు నడుంబిగించాలని కోరారు. ఈకార్యక్రమంలో సంఘం నాయకులు గుండేటి వీరభద్రం, బొబ్బా ఉపేందర్‌రెడ్డి, బాజీ, కందునూరి కవిత, మాళోత్ శాంతికుమార్, రైతులు రామకృష్ణ, శ్రీను, తదితరులున్నారు.



## గ్రామీణ యువతకు క్రీడాదుస్తులు పంపిణి

**గార్ల, నవంబర్15 (ప్రభాతవార్త):**

క్రీడలపై ఆసక్తిని పెంచుకొని క్రీడానైపుణ్యాలను వెలికితీయాలనే లక్ష్యంగా కాంగ్రెస్‌పార్టి నియోజకవర్గ మహిళా నాయకురాలు, సీతంపేట ఎంపిటిసి గుండెబోయిన నాగమణి మంగళవారం క్రీడాకారులకు క్రీడాదుస్తులను పంపిణి చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతు గ్రామీణ ప్రాంతాలలో క్రీడానైపుణ్యాల కలిగిన యువత ఎంతోమంది ఉన్నారని, ప్రభుత్వం ప్రోత్సహం లేక నిరుత్సాహానికి లోనైఉన్నారని గ్రామీణ క్రీడాయువతను ప్రభుత్వం ప్రోత్సహించాలన్నారు. గ్రామీణ ఆదివాసీ క్రీడాకారులను ప్రోత్సహించాలని 8వేల రూపాయల విలువ చేసే క్రీడాదుస్తులను అందించడం జరిగిందన్నారు. గ్రామీణ స్థాయి క్రీడలలో పాల్గొని తమనైపుణ్యాలను వెలికితీయాలని, రాష్ట్ర, జాతీయస్థాయి క్రీడలలో పాల్గొనేందుకు కృషి చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో నక్క నర్సింహారావు, ఎట్టి బాలకృష్ణ, జిగట రమణయ్య, వట్టం వెంకన్న, జంపన్న, యూత్ సభ్యులు కిషోర్, సందీప్, నవీన్, చందు, గణేష్, తదితరులున్నారు.



## చాంపియన్‌షిప్ గెలుచుకున్న గురుకుల విద్యార్థులు

**స్టేషన్‌ఘన్‌పూర్, నవంబరు15 (ప్రభాతవార్త) :**

ఈనెల 9నుంచి 12వరకు నిజామాబాద్ జిల్లా ఆర్మూర్‌లో జరిగిన 8వ రాష్ట్రస్థాయి సాంఘిక సంక్షేమ గురుకుల క్రీడా పోటీలలోస్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్‌కేంద్రంలోని పల్లగుట్ట క్రాస్ వద్ద గల సాంఘిక సంక్షేమ పాఠశాల,కళాశాల విద్యార్థులు పాల్గొని అనేక బహుమతులు గెలుచుకోవడమే కాకుండా టీమ్ చాంపియన్ షిప్ గెలుచుకున్నారని కళాశాల ప్రిన్సిపాల్ కాళహస్తి మంగళవారం తెలిపారు. అండర్ 19క్యారమ్స్‌లో ప్రథమ, హ్యాండ్‌బాల్‌లో ద్వితీయ, అలాగే అండర్ 17విభాగంలో టెన్నికాయిట్‌లో ప్రథమ, ఫుట్‌బాల్‌లో ద్వితీయ బహుమతులు పొందారు. అదేవిధంగా డిస్కస్‌త్రోలో శేఖర్ బ్రోంజ్ మెడల్ పొందడమే కాకుండా యాదాద్రి జోన్‌కు మూడు టీమ్‌లకు చాంపియన్ షిప్పులు రావడానికి ముఖ్య భూమిక పోషించి ఈనెల 27నుంచి 30వరకుజరిగే అంతర్ గురుకులాల రాష్ట్ర స్థాయి పోటీలలో 9గురుకులాలు ఎంపికయ్యాయని ప్రాంతీయ క్రీడా సమన్వయ కర్త జి.శ్రీనివాస్, పీవో పీఈటీ రాణాప్రతాప్ తెలిపారు. ఈసందర్భంగా చాంపియన్‌షిప్ గెలుచుకున్న విద్యార్థులను వైస్ ప్రిన్సిపాల్ సమ్మయ్య, జయేందర్, ఉపాధ్యాయేతర బృందం అభినందించారు. ఆర్‌సీవో రజని ప్రత్యేక అభినందులు తెలియచేశారని ప్రిన్సిపాల్ కాళహస్తి తెలిపారు.



## అనారోగ్యంతో కండక్టర్ మృతి

**రఘునాథపల్లి, నవంబరు15 (ప్రభాతవార్త) :**

రఘునాథపల్లి మండలంలోని నిడిగొండ గ్రామానికిచెందిన ఎస్.సుజాత జనగామ డిపోలో కండక్టర్‌గా పనిచేస్తూ అనారోగ్యంతో మృతిచెందారు. మంగళవారం జనగామ ఆర్‌టీసీ డిపో మేనేజర్ వి.జ్యోత్స్న సిబ్బందితో కలిసి సుజాత భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ సుజాత మృతి జనగామ డిపోకు తీరని లోటు అన్నారు. వారి కుటుంబానికి అన్నివిధాల సహకరిస్తామన్నారు. కార్యక్రమంలో డిపో ఉద్యోగులు యాదగిరి, కుర్ర సురేందర్‌గౌడ్, గిరిమల్ల రాజు, వీఎస్ఆర్.రెడ్డి, శ్రీను, దావుద్, జయరాజు, వెంకటేశ్, మహిళ ఉద్యోగులు పాల్గొన్నారు.



## సార్ ఆకుపచ్చ బాతు కాదు దోసకాయ

**మరిపెడ, నవంబర్ 15, (ప్రభాతవార్త):**



ఆకుపచ్చ బాతు ఆకారంలో దోసకాయ కాసింది. ఈ వింత సంఘటన మండలంలోని రంగాపురం గ్రామంలోని సూరావు లచ్చయ్య అనే రైతు పొలంలో దోసకాయ వింతగా కాసింది. దీనిని చేసేందుకు స్థానికులతో పాటు చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు తండోపతండాలుగా వచ్చి ఆసక్తిగా దోసకాయను తిలకిస్తున్నారు.

## దివ్యాంగుల సాధికారత అవార్డుకు ధరఖాస్తు ఆహ్వానం

**మహబూబాబాద్ అగ్రికల్చర్, నవంబర్ 15, (ప్రభాతవార్త):**

అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా అందచేసే రాష్ట్రీయ దివ్యాంగుల సాధికారత అవార్డు 2022కు అర్హులైన వ్యక్తులు సంస్థలు ఈ నెల 23 లోపు ధరఖాస్తులు చేసుకోవాలని దివ్యాంగుల సంక్షేమ శాఖ డైరెక్టర్ శైలజ మంగళవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. వివరాలను వికలాంగుల మరియు వయో వృద్ధుల సంక్షేమ శాఖ వెబ్‌సైట్ లో చూడాలని పేర్కొన్నారు.

## ఓటరు ఐడీతో ఆధార్ అనుసంధానం చేసుకోవాలి

### -ఆర్డీవో కృష్ణవేణి

**స్టేషన్‌ఘన్‌పూర్, నవంబరు15 (ప్రభాతవార్త) :**

డివిజన్‌కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో కృష్ణవేణి అన్నిపార్టీల మండల అధ్యక్షులతో, కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు.



మంగళవారం జరిగిన ఈ సమావేశంలో ప్రత్యేక ఓటర్ల నమోదు కార్యక్రమం, ఓటరు కార్డుతో ఆధార్‌కార్డును అనుసంధానం చేయుట, ఓటరు జాబితాలో తప్పొప్పుల సవరణ ప్రతి శుక్రవారం పొలిటికల్ పార్టీలతో సమావేశ నిర్వహణ తదితర విషయాలపై తగు సూచనలు చేశారు. అదేవిధంగా ఈనెల 26,27న అలాగే డిసెంబరు 10,11 తేదీలలో ప్రతీ పోలింగ్ స్టేషన్‌లలో ప్రత్యేక ఓటరు కార్యక్రమం నిర్వహించబడుతుందని తెలిపారు. కావున కొత్త ఓటర్ల నమోదు ఓటరు వివరములలో తప్పొప్పుల సవరణలు ఓటర్ల చిరునామా మార్పులు, తొలగింపుకు దరఖాస్తులు స్వీకరిస్తామని ఆర్డీవో తెలియచేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పూల్‌సింగ్ చౌహాన్, వివిధ పార్టీల మండల అధ్యక్షులు, పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్‌కు గ్రంథాలయాలు ఎంతగానో తోడ్పాటునందిస్తాయి

### -డీసీపీ సీతారాం

**జనగామ టౌన్, నవంబరు15 (ప్రభాతవార్త) :**

55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా మంగళవారం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన నిర్వహించారు. ఈసందర్భంగ జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీసీపీ సీతారాం హాజరై విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. విద్యార్థులు భవిష్యత్‌కి గ్రంథాలయాలు ఎంతగానో తోడ్పాటును అందచేస్తాయన్నారు. పుస్తకం జీవితాన్నే మారుస్తుందని అందుకే గ్రంథాలయాలను సరస్వతి నిలయాలుగా పిలుస్తారని, ఇక్కడ విజ్ఞానాన్ని పెంపొందించుకుని ఉన్నత శిఖరాలకు చేరిన వారు ఎందరో ఉన్నారన్నారు. ప్రతీ ఒక్కరు కూడా గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు ఎడవెల్లి కృష్ణారెడ్డినడ, లైబ్రేరియన్లు రాంచందర్‌నాయక్, కృష్ణ, సిబ్బంది అరుణ, నరహరి, నిర్మల, ఇతర పాఠకులు తదితరులు పాల్గొన్నారు.



# దొంగ అరెస్టు

## 3.5 తులాల బంగారు పుస్తెల త్రాడు, బైక్, రెండు సెల్ ఫోన్లు స్వాదీనం





భువనగిరి, నవంబర్ 15 ప్రభాతవార్త :
జల్సాలకు అలవాటుపడి దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తిని అరెస్టు చేసినట్లు డిసిపి కె.నారాయణరెడ్డి తెలిపారు. మంగళవారం డిసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకరం ఈ నెల 1వ తేదిన పట్టణంలోని రాంనగర్ కాలనీకి చెందిన కడారి రూపమ్మ భర్త పోషయ్యలు గొర్లను కాస్తూ జీవిస్తుంటారు. ఇందులో భాగంగా అదేరోజు మద్యాహ్నం సమయంలో పట్టణ శివారులోని తీనం చెరువు వద్ద గొర్లను కాస్తున్నారు. ఈ సమయంలో భర్త కొంత దూరంలో ఉన్నారు. ఇదే సమయంలో సూర్యపేట జిల్లా తుంగతుర్తి మండలం గానుగబండ గ్రామానికి చెందిన పోయిలపాక రమేష్ గొర్లను కాస్తున్న రూపమ్మ వద్దకు వచ్చాడు. మాటల్లో మాట కలిపి అనంతరం ఆమెను నెట్టివేశారు. దీంతో ఆమె కింద పడిపోగా వెంటనే అతడు ఆమె మెడలో ఉన్న రెండు వరుసల బంగారు పుస్తెల తాడును లాక్కొని పారిపోయాడు. అదేరోజు సాయంత్రం పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు ప్రారంభించారు. ఈ నెల 14వ తేది పట్టణ శివారులోని డాల్ఫిన్ హోటల్ వద్ద వరంగల్-హైదరాబాద్‌ప్రధాన రహదారిమార్గంలో పోలీసుల వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో బైకుపత్రాలను పరిశీలిచగా చౌటుప్పల్‌లో చోరికీ గురి అయినట్లు గుర్తించారు. అనుమానం వచ్చి అతనిని విచారించగా బైకు దొంగతనం, భువనగిరి చైన్ స్నాచింగ్ తానే చేసినట్లు ఒప్పుకున్నాడు. దొంగిలించిన బంగారం తార్నాకలోని జిఆర్‌డి గోల్డ్ షాపులో విక్రయించినట్లు చెప్పాగా అక్కడికి వెళ్లి షాపు యజమాని వద్ద బంగారాన్ని స్వాదీనం చేసుకుని అరెస్టు చేశారు. మొత్తం రూ.2.50 లక్షల విలువ చేసే 3.5 తులాల బంగారు పుస్తెల త్రాడు, బైకు, రెండు సెల్ ఫోన్లు స్వాదీనం చేసుకున్నట్లు తెలిపారు. కాగా ఇప్పటికే రమేష్‌పై వివిద ప్రాంతాల్లో 5 కేసులు నమోదు అయినట్లు ఇటీవలే జైలు నుండి విడుదలై వచ్చినట్లు చెప్పారు. అరెస్టు చేసిన వారిని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఏసిపి సాయిరెడ్డి వెంకట్‌రెడ్డి, పట్టణ సిఐ సత్యనారాయణ, క్రైమ్ సిబ్బంది మహేష్, వినోద్, కొండారెడ్డి, సైదులు ఉన్నారు.

# నత్తనడకన దాన్యం కొనుగోళ్లు

## రైతు సమస్యలు పట్టించుకోని ప్రజాప్రతినిదులు



భూదాన్‌పోంచపల్లి, నవంబర్ 15 ప్రభాతవార్త :
రైతులు ఆరుగాలం కష్టించి పండించిన దాన్యాన్ని దాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకు వచ్చి నెలలు గడుస్తున్నా దాన్యం కొనుగోలు నతనడకన కొనసాగుతున్నాయని డిసిసి అద్యక్షులు కుంభం అనీల్‌కుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం పురపాలక కేంద్రంలోని పిఏసిఎస్ దాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన సందర్శించి దాన్యాన్ని పరిశీలించారు. అనంతరం రైతులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మార్కెట్ కేంద్రాల్లో అధిక తూకం వేసి రైతుక క్వింటాకు రూ.50 చొప్పున నష్టం కలిగిస్తున్నారన్నారు. మరో పంట సీజన్ ప్రారంభమవడంతో రైతులకు విత్తనాలు, ఎరువులు పెట్టుబుడులకు డబ్బులులేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. దాన్యం కొనుగోలు ఆలస్యం అవుతున్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు పట్టించు కోవడంలేదన్నారు. దాన్యం కొనుగోలు వేగవంతం చేసి తూకం వేసిన దాన్యానికి రైతు ఖాతాల్లో డబ్బులు జమ చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే రైతులు దాన్యాన్ని క్వింటాకు రూ.300 చొప్పున రైస్ మిల్లర్లకు అమ్ముకున్నారన్నారు. తూకాన్ని నిబంధనల ప్రకారం వేసి మార్కెట్‌లో కనీస వసతులు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు పాక మల్లేశ్ యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తడక వెంకటేశం, కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షులు మర్రి నర్సింహరెడ్డి, పిఏసిఎస్ వైస్ చైర్మన్ సామ మోహన్‌రెడ్డి, పట్టణ శాఖ అద్య క్షులు గునిగంటి రమేష్, ఉప్పునూతల వెంకటేష్, బండారు ప్రకాష్‌రెడ్డి, కాసుల అంజయ్య, గునుగంటి వెంక టేశ్, రాజేష్, పి.వెంకటేష్, రావుల జంగయ్య, చింతల కుమార్, రావుల అనీల్, సుదీర్, ఎజాజ్ తదితరులు పాల్గొన్నారు.

# బాలిక మృతికి కారణమైన వ్యక్తిని శిక్షించాలి



మోత్కూర్, నవంబర్ 15 ప్రభాతవార్త :
సూర్యపేట జిల్లా తిరుమలగిరి మండల కేంద్రంలో సోమవారం జరిగిన 14 సంవత్సరాల బాలిక మృతికి కారణమైన ఆమనగంటి రాజు అత్యాచారానికి పాల్పడ్డాడు. వ్యక్తిని శిక్షించాలని కోరుతూ బిసి రిజర్వేషన్ సాదన సమితి రాష్ట్ర అద్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ ఆద్వర్యంలో మంగళవారం కొవ్వొత్తులతో శ్రీకాంత్ చౌరస్తా నుంచి పాత బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బాలిక మృతికి కారణమైన వ్యక్తిని శిక్షించాలని, మృత్యువుతో 30 రోజులు పోరాడి బాలికను అత్యాచారం చేసిన వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకుని ఆ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బిసి రాష్ట్ర నాయకులు నిలిగొండ మత్స్యగిరి, బీసి సంఘం నాయకులు బుంగపట్ల అవిశెట్టి అవిలిమల్లు, గుండెగోని రాంచంద్రు, బయ్యని రాజు, నిమ్మన శ్రీనివాస్ యాదవ్, నోమలు రమేష్, బోళ్ల హనుమంతు, సజ్జనం మనోహర్, బొడ్డుపల్లి మైసయ్య, నాయిని నవీన్, బుర్ర కిషోర్, సత్యనారాయణ, దంతోజు పవన్, లోడి యాదగిరి, మహ్మద్ నయీం, దొంతోజు సోమయ్య, మణికంఠ, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

వలిగొండ, నవంబర్ 15 ప్రభాతవార్త :



మండలంలోని సంగెం గ్రామానికి చెందిన మొలంగిరి జయమ్మకు రూ.11 వేలు సిఎం రిలీఫ్ ఫండ్ నుండి మంజూరు కాగా మంగళవారం స్థానిక సర్పంచ్ కీసరి రాంరెడ్డి బాధితురాలికి అందజేశారు. అదేవిదంగా ఇటీవల అనా రోగ్యానికి గురై మృతిచెందిన బాశంపల్లి శివ కుటుంబానికి పైళ్ళ ఫౌండేషన్ సౌజన్యంతో సమకూర్చిన రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో మాజి సర్పంచ్ కాసుల కృష్ణ, టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఉందాడి వెంకటేవం, కొడారి రంగారెడ్డి, మల్లేశం, జక్కుల వెంక టేశం, గంగాపురం లింగస్వామి, మొలంగిరి శంకర్ పాల్గొన్నారు.

# ఔట్ సోర్సింగ్ నియామకాల అవకతవకలపై విచారణ జరపాలి

భువనగిరి, నవంబర్ 15 ప్రభాతవార్త :
24 మంది ఔట్ సోర్సింగ్ నియామకాల అవకతవకలపై సమగ్ర దర్యాప్తు జరిపాలని బిజెపి మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్ కమీషనర్‌కు మంగళవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఔట్ సోర్సింగ్ పద్దతిని 28 మందిని ప్రతిపాధించి నియామకం చేసుకొనుటకు గాను ఆదేశాలు రాగా కొందరు వార్డు సభ్యులు, అధికారులు డబ్బులు ఆశిస్తూ ఉద్యోగంకు రూ.50 వేల నుండి రూ.లక్ష వరకు వసూలు చేస్తున్నారని వివిద దినపత్రికలతో పాటు సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతుందని, సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మాయ దశరథ, కౌన్సిలర్లు నల్లమాస సుమ వెంకటేశ్వర్లు, ఊదరి లక్ష్మి సతీష్ యాదవ్, ఉదయగిరి విజయ్‌కుమార్, బొర్ర రాఖేష్, రత్నపురం బల్‌రాం, జనగాం కవిత నర్సింహాచారి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు అందని మధ్యాహ్న భోజనం

అడ్డగూడూర్, నవంబర్ 15 ప్రభాతవార్త :



మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాల్లో మద్యాహ్న బోజనం విద్యార్థులకు సరిగా అందడంలేదని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బుర్ర అనీల్‌కుమార్ మంగళవారం ఆజింపేట ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సమ స్యలను తెలుసుకున్నారు. పిల్లలకు సరిపోను మద్యాహ్న బోజనం అందడం లేదని, బడిపిల్లలే పనిమనుషులుగా మారుతున్న వైనం ఈ పాఠశాలలో చోటుచేసుకుంటుందని, సరిపోను వంట సిబ్బంది రాకపోవడంతో విద్యార్థులుకు పనిభారం పెరుగుతుందని మెనూ ప్రకారం మద్యాహ్న బోజనాన్ని, పౌష్టికాహారాన్ని అందజేయాలని ఎస్ఎఫ్ఐ విద్యార్థుల పక్షాన డిమాండ్ చేస్తుందన్నారు. విద్యాధికారులు, ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలను పట్టించుకోవడంలేదని, ప్రభుత్వ పాఠశాలలో మౌళిక సదుపాయలు లేక విద్యార్థులు సమస్యలు ఎదుర్కొంటున్నారు.

# ప్రత్యమ్నాయ పంటలవైపు రైతులు మొగ్గుచూపాలి

గుండాల, నవంబర్ 15 ప్రభాతవార్త :



వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా రైతులు ప్రత్యమ్నాయ పంటలు వేసుకోవాలని ఈఈఐ డైరెక్టర్ జగన్మోహన్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన మండలంలోని సీతారంపూరం గ్రామంలో ఏర్పాటు చేసిన రైతుల అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పంట మార్పిడి విదానంపై రైతులు ముందుకు రావాలని, ఆ దిశగా వ్యవసాయ శాఖ సిబ్బంది రైతులను చైతన్యం చేయాలని కోరారు. తక్కువ పెట్టుబడితో అధిక ఫలసహాయం పొందేందుకు రైతులు ఆరుతడి పంటలపై మొగ్గు చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ వి.వెంకటేశ్వర్‌రావు, గ్రామ సర్పంచ్ మిలిపెద్ది మాదవి, శాస్త్రవేత్తలు మందు శేఖర్, స్థానిక ఏఓ ఎస్.లావణ్య, సిబ్బంది రాంసింగ్, స్థానికులు పాలడుగు మల్లేశం, జోగు శ్రీశైలం, సురేందర్‌రెడ్డి, రాంమల్లు, వెంకట్‌రెడ్డి, దయాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుల మహాసభలను జయప్రదం చేయండి

భువనగిరి, నవంబర్ 15 ప్రభాతవార్త :



మున్సిపల్ కార్మికుల 3వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి దాసరి పాండు అన్నారు. మంగళవారం భూదాన పోచంపల్లి పట్టణ కేంద్రంలో మున్సిపల్ కార్మికులతో మాట్లాడుతూ ఈ నెల 16న భువనగిరి పట్టణ కేంద్రంలో సుందరయ్య భవన్‌లో జరిగే జిల్లా 3వ మహాసభలను జయప్రదం చేయాలన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కరించకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులను గాలికి వదిలేశాయన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ మంచాల మదు, సుక్క నరేష్, బాస్కర్, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.